Vol. VII
No. 4

31st July, 1959
( Friday )

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers.

★

CONTENTS

| | Pages |
|---|---|
| Business of the House . | 221—223 |
| Calling attention to matters of urgent Public importance | |
| Alleged famine conditions in Chittoor District (not admitted) . | 223—224 |
| Lowering the height of Nagarjunasagar dam as reported by Gadgil Committee (Postponed) . | 224 |
| Business of the House ... . . | 224—225 |
| Papers laid on the Table of the House | |
| Amendments to Andhra Pradesh General Sales Tax Rules, 1957 ... | 225 |
| Amendments to Rule 63 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957 .. | 225 |
| Motion on Address by the Governor —Discussion not concluded ... ... | 225—302 |

Note - * at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

PRINTED BY SHIVAJI PRESS, SECUNDERABAD,
FOR THE DIRECTOR, GOVT. PRINTING PRESS, HYDERABAD.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[PART II—Proceedings other than Questions and Answers]

**OFFICIAL REPORT**

---

*Fourth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly.*

---

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Friday, the 31st July, 1959.*

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

**QUESTIONS AND ANSWERS**

(See Part I.)

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ · ఇద్దరు గౌరవసభ్యులు - శ్రీ బి. రత్నసభాపతి, శ్రీ జి. రాములు గార్లు వ్రాశారు.

"We request to intimate to you that we both Sri B. Ratnasabhapathi and Sri G. Ramulu are the members of the socialist party and we request that we may be allotted seats separately in the Assembly."

వారు ఇంకొక పార్టీలో - స్వతంత్రపార్టీలోగాని, సోషలిస్టు డెమాక్రటిక్ పార్టీలోగాని చేరదలచుకోలేదు అని వ్రాశారు. సోషలిస్టుగానే ఉంటామంటున్నారు. మాకు అభ్యంతరం లేదు. వేరే కూర్చొనబెడతాము—

ఇంకొకరు half-an-hour discussion అడుగుతున్నారు. I am not allowing it.

శ్రీ కె. యల్. నరసింహారావు ఇల్లందు - జనరల్ : Half-an-hour discussion దేనిమీద, ఎవరు అడిగారు ?

మిస్టర్ స్పీకర్ : అది allow చేస్తే చెబుతానుగాని లేకపోతే చెప్పనక్కర లేదు.

నిన్న బిజినెస్ ఎడ్వయిజరీకమిటీ కూర్చుని యీ ప్రకారంగా బిజినెస్ ఉండాలని నిర్ణయించటం జరిగింది. ఆగస్టు 14 వరకు ప్రోగ్రామ్ నిర్ణయించాము ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవము. 16వ తేదీ ఆదివారం సెలవు. తరువాత రెండు రోజులు కూడ అసెంబ్లీ ఉంటుంది. వీలైతే మూడు రోజులు ఉండవచ్చు. కనీసం రెండు రోజులలో పూర్తి చేయటానికి ప్రయత్నం చేస్తాను 17, 18 తేదీలలో ఏమి వర్క్ తీసుకోబడుతుందో, తర్వాత చూస్తాము. 14వ తేదీ వరకు ఉన్నటువంటి ప్రోగ్రామ్‌ను యీ విధంగా నిర్ణయించాము.

| | | |
|---|---|---|
| 1–8–1959 (Saturday) | — | 1. Presentation of the Demands for Excess Grants.<br>2. Fourth and last day of discussion on the Governor's Address. |
| 3–8–1959 (Monday)<br>5–8–1959 (Wednesday)<br>6–8–1959 (Thursday)<br>7–8–1959 (Friday)<br>8–8–1959 (Saturday) | — | Consideration and passing of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Bill, 1959 as reported by the Regional Committee. |
| 4–8–1959 (Tuesday) | — | 1. Presentation of the Supplementary statement of expenditure for 1959–60.<br>2. Discussion and Voting on the Demands for Excess Grants. |
| 10–8–1959 (Monday) | — | 1. The Appropriation Bill, in respect of the Demands for Excess Grants.<br>2. Other Government Bills. |
| 11–8–1959 (Tuesday) | — | Non-official Business. |
| 12–8–1959 (Wednesday) | — | Discussion and Voting on the Supplementary Grants. |

| | | |
|---|---|---|
| 13-8-1959 (Thursday) | — | 1. The Andhra Salaries and Removal of Disqualifications (Andhra Pradesh Amendment) Bill, 1959. |
| | | 2. The Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction Control) Bill, 1959. |
| 14-8-1959 (Friday) | — | 1. The Appropriation Bill on Supplementary Grants. |
| | | 2. All Bills to be referred to Regional Committee. |

The Committee agreed that some Bills, which require no reference to the Regional Committee and Bills other than these that have come from the Select Committees, might be first introduced in the Council, as a measure of distribution of business between the two Houses in this Session,

ఈ విధంగా నిర్ణయించాము. ఇది మీ రంతా అంగీకరిస్తారని తలుస్తాను.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### *Alleged famine conditions in Chittoor District*

మిస్టర్ స్పీకర్ : తరువాత, చిత్తూరుజిల్లాలో ఫామిన్ కండిషన్స్ ఉన్నాయని, ఆ పరిస్థితిని చర్చించాలని శ్రీ చంగల్రాయనాయుడుగారు రూలు 74 క్రింద పంపించారు. ఈ విషయం రెవిన్యూ మినిష్టర్ గారికి సంబంధించింది అనుకొంటాను. మంత్రిగారు ఎప్పుడు సమాధానం చెబుతారు ?

శ్రీ ఎన్., సంజీవరెడ్డి ముఖ్యమంత్రి : ఇంకా సీజన్ మొదలు కాలేదు. ఇంకా సీజన్ చాలా ఉన్నది. అప్పుడే ఫామిన్ కండిషన్స్ ఉన్నాయని చెప్పటం మంచిది కాదు. ఫామిన్ కండిషన్స్ ఉండాలని కోరటం కూడమంచిది కాదు. మనం ఫామిన్ కండిషన్స్ ఏర్పడ కూడదనే భావిద్దాము. ఒక వేళ ఫామిన్ కండిషన్స్ ఏవైనా ఏర్పడితే, తర్వాత అసెంబ్లీ సెషన్‌లో చర్చించుకోవచ్చును. ఇప్పుడే దానిని గురించి ఆలోచించటం మంచిదికాదు.

మిస్టర్ స్పీకర్ : శ్రీ చంగల్రాయనాయుడుగారు రూలు 74 క్రింద ఇచ్చింది ప్రస్తుతం త్రోసివేస్తున్నాను. వచ్చే అసెంబ్లీ సమావేశానికి, అవసరమైతే చూసుకోవచ్చును. అటువంటి అవసరం రాకూడదనే దైవాన్ని కోరదాము.

## *Lowering the height of Nagarjunasagar Dam as reported by Gadgil Committee (Postponed)*

మిస్టర్ స్పీకర్ : తరువాత, ఇంకో విషయము ఉన్నది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ కట్ట ఎత్తు తగ్గించాలని, శ్రీశైలం ఆనకట్ట ఎత్తు పెంచాలని ఏదో కమిటీ రికమెండ్ చేసిందని, శ్రీశైలం కట్ట ఎత్తు పెంచితే కర్నూలు, ఆలంపురం మొదలైన ప్రాంతాలు మునిగిపోతాయనే భయం ప్రజలలో ఎక్కువగా ఉన్నదని పత్రికలలో వార్తలు వచ్చాయి. దానిని గురించి ఒక గంట చర్చిస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి దానికి నాకు ఆక్షేపణలేదుగాని నిన్న గోపాల కృష్ణయ్యగారు దాని విషయం మాట్లాడారు నేను రేపు నా రిప్లయిలో ఆ విషయం గురించి చెబుతాను దానిని గురించి నా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ నేను చెబుతాను తరువాత మీ ఇష్టం వచ్చినట్లు చేయండి.

మిస్టర్ స్పీకర్ : రేపు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పిన తర్వాత, ఇంకా అవసరమైతే, సోమవారం నాడు ఇరిగేషన్ మంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తారు ఈ విషయాన్ని సోమవారం నాటికి వాయిదా వేస్తున్నాను.

## BUSINESS OF THE HOUSE

ఒక గౌరవసభ్యుడు : అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలలో టూర్ చేసి వచ్చారు. వారు వివరాలను తెల్పితే బాగుంటుంది. వారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది

మిస్టర్ స్పీకర్ : వరదలవల్ల పశ్చిమ గోదావరిజిల్లాలో నష్టం జరిగినమాట నిజమే. గౌరవ సభ్యులు కావాలనుకొంటే, తమతమ ప్రాంతంలో వరదలవల్ల కలిగిన నష్టమును గురించి, పరిస్థితుల గురించి ఇక్కడ తర్వాత చర్చించుకోవచ్చు. ఇప్పుడు మంత్రిగారు స్టేటుమెంటు ఇవ్వవలసిన అవసరం లేదు.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) : అధ్యక్షా, మీరు ఆ పరిస్థితులపై చర్చ జరపటానికి అంగీకరించినందుకు సంతోషము. మేము ఆ ప్రాంతాలు తిరగలేదు. అక్కడి పరిస్థితులు పేపర్స్‌లో చూశాము. రెవిన్యూమంత్రిగారు వరద ప్రాంతాలు చూసి వచ్చారు. వారు పెద్దవారైనా, ఆ ప్రాంతాలన్ని చూసి వచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. వారు చూసిన విషయాలను అక్కడ

ఉన్న పరిస్థితులను గురించి మంత్రిగారు స్టేట్ మెంట్ ఇస్తే బాగుంటుంది. వారి స్టేట్ మెంట్ పైన డిస్కషన్ జరిపితే బాగుంటుంది. అందుచేత మంత్రిగారు స్టేట్ మెంటు ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : చాలా మంది గౌరవ సభ్యులు ఆ ప్రాంతాలకు వెళ్లి చూసి వచ్చారు. వెళ్ళని వారి కొరకు ప్రత్యేకంగా ఇప్పుడు స్టేటు మెంటు ఇవ్వవలసిన అవసరం లేదు

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### *Amendment to Andhra Pradesh General Sales Tax Rules. 1957.*

*The Finance Minister (Sri K. Brahmananda Reddy)*: Sir, I beg to lay on the Table under Sub-section (4) of section 39 of the Andhra Pradesh General Sates Tax Act, 1957, a copy of the amendments to the Andhra Pradesh General Sates Tax Rules, 1957, published at pages(1–3 of the Rules Supplement to Part–1 of the Andhra Pradesh Gazette Extraordinary dated 28th April, 1959.

*Mr. Speaker*: Paper laid on the Table.

### *Amendments to Rule 63 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957*

*Sri K. Brahmananda Reddy*: Sir, I beg to lay on the Table under sub-section (4) of section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendment to rule 63 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957, published at pages 390–391 of Rules Supplement to Part–I of the Andhra Pradesh Gazette dated 2nd July, 1959.

*Mr. Speaker:* Paper laid on the Table.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR

*Sri P. Narasinga Rao*(Huzurabad-General) : Sir, I beg to move :

Add the following at the end-

"But regrets to note that the address does not disclose the actual programmes, legislative and executive, of the

Government for the current year within the spirit of Article 176 (1) of the Constitution of India under which it was given "

Add the following at the end—

"But regrets to note that the Government has failed to discharge the duties entrusted to it under Article 45 of the Constitution of India, to provide within a period of ten years (by 1960) from the commencement of the Constitution (1950) for free and compulsory education for all children until they complete the age of fourteen years"

Add the following at the end—

"But regrets to note that the address has not referred to the progress, if any, so far made in the field of secondary and University education and whether Government propose to raise the salaries of the Elementary and Secondary Schools teachers and also those of the College and University teachers as recommended by the University Grants Commission by utilising the funds assured by the Commission and the Government of India on the basis of matching contributions."

Add the following at the end—

"But regrets to note that the address does not state what steps Government propose to take to provide empolyment to thousands of Elementary School teachers now thrown out of employment on account of the Government raising the normal attendance of pupils per teacher beyond 20, before contemplating to trainup further teachers."

Add the following at the end—

"But regrets to note that the Government failed—

(i) to appreciate and accept, in the matter of selection of candidates to the Engineering and Medical Colleges, the legitimate demand of the scheduled castes, Tribes and other Backward classes that such of their candidates who could otherwise be selected from the general pool purely on merit, should be selected from the general pool only and that the quota exclusively reserved for their castes or

classes should be filled in by their remaining candidates excluding those who would be selected from the general pool on merit only; and

(ii) to provide reservation of seats for scheduled castes Tribes and other Backward classes in Medical Colleges, Technical or other Institutions imparting professional courses but maintained or managed by private individuals or bodies in view of the enormous amounts of public money spent by the Government on such institutions by way of grants"

Add the following at the end—

"But regrets to note that the Government failed to takeover to itself, even by the end of 1960, Rural Dispensaries, atleast at the Taluk level, as at present, they could not provide any satisfactory medical assistance to the millions of rural population, maintained, as they are, by the local boards who have no financial stability."

Add the following at the end—

"But regrets to note that Government failed—

(i) to convince the Government of India for the creation of a separate Food Zone for the State with a view to first satisfy the needs of the people of the State at prices consistant with their purchasing power and thus stabilize the soaring prices of food grains now prevailing in the State, or atleast to start fair price shops at all places till such time when prices stabilize in the normal cource; and

(ii) to indicate how and when the lakhs of acres of cultivable land now at its disposal, is going to be distributed to the landless poor persons, and the progress, if any, already made in that direction."

Add the following at the end—

"But regrets to note that Government failed to define and provide so far, a "Living Wage" to all workers, agricultural, industrial, or otherwise or create for them work or conditions of work ensuring a decent standard of

life for them as contemplated under Article 43 of the Constitution of India."

Add the following at the end—

"But regrets to note that Government failed to hold elections to all District or other Co-operative Marketing Federations or Societies, as the case may be, which have arbitrarily been superseded, to serve the ends of the Party in Power."

Add the following at the end—

"But regrets to note that Government failed to take effective steps to prevent abnormal wastage of crores of rupees of public monies that are being invested on Irrigation, Electricity and other developmental schemes, on account of their slow and poor type of execution and particularly, that Government failed to take any action against the persons concerned for the loss of enormous amounts of public monies in the construction of the K. C. canal (cementing of canal work) and the Kaddam Project though clearly pointed out by the Estimates committee of the Assembly."

Add the following at the end—

"But regrets to note to refer to the progress of the work relating to Budameru Drainage Scheme in Krishna District (Diversion Canal, Flood Banks etc.), up till now."

Add the follwing at the end—

"But regrets to note to take any steps so far to control floods of (a) TAMMILERU, (b) ERRAKALVA, (c) ENAMADURRU DRAIN in West Godavary District and the GUNDERU DRAIN in Divi and Bandar Taluks of Krishna District which are a recurring manace to the lives and properties of the people of the districts concerned every year."

Add the following at the end—

"But regrets to note to take any steps to strainghten and widen the "UPPUTERU DRAIN" to empty the flood waters of "KOLLERU LAKE" and thus, save crops

raised in thousands of acres of wet land every year in Krishna and West Godavary Districts "

Add the following at the end—

"But regrets to note that the address failed to refer to the recent devastating floods of TAMMILERU, ERRA-KALVA, ENAMADURRU DRAIN in the West Godāvari District which, besides rendering thousands of people homeless, resulted in the loss of property including crops worth crores of rupees particularly in Eluru, Tadepalli gudem, Kovvur and Bhimavaram taluks of West Goda-vary District "

Add the following at the end—

"But regrets to note that the address failed to state the actual state of affairs of the various industrial concerns in which the State Government has controlling shares or interest and whether any steps were taken by the State Government since the formation of the State of Andhra Pradesh to improve such industrial concerns of the State which were then in a chaotic condition."

Add the following at the end—

"But regrets to note whether, after the constitution of the Andhra Pradesh Khadi and Village Industries Board, any schemes other than schemes under the Handloom Industry, were taken up under the Khadi and Village Industries Scheme either by the Board or the Government the amounts, if any, spent on them and the extent of employment created therefrom "

Add the following at the end—

"But regrets to note that Government failed to provide either alternate employment or ensure their original work, to the thousands of leather workers in the various districts, particularly in Towns like, Eluru, Vijaya-wada, Rajahmundry, Vijianagaram. Warangal etc., who were thrown out of employment on account of the closure of several tanneries managed by rich capitalists who have

either closed them due to industrial disputes or having left the country for Pakistan or other parts."

Add the following at the end :—

'But regrets to note that the Government failed to concede to the minimum genuine request of the Non-gazetted Employees of the state to co-opt one of their representatives to the Pay Committee, as they did in the case of village officers, only with a view to have their just claims fully and properly presented to the Committee before any final decisions effecting their future, were taken, atleast even after the Government agreed to have the Pay Committee's Report reconsidered by a Cabinet Sub-Committee and that on the other hand, Government resorted to indiscriminate victimisation of the helpless half-starving Non-Gazetted Employees in more than one ways, by pursuing the policy of "Divide and Rule" which is the heritage of the British Imperialistic Regime, in transferring and taking disciplinary action against their chosen representatives on the one hand, and on the other hand promoting to the Gazetted Cadre with higher emoluments, such of those N. G. Os., who were already drawing salaries higher than those of the rest and without any corresponding increase in the salaries of the rest."

Add the following at the end —

"But regrets to note to bring in the necessary legislation contemplated under Article 309 of the Constitution of India to regulate the recruitment and conditions of Service of persons appointed, to public services and posts in connection with the affairs of the State and thus ensure security of service and pay to the Government Officers against the indefinite continuance of the exercise of arbitrary powers by the Government under the guise of executive orders though the ultimate power to regulate such service conditions of the Government officers should vest under the said article of the Constitution."

Add the following at the end —

"But regrets to note that the address is silent over the

destinies of over 70% of the total population of the State namely, the scheduled castes, Tribes and other Backward classes which clearly indicate the utter neglect of responsibility on the part of the Government cast on it under the Constitution of India to ameliorate the conditions of these castes, Tribes and classes in all spheres of life within a period of ten years which ends with the current year so as to bring them on a par with the rest of the society by the end of the said period."

Add the following at the end —

"But regrets to note that Government failed to implement the unanimous recommendations of the Committee appointed by the Government in G.O. Ms. No. 170 Education & Endowments dated 25th January, 1956; to suggest ways and means to ameliorate the conditions of the Scheduled Class, Scheduled Tribes and other Backward classes."

Add the following at the end —

"But regrets to note that Government is consistently failing to discharge its obligation to fill in all the posts reserved for scheduled castes, tribes and other Backward classes only from among the members of those castes, tribes or classes deciding the question of suitability, other than educational qualifications, as among the members of those castes, tribes and classes only and not between them on the one hand and all others on the other hand, and without lapsing the reserved posts, if any, not filled in any year due to non-availability of candidates following the lead given in this regard by the Government of India and other State Governments."

Add the following at the end —

"But regret to note that Government faild to take any steps to bring about any reforms in the Administrative Machinery of the State Consistant with the spirit of the times and also to eradicate the evils of corruption, nepotism and redtapism prevelant therein and thus ensure

quick prompt and just disposal of all matters referred to Government by the people."

Add the following at the end —

"But regrets to note that the address failed to mention the progress made on the implementation of the Hyderabad Tenancy and Agricultural Lands Act, 1950 and to indicate when the Government proposed to implement Land Reforms in the Andhra area of the State "

*Mr. Speaker* : Amendments moved.

*Sri V. Ramachandra Rao* (Asafnagar) : Sir, I beg to move :

Add the following at the end —

"But regrets for the omission about the seriousness of the Food situation and of the soaring prices of food stuffs in the Andhra Pradesh in general and in the twin cities of Hyderabad and Secunderabad in particular."

*Mr. Speaker* : Amendment moved.

*Sri V. Visweswara Rao* (Mylavaram) : Sir, I beg to move :

Add the following at the end —

"But regret for not mentioning about the recent flood in West Godavari and Krishna District."

Add the following at the end —

"But regret for not mentioning of any thing about the partiality of the Government and interference of the Government in day-to-day administration.".

Add the following at the end —

"But regret for not mentioning about the raising prices of food stuffs and steps to prevent the raise of prices and starting of fair price shops in the villages."

Add the following at the end —

"But regret to note that no mention is made about the Hospital at Vijayawada which is one of the biggest towns in the State."

Add the following at the end —

"But regret to note that the Government has given a supercession notice to the Vijayawada Municipality which shows the partiality of the Government."

Add the following at the end —

"But regret to note for not properly suppling the Ammonium Sulphate to the Ryots in proper time.

Add the following at the end —

"But regret to note for not mentioning anything about the paying of compensation to the ryots regarding the Budameru flood banks in Krishna District"

Add the following at the end —

"But regret to note not a mention has been made about the execution of Upputeru widening works.'

Add the following at the end —

"But regret to note any mention about the implementation and failure of the Government regarding the Prohibition."

*Mr. Speaker :* Amendments moved.

*Sri B. Sriramamurthy* : Sir, I beg to move :

Add the following at the end —

"But regret to note the failure of the Govt. to widen Nadupur Channel and to provide water facilities to Anandapuram (alias) Kottapeth village in Vijayanagaram taluq which area has been experiencing the failure of crops since the last 30 years for want of irrigation facilities."

Add the following at the end —

"But regret to note the failure of the Govt. to construct a reservoir across the river Champavathi at Jagannadhapuram near Anda which is expected to provide irrigation facilities to several thousands of acres in Vizianagaram and Salur taluqs."

Add the following at the end —

"But regret to note the failure of the Govt. to introduce a more rational and socialistic pay structure of its employees by fixing a flooring and a ceiling within the range of 1·10.

Add the following at the end —

శృంగవరపు కోట తాలూకా బొడ్డ చారదరిన ఉన్న చిలకల గడ్డకట్టుకు సం॥ తరబడి మరమ్మతులు చేయించక ఆయకట్టు రైతాంగానికి ప్రతి ఏడాది కలుగుతున్న తీవ్రమైన పంట నష్టమునకు కారణభూతమగుచున్న ప్రభుత్వ విధానానికి విచారం ప్రకటిస్తున్నాము.

Add the following at the end —

"But regret to note the failure of the Govt. to construct the Gantikonda reservoir on the river Gosthani which is expected to irrigate several thousands of acres in Srungavarapukota, Vizianagaram and Bhemunipatnam taluqs"

Add the following at the end —

"But regret to note the failure of the Government to appoint an enquiry commission to go into the question of Governmental influence and interference in the matters of administration to suit their partisan needs and requirements."

Add the following at the end —

"But regret to note the failure of the Govt. to unify and increase the scales of pay of the teachers working in aided, Board and Govt. schools, besides their failure to impliment the recommendations of the University Grants Commission with regard to the scales of pay of the teaching staff in the Colleges."

Add the following at the end —

"But regret to note the Governmental influence and interference in the administration of Universities, either in regard to matters of admission of students or appointment of staff and the regular inroads made into the autonomy of the University and the academic freedom of the staff."

Add the following at the end —

"But regret to note the failure of the Government to take effective steps to eradicate corruption, wastage and mismangement in the Government managed industries and projects."

Add the following at the end —

'But regret to note the deliberate well thought out and planned policy of the Government which leaves no spring of democratic life in Andhra Pradesh either administrative machinery, judiciary or the University without being polluted and corrupted by the vindictive, partisan, antidemocratic and caste ridden attitudes and policies of the ruling clique"

Add the following at the end —

"But regret to note the oft-repeated public declarations by the Ministers that the Government will not attend to development activities in the areas which returned opposition party candidates to the Legislature, which policy indeed acts at the very roots of democratic functioning of a Government, ushering in an era of geographical disintegration, total eclipse of the opposition and a constant State of passive civil war in the State of Andhra Pradesh."

*Mr. Speaker*: Amendments moved.

*Sri Baswa Maniah* (Andhole): Sir, I beg to move:

Add the following at the end—

"But regret to note the failure to refer to introduction of prohibition in Telengana area."

Add the following at the end—

"But regret to note omission of reference to schemes to bring down soaring prices of food grains."

Add the following at the end—

"But regret to note of reference to delays in issuing loans by Land Mortgage Banks".

Add the following at the end—

"But regret to note the failure of providing money to Housing Societies."

Add the following at the end—

"But regret to note failure of referene to proposals to put an end to corruption prevalant in the Public Works Department."

Add the following at the end—

"But regret to note failure of adequate supply of medicines to hospitals."

Add the following at the end—

"But regret to note omission of reference to schemes to introduce free education upto graduation."

Add the following at the end—

"But regret to note failure to increase the salaries of the non-gazetted officers and teachers."

Add the following at the end—

"But regret to note failure to stop collecting amounts from the poor towards small savings."

Add the following at the end—

"But regret to note that there is no mention in the Governor's Address regarding the damages caused to the dwellings of the poor people."

Add the following at the end —

"But regret to note that there is no mention in the Governor's Address regarding the eradication of the corruption."

Add the following at the end —

" But regret to note failure of introduction of schemes to help political sufferers from Telangana area".

*Mr. Speaker*: Amendments moved.

*Sri Vavilala Gopalakrishnayya*: Sir, I beg to move:

Add the following at the end —

"But regrets for the omission of the dropping of the second phase of the Nagarjunasagar Project, trying to lower the height of the Dam from 590 to feet, restricting the discharge of the flow of Right Canal Head to 11,000 cusecs, curtaidling the ayacut under Right Canal to acres instead of which was discussed earlier and try to raise height of the Srisailam Hydro Electric Project to about 883 which will submerge Kurnool Town, and also the dropping of Upper Sileru Hydro Electrical Project."

Add the following at the end —

"But regrets for non-mentioning the distress of the Tobacco Growers having stocks of about 60 millions lbs. costing about Rs 3 crores lying unsold facing a very serious economic crisis and for non-mentioning the failures for sales of this stock by way of negotiations with foreign countries throgh our embassies in other countries."

*Mr. Speaker*: Amendments moved.

*Sri K. Ramachandra Reddi*: Sir, I beg to move:

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయములను చేర్చాలి: —

(నాల్గో లైనులో నేరాల శాతం బాగా హెచ్చింది. అనే వాక్యము నుండి యీ దిగువ వాక్యములను చేర్చాలి)

(కాని ఒక వైపున తీవ్రనేరాలు తగ్గిన ప్రతిపక్షాలను అణచే ఉద్దేశంతో పౌర సత్వ హక్కులను భంగపర్చబడి శాంతి భద్రతలు కొంతవరకు చెడిపోయినవి.)

(పేజి నం 2 ఒకటవ పేరాలో 11 వ లైను తదుపరి యీ దిగువ వాక్యము లను చేర్చాలి)

(కాని యింతవరకు జాతీయ వికాస కేంద్రాలు మరియు సామూజాభివృద్ధి ప్రాంతాలలో ఖర్చుచేయబడిన డబ్బు చాలా దుబారాగా అయి, పాలకవర్గ పార్టీని బలపర్చుకొనుటకు ఉపయోగపడింది.)

*Mr. Speaker*: Amendments moved.

*Sri A. Venkata Rama Raju* : Sir, I beg to move :-

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయములను చేర్చాలి:—

(సమాజాభివృద్ధి శీర్షికలో పేర్కొన్న పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల నిర్మాణక్రమం పరోక్ష ఎన్నికల పద్ధతి ప్రజాభిప్రాయ ప్రతిబింబం కానేరదనే విషయాన్ని ప్రస్తావించనందుకు.)

(గవర్నరుగారి ఉపన్యాసం 9 వ పేజీలో చౌకడిపోల ప్రస్తావనలో పంటల కాలమునకు నేటికీ మధ్య రు. 8 లు వ్యత్యాసం ఉండుటకు కారణం అవసరమైన నిల్వలను చేయుటలో గల లోపాన్ని ప్రస్తావించనందుకు.)

(ప్రధాన లోపాలు పేర్కొనబడే శీర్షిక చేర్చుటను గూర్చి)

(శ్రీకాకుళం జిల్లాలోని నాగావళి బ్రిడ్జి, తెలంగాణాలోని కడం డాము ఘటనలకు గల కారణాలపై విచారణ జరిపి తగిన చర్యలు గైకొనని కారణాలను ప్రస్తావించనందులకు.)

*Mr. Speaker* : Amendments moved.

*Sri B Dharmabhiksham* : Sir, 1 beg to move:-

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయములను చేర్చాలి:—

("శాంతి భద్రతలు" క్రింది 7వ లైనులో పూర్తిగా వినియోగించ గలరు. అను వాక్యము తరువాత ఈ క్రింది వాక్యాన్ని చేర్చగలరు.)

(శాంతి భద్రతల పేర పౌరహక్కుల భంగము కలిగించు రీతిగా సభలు, ఊరేగింపులు నిషేధించుట పరిమిత మొనర్చుట వగైరా చర్యలు పూనుకున్నందుకు విచారము వెలిబుచ్చుతున్నాను.)

(8 వ పేజీలోని సమాజాభివృద్ధి "టైటిల్ క్రింద ఆ పేజీలోని 10 వ లైనులో సమితులు ఏర్పడినవి" అను వాక్యము తరువాత ఈ క్రింది వాక్యాన్ని చేర్చాలి.)

("సమితులకై జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణము లేకుండ అధికార పార్టీ అధికార దుర్వినియోగము పరచి, అడ్మినిస్ట్రేషను తమ అనుకూలంగా మార్చుకున్నందుకు విచారాన్ని తెలియజేస్తున్నాను.)

(16వ పేజీలో "రహదార్లు" హైటిల్ క్రింది పేరాలో తర్వాత ఈ క్రింది పేరాను చేర్చాలి.

"తెలంగాణా గ్రామీణ ప్రాంతములో తాలూకా కేంద్రాలను గ్రామ ప్రధాన కేంద్రాలు కలుపు రోడ్లు, వ్యాపార పంటలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింది పంటను మార్కెటుకు పంపుటకు ఇప్పటి వరకు రోడ్ల నిర్మాణం జరుపక పోవటం విచారకరమని తెలియ జేస్తున్నాను.)

(12 వేల హైవేసు ఎంప్లాయీలు సర్వీసులను రెగ్యులరు చేయటం, జీవనానికి సరిపోను వేతనము నిర్ణయించటములో ప్రభుత్వం విఫలత చెందింది. 6 రూపాయల కరువు బత్యము, హైవేసు ఎంప్లాయీసుకు ఇవ్వాలన్న నిర్ణయాన్ని అర్థ సంవత్సరం గడిచినప్పటికి అమలులో పెట్టనందుకు విచారాన్ని తెలియ జేస్తున్నాను.)

(9వ పేజీలోని "చౌవుక ధర దుకాణాలు"అను పేరా చివరి వాక్యము (10 వ పేజీలో)

ఇందులో కొంత భాగము............అమ్మబడగలవు" తర్వాత ఈ క్రింది వాక్యాలను చేర్చగలరు.)

("ప్రభుత్వము, ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగి పోవడం వలన తాలూకా, జిల్లా కేంద్రాల్లో, పల్లెలలో రెవెన్యూ ఫిర్కాలలో చౌవుక ధరలకు ఆహార ధాన్యం దుకాణాల ద్వారా అమ్మించుటలో విఫలత జెందినందులకు నిరసన ప్రకటిస్తున్నాను.)

(6వ పేజీలోని "విద్యాప్రమాణాల అభివృద్ధికేమి" అను పేరా తర్వాత ఈ క్రింది వాక్యములను చేర్చగలరు.

"కాని అధ్యాపకుల వేతనముల సమస్య పరిష్కరించక పోవటం ఉచితంగా ఉన్నత విద్య గర్పించాలన్న సూత్రాన్ని అమల్లో పెట్టుటలో ప్రధానమైన చర్య లను తీసుకోలేక పోవటం గురించి విచారాన్ని తెలుపుతున్నాను.")

(10వ పేజి "హైటిల్ క్రింధి ఏ పేరాలో 4వ లైనులో అనుసరించవల్సి వుంది" తరువాత ఈ క్రింధి వాక్యమును చేర్చగలరు

"కాని సహకార సంఘాల మూలసూత్రాలకు భిన్నంగా పార్టీ ప్రయోజనాలు, గ్రూపు ప్రయోజనాలు ముందుంచుకొని నేడవలంభిస్తున్న పద్ధతిని నిరసిస్తున్నాను.)

(10వ పేజీలో సహకార సంఘాలు టైటిల్ క్రింది పేరా తర్వాత ఈ క్రింది పేరాను చేర్చాలి.

"తెలంగాణా ప్రాంతంలో ఉన్న లక్షలాది గత కార్మికులకు సహకార సంఘాలు గ్రామగ్రామాన నెలకొల్పుటకు ప్రభుత్వము మస్తాజర్ల ప్రయోజనాలను ముందుంచు కొనుట కారణంగా జంకుతుంది ఇదివరకు నెలకొల్పబడిన సహకార సంఘాలు తమ పార్టీ ప్రయోజనాలదృష్ట్యా అప్పగించబడినందులకు విచారాన్ని ప్రకటిస్తున్నాను )

*Mr. Speaker* : Amendments moved.

*Sri B Sankaraiah* : Sir, I beg to move :

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయములు చేర్చాలి.—

(తక్కువ ఖర్చుతో, ఎక్కువ ఆదాయము, తక్షణమే అధిక పంటలకు అవకాశముగల కావలి, కనుపూరు కాల్వల పథకం విషయము తన ప్రసంగములో గౌ. గవర్నరుగారు తెలుపనందులకు )

(అల్లూరు డ్రైనేజ్ స్కీము ఛీఫ్ ఇంజనీరుగారికి పంపినప్పటికి తక్షణమే 8000 యకరాల పంటను కాపాడే ఈ స్కీముకు ప్రభుత్వం అత్యూపాయల ఖర్చుతో స్కీములో కొంత భాగాన్ని అమలు జరుపాలని గౌ గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు )

(నాగార్జున సాగర్ డామ్‌కు ఎత్తు తగ్గించమని శ్రీ గాడ్గిల్ కమిటీ వ్రాయడం కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు రెండవదశను ఇంతవరకు గుర్తించక పోవడం—ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యీ ప్రాజెక్టు పూర్తి ఇంప్లిమెంటుచేసేనుకు తగిన కృషి చేయక పోవడంవలన ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు ప్రాజెక్టు ఉపయోగ పడకుండా పోతుంది. ఇందుకు అవసరమైన (పూర్తి ప్రాజెక్టు నిర్మాణానికి 1 చర్యలను తీసుకోవలసిఉంటుందని గౌ. గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(వ్యవసాయ కార్మికులకు కనీస వేతన నిర్ణయము చేసి, ఇంప్లిమెంటు జరిపించవలసిన అవసరాన్ని గురించి గౌ. గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(ఆహార వస్తువులు, ఇతర జీవితావసర వస్తువుల ధరల తగ్గింపుకు అవసరమైన చర్యలను తీసుకోనవలసిఉంటుందని కనీసం గౌ. గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు)

(ఆంధ్ర ప్రదేశ్ అంతటా చౌక డిపోలు వెంటనే ఏర్పాటుచేసి పేద, మధ్య తరగతి ప్రజలకు కార్మికులకు, అందుబాటులో ఉండే ధరలతో బియ్యం అమ్మించుటకు తక్షణ చర్యలు సూచిస్తూ గౌ. గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(భూస్వాములంతా భూములను అమ్ముకుంటూ, అన్యాక్రాంతం చేస్తూ ప్రభుత్వ భూసంస్కరణలను నీరుగార్చుతూఉంటూ ప్రభుత్వం భూస్వాములు జరిపే అమ్మకాలను, బినామీ ట్రాను ఫర్లను ఆపుచేస్తూ శాసనం చేయవలసిన అవసరాన్ని గౌ. గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(ఇందుపూరు ఫీల్డు లేబరు కోపరేటివ్ సొసైటీకి యిచ్చిన ఇందుపూరు ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయ భూములలోకొన్ని పూర్తిగా పంటపాడైనందున ప్రభుత్వం పూర్తి సిస్తు రెమిషన్ యిచ్చినా ఎండోమెంటు డిపార్టుమెంటు కవులు రెమిషన్ ఇంతవరకు గ్రాంటుచేయలేదు. యీ విషయాన్ని ఎండోమెంటు మంత్రిగారికి అర్జీలుయిచ్చి తెలిపినా ఇంతవరకు రెమిషన్ గ్రాంటుచేయక కాలయాపన చేస్తున్న విషయం గౌ. గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(ఇందుపూరు ఫీల్డు లేబరు సొసైటీకి ఇచ్చిన కవులు అగ్రిమెంటులో ప్రభుత్వం సిస్తురెమిషన్ ఇచ్చినపుడు కవులు రెమిషన్ ఇవ్వాలని వ్రాయబడి ఉన్నా ఎండోమెంటు డిపార్టుమెంటువారు పంటలు పూర్తిగా పోయి సిస్తు రెమిషన్ ఇచ్చిన భూములకు కవులు వసూలు చేయమని వ్రాయడం క్రమవిరుద్ధమని గౌ. గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(మీూవెగుంటపాడు ఫీల్డు లేబరు సొసైటీకి లీజుకు ఇచ్చియున్న, కైలాసనాథస్వామి, జలగనాథస్వామి దేవాలయ భూములు సొసైటీకి దక్కకుండాచేసే ఉద్దేశంతో కవులు రక్షణ చట్టము సహకార సంఘాలకు వర్తించదని ఎండో

మెంటు డిపార్టుమెంటువారు దావా వేసియున్నారు. సహకార సంఘాలను అభివృద్ధిచేస్తామని ఒక ప్రక్క ప్రభుత్వం చెపుతున్నా ఎండోమెంటు డిపార్టుమెంటు వారు సొసైటీలపై దావా వేయడం అక్రమమని గౌ. రెవిన్యూ మంత్రిగారికి తెలుపబడినది. యీ విషయమై ప్రభుత్వము సదరు దావాను ఉపసంహరించుకొని మానెగుంటపాడు ఫీల్డు లేబరు సొసైటీకి సహాయపడవలసిన అవసరాన్ని గుర్తించి గౌ గవర్నరుగారు తమ ప్రసంగంలో తెలుపనందులకు )

(పెద్ద ఉద్యోగాలు మొదలు అనేక మంది ఉద్యోగస్తులను సర్వీసు కమీష నుకు పంపక, ప్రభుత్వమే పక్షపాతముతో తన గ్రూపు వారికి ఉద్యోగాలిస్తున్న దీనిని తక్షణమే ఆపుచేసి అన్ని ఉద్యోగాలు సర్వీసుకమీషను నియామకమునకు వదలవలెనని. గౌ గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(సర్వీసు కమీషను సూచనలను గూడ పదేపదే ఉల్లంఘించి తన తన అనుయాయులకు ఉద్యోగాలిచ్చే ప్రభుత్వం అధికారముతో ఉండతగదని గౌ గవర్నరు గారు తన ప్రసంగములో తెలుపనందులకు )

(నాన్ గెజెటెడ్ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను మన్నించకపోగా కక్షకట్టి ప్రభుత్వం వారిపై చర్యలను తలపెట్టడం తగదని గవర్నరుగారు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా దామరమడుగు గ్రామములలో దేవ స్థానము భూములు చేసిన రైతులకు 1361-1362 ఫసలీలలో రెండణాలలోపు పంట పండగా సదరు భూములకు సిస్తు రెమిషన్ ప్రభుత్వం ఇచ్చినది. కౌలు రైతులు కౌలు రెమిషన్ ఇవ్వమని ఎండోమెంటు కమిషనరుగారికి యెన్ని అర్జీలు దాఖలు చేసినను సిస్తురెమిషన్ గ్రాంటు చేయక జాగు చేస్తున్న ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకోలేదు. కౌలు రైతులకు కౌలు రెమిషన్ ఇవ్వవలసిన అవసరాన్ని గుర్తించి గౌ. గవర్నరుగారు తెలుపనందులకు.)

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దగదర్తి గ్రామ హరిజనులకు ఇండ్ల స్థలం గ్రాంటు కాబడినా సదరు స్థలాన్ని హరిజనులకు స్వాధీనం చేయక జాగు చేస్తున్న ప్రభుత్వ చర్యలను గౌ. గవర్నరుగారు ప్రసంగించనందులకు.)

చేనేత పారిశ్రామికులు గుడ్డ విడుదల గాక నిరుద్యోగముతో అష్టకష్టాలు పడుచుండగా ఇప్పుడు ఇస్తున్న స్పెషల్ రిబేటును తగ్గించిన ప్రభుత్వ చర్యలు సక్రమం కాదని గౌ. గవర్నరు తమ ప్రసంగములో తెలుపనందులకు.)

(ధనికులైన బట్టలమిల్లు యజమానులకు ఇచ్చే ధరకు నిరుపేదలైన చేనేత పారిశ్రామికులలకు నూలు సరఫరా చేయలేని ప్రభుత్వం చేతగాని తనాన్ని గురించి గౌ. గవర్నరుగారి ప్రసంగములో లేనందులకు

(ఆఫ్రికాకు యెగుమతి చేయబడే చేనేత బట్ట హాండ్ కర్ చీఫ్‌కు తగిన వసతులు కల్పించి ప్రభుత్వము ఇందుకు అవసరమైన సహాయముచేసి చేనేత కార్మికులకు సహాయ పడవలసిన అవసరాన్ని గురించి గౌ. గవర్నరుగారి ప్రసంగములో లేనందుకు.)

(రసాయినిక యెరువులు హోల్ సేల్ వ్యాపారమంతా నెల్లూరు జిల్లా మార్కెటింగ్ ఫెడరేషనుకు ఇచ్చినందున నెల్లూరుజిల్లాలో 40 గా అమ్మవలసిన సల్ఫేటు బస్తా రు. 60 00 వరకు యెన్నడూ లేనంతగా బ్లాక్ మార్కెటులో అమ్మబడినది. పైన పేర్కొన్న మార్కెటింగ్ ఫెడరేషను ప్రెసిడెంటు అనుయాయలకు మాత్రమే సల్ఫేటు ఇస్తూ ఇతర రైతులకు అనేక నష్టకష్టాలు కలుగ జేసినా గౌ. గవర్నరుగారు తమ ప్రసంగములో ఆ విషయము చెప్పనందుకు )

(నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా ఇంధలపూరు మల్టీ పర్ పస్ సొసైటీకి రసాయినిక యెరువులకోటా యింతవరకు ఇవ్వక పోయినా ఆ విషయం గౌ. గవర్నరుగారి ప్రసంగములో లేనందులకు )

(అంటరాని తనంతోను, నిరుద్యోగముతోను, తలదాచుకొనుటకు యిండ్లు లేమితోను, కట్టుటకు గుడ్డలేమితోను, చేసిన కూలి పిచ్చుమంతలతో, తీసికొను బంధీలతోను, విద్యా గ్రంథలేమితోను జీవిత వస్తువుల ధర పెరిగినందున కొన్ని తినలేని బాధతోను, గ్రామాలలో భూస్వాముల దౌర్జన్యములకు తాళలేని బాధలతోను, బతుకొక భారమై బ్రతుకు, హరిజను గిరిజన వెనుక బడిన, జాతుల గూర్చి ప్రస్తావించనందుకు విచారించుచున్నాము.)

(నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకా, మరుపూరు, వెంకటగిరి తాలూకా, మాదాయపాళెంలోను, హరిజనులమ్మ, సోషల్ బాయ్ కోటకు గురియై, బాధ పడుచున్న, వారి బాధల తీర్చు విషయం ప్రస్తావించనందుకు.)

(వెండి పట్టాలు ఇతర ఇనుప సామానులు విచ్చలవిడిగా బ్లాక్ మార్కెటులో కంట్రోలు రేటుకు రెండు మూడు రెట్లు అమ్ముచున్నా గౌ. గవర్నరు గారి ప్రసంగములో ఆ విషయం లేనందులకు)

**Mr. Speaker**: Amendments moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గవర్నరుగారి address ఒక administrative report వలె తయారు చేయబడిందని చాలమంది చెప్పారు. దీనిలో ఒక ప్రధానమైన విషయం లోపించిందని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. మన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఏ మోతాదులో ఉన్నది? ఎక్కువ అవుతున్నదా, తగ్గుతున్నదా అనే విషయాన్ని ప్రస్తావించక పోవడం చాల పొరపాటు అని నా అభిప్రాయం. మనం Small scale industries క్రింద అనేక రూపాలలో చాల డబ్బు ఖర్చు చేస్తున్నాం. రెండవ పంచవర్ష ప్రణాళికలో యింకా ఎక్కువ ఖర్చు చేస్తున్నాం. ఇంత ఖర్చు చేస్తున్నప్పటికి కూడ నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిపోతున్నదనే విషయం రిజర్వు బ్యాంకు report వల్ల స్పష్టంగా బోధపడుతున్నది. ఇంత ఖర్చు చేస్తున్నప్పటికి ఎందువల్ల ఈ నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నది, ఆ విషయం మంత్రివర్గం ఆలోచించుకుని తేల్చుకోవలసి ఉన్నది. ఎలా ఈ నిరుద్యోగ సమస్య పెరిగి పోతున్నదో, దీనిని ఎందువల్ల పరిష్కారం చేయలేక పోతున్నారో, పరిష్కారం చేయలేక పోయినట్లయితే అధికారంలో ఎందుకు కూర్చున్నారో, ఈ పరిష్కారం చేయలేని ప్రభుత్వాన్ని కేంద్రం అయినా ఎందువల్ల dismiss చేయలేదో. లేకపోతే కేంద్రానికే ఆ అసమర్థత ఉండేటట్లయితే అది అయినా రాజీనామా యిచ్చి మళ్ళీ ఎందువల్ల election లకు దిగలేదో, ఇవేమి కూడ మాకు బోధపడకుండా ఉన్నాయి. ఇది చాల ముఖ్యమైనటువంటి విషయం. ఇట్లా ఈ నిరుద్యోగ సమస్య పెరిగి పోయినట్లయితే దేశంలో అశాంతి పెరగడానికి కూడా అవకాశాలు కలుగుతాయి. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని నేను వారి యొక్క దృష్టికి తీసుకువస్తున్నాను.

మరొక్క ప్రధానమైన విషయం ఆహార సమస్య. ఆహార ధాన్యాల ధర ఎంత ఉండాలి, అనే విషయమై మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారితో నేను తగాదాకు దిగదలచుకోలేదు. రైతులకు గిట్టుబాటు ధర ఉండాలి. గిట్టుబాటు ధర అంటే ఎంత!

అనేది మనం అంతా కూర్చుని రైతులను, కూలీలను, ప్రజలను దృష్టిలో పెట్టుకొని చర్చించుకుని తేల్చుకోవచ్చు అనేక పట్టణాలలో చౌక డిపోలు పెట్టాలని ఆందోళన చేస్తున్నారు. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని రిజర్వు బ్యాంకు రిపోర్టులో వారు స్పష్టంగా చెప్పారు. వాళ్ళు ఎక్కడో ఢిల్లీలో కూర్చుని అంకెలు తయారుచేస్తూ ఉంటారేమోనని నా అనుమానం. అట్లాంటి వాళ్ళే 11 2% పెరిగిందని చెబుతున్నారు. గ్రామాలలో రూపాయి, అర్ధరూపాయి బియ్యం కొనుక్కునే వాళ్ళు, యింకా చాల అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల దొరకకుండా యిబ్బంది పడుతున్నారు వీటన్నిటిని దృష్టిలోకి తీసుకుని మన ప్రభుత్వం ఈ మధ్య శికింద్రాబాద్, హైదరాబాద్‌లలో చౌక డిపోలు తెరుస్తామని ప్రకటన చేసింది కమ్యూనిస్టు పార్టీవారు చెబితే తిమ్మారెడ్డిగారు మా మీద విరుచుకుపడి తోసి పారేస్తారు. అందువల్ల గోల్కొండ పత్రికలో పడినటువంటి సంపాదకీయంలో ఒక భాగాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. "హైదరాబాద్, శికిందాబాద్ నగరాలలో కో-ఆపరేటివ్‌ల పక్షాన కొన్ని చౌక దుకాణాలు ప్రారంభించుట జరగగలదని కొన్ని వార్తలు తెలిసినవి. ఈ దుకాణాలు ఈ వారం ప్రారంభించ బడగలవని ఆశింపబడ్డాయి. కాని ఏ కారణం వల్లనో ఈ ఆశయం వెంటనే ఆచరణరూపం దాల్చగల అవకాశం ప్రస్తుతం కన్పించడంలేదు, ఈ విషయమై అధికార-పూర్వకమైన వివరణ జరుగుట మిక్కిలి అవసరం"అని వారు ఒక ప్రకటన చేశారు. వీటన్నిటినిబట్టి ధరలు పెరిగి పోతున్నాయని తెలుస్తున్నది. ఎందువల్ల పెరిగి పోతున్నాయి అనే దాని మీద కూడ రిజర్వు బ్యాంకు ఒక report యిచ్చింది. టోకు వ్యాపారస్థులు యివన్నీ కొని గిడ్డంగులలో నిలవచేస్తున్నారు. ఇవి Reserve Bank పక్షాన వెలువడిన report లోని ప్రధానమైన అంశాలు. టోకు వ్యాపారస్తులు యిక్కడ కొని ఎక్కువ లాభాలు సంపాదించాలనే దుర్బుద్ధితో నడుస్తుంటే ప్రభుత్వం వారి మీద ఏమి చర్య తీసుకోబోతున్నదో దీనిలో వివరించలేదు. Reseve Bank యిచ్చిన report నే ఆధారంగా తీసుకొని ఎక్కువగా ధరలు పెంచడానికి కారణ భూతులైన టోకు వ్యాపారస్థుల మీద ఏమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పవలసిన అవసరం ఉన్నది. హైదరాబాదు, శికింద్రాబాదు నగరాలలో చౌక డిపోలు తెరవకపోయినట్లయితే మధ్య తరగతి ప్రజలు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగస్థులు వీరందరు జీవించడమే కష్టమయ్యే పరిస్థితులు వస్తాయి. పూజ్యులు సుబ్బారావుగారుకూడ ఒక విషయం చెప్పారు. వారు N.G.O. లకు బద్ధ శత్రువు అనే విషయం నాకు తెలుసు. వారికి జీతాలు పెంచడం కాదు. చౌక డిపోలు పెట్టి వాటి ద్వారా supply చేయండి అని వారు చెప్పారు. వారి సలహా అయినా అంగీకరించి ఉన్నట్లయితే, తప్పకుండా ఈ పాటికి చౌక డిపోలు పెట్టడం జరిగేది. కాని అది జరగలేదు. ఈ చౌక డిపోల యొక్క అవసరం హైదరాబాద్,

శికిందాబాద్ నగరాలలో మాత్రమే కాదు. బెజవాడ, విశాఖ పట్టణం, ఏలూరు, వరంగల్, ఖమ్మం మొదలైన పట్టణాలలో కూడ చౌక డిపోల అవసరం ఉన్నది. తాతాలకు, బిర్లాలకు నష్టం వస్తున్నదని, లాభాలు తక్కువ వస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం కోటాను కోట్ల రూపాయలు వడ్డీ లేకుండాను, ఉచితంగాను యిస్తూ ఉంటుంది. రైతులకు యిట్లా వడ్డీ లేకుండా యిచ్చే సదుపాయం కలుగ చేసేటటువంటి కేంద్ర ప్రభుత్వం మనకు లేదు. ఈ విషయంలో తిమ్మారెడ్డిగారుకూడ నాతో ఏకీభవిస్తారు కనీసం చౌక డిపోలనయినా subsidise చేసి పెట్టాల్సిన అవసరం ఉన్నది. దీనికి ఎంత డబ్బు ఖర్చు అవుతుంది అని కాదు ఈ నాడు దేశంలో ఉన్న పరిస్థితులను సర్దుబాటు చేయడానికి చౌక డిపోల యొక్క అవసరం ఎంతైన ఉన్నదని నేను వారి దృష్టికి తీసుక వస్తున్నాను.

**Law and order** చాల సౌమ్యంగా ఉన్నదని చెప్పారు. అది నిజంగా ప్రతి పక్షాలకు **congratulations** ఏమో అనుకుంటాను. ఎటువంటి దారుణమైన పరిస్థితులు ఉన్నప్పటికి, ఎన్ని అత్యాచారాలు ప్రభుత్వ పక్షం నుంచి పోలీసులు జరుపుతున్నప్పటికీ దేశంలో నిరుద్యోగ సమస్య, ఆహార సమస్యలు ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్నప్పటికి వీటిని పరిష్కారం చేయలేని ప్రభుత్వం ఉన్నప్పటికీ ఏ అలజడి లేకుండా యింత ప్రశాంతంగా ఉన్నది అంటే అది ప్రతి పక్షాలను అభినందించాల్సిన విషయం అని నేను అనుకుంటున్నాను. ఈ రోజున ప్రజలలో అసంతృప్తి ఎక్కువగా వున్నది. ఎవరో, ఏ పక్షమో-ఏ ఒక్క రాష్ట్రంలోనో వున్నటువంటి ప్రతి పక్షాలు **treat** చేసే పద్ధతులవల్ల కాదు నేనీ విధంగా చెప్పడం లేదు. ఈ రోజున-యీ ప్రభుత్వ పరిపాలనా విధానములో వున్న లోపములను, అంతరంగికంగాను, అంతర్భాగముగాను వున్నీ యీ దారుణమైన పరిస్థితులను గమనించి, ప్రభుత్వం పరిష్కరించవలసిన అవసరమున్నదని నేను ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిని గమనించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

సబ్-జైల్సుకు సంబంధించి, కడపజిల్లా విషయం అనేకసార్లు చెప్పడం జరిగింది **Law and order** వున్నదో, లేదో— ఆ విషయముపై నే నేమీ **comment** చేయదలచుకొనలేదు. దీని విషయములో ప్రభుత్వమే ఒక అభిప్రాయానికి రావలసివుంటుందని, ఎందువలన యీ విధంగా జరుగుతున్నవో పరిశీలించి వ్యవహరించవలసిన అవసరమున్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విషయమేమంటే — కమలాపురం సబ్-జైలులో ఒక వ్యక్తిని కొట్టి చంపారు. కొట్టి చంపారని **medical certificate** ద్వారా-**multiple injuries** వలన చనిపోయినట్లు వార్త వచ్చింది. అదే విధంగా పెదపల్లి, పల్లంపేట గ్రామాలలో ఒక

మనిషిని పోలీసు పార్టీ చంపడం జరిగింది. ఏమిటది ? ఎందుకు యీ విధంగా జరుగుతున్నది— illicit distillation జరిగింది ! అనేక చోట్ల జరుగుతున్నది. చంపాలంటే— తుపాకులు కాల్చి, రాళ్ళతో కొట్టి మనిషిని చంపడమేనా ? అని అడుగుతున్నాను. ఇంత అత్యాచారంగా పోలీసు ప్రవర్తిస్తుంటే— ఆలాంటి వారి మీద ఏమి చర్య తీసుకున్నదని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను ఇదే విధంగా అనేక విషయములున్నాయి మన శాసనసభ ముందు పోలీసుల్ని పెట్టారు— ఎవరూ రాకుండా, ఏ ఊరేగింపులు జరుగకుండా. ఏదో తల క్రిందులు అయిపోతుందని,—యింత భయభ్రాంతులు యీ ప్రభుత్వానికి ఎందుకు కలిగిననో నాకుమాత్రం అర్థం కావడంలేదు. 144 సెక్షను పెట్టవలసిన అవసరమేమి వచ్చింది, మనమంతా యిక్కడ కూర్చున్నాము— ఏ ఊరేగింపు వస్తే ఏమి ? దీని వలన ఏమి తల క్రిందులు అయిపోతుంది ? ఊరేగింపు రాకూడదు—ఈ చుట్టు ప్రక్కల మనుషు లెవరూ వుండకూడదు, ఎవరైనా వస్తే, జేబుల్లో, తుపాకులో, బాంబులో ఏమి పెట్టుకుని వస్తారో చూడాలి— ఏమి ?— అంత ప్రమాదమైన పరిస్థితులు సృష్టించామని ముఖ్యమంత్రిగారు ఎందువల్ల అనుకుంటున్నారో నాకు మాత్రం బోధపడడం లేదు. ఇవన్నీ చూస్తుంటే— దేశంలో యీ రోజునవున్న అసంతృప్తి అంతా ఒక జ్వాలలాగా తయారయే ప్రమాదం వుందని ప్రభుత్వం భయపడు తున్నదా ! అనే అనుమానం నాకు కలుగుతున్నది.

ఈ సందర్భంలో మరొక విషయం మంత్రివర్యుల దృష్టికి తీసుకురావలసి ఉంది. అది Professional Colleges లోకి admissions విషయం, ఇది ప్రజలలో ఎంత అసంతృప్తిని కలిగిస్తున్నదో నేను వేరుగా చెప్పనక్కర లేదు. తెలంగాణా ప్రాంతములో 'interview system' లేదు పూర్వం-మద్రాసులో ఉండగాకూడా లేనట్లే నాకు గుర్తు. దీని వలన కొంత అన్యాయం జరుగుతున్నదని మనవి చేస్తు న్నాను. మార్కులనుబట్టి— ఎక్కువ మార్కులు వచ్చిన వారిని select చేయడం వలన ఏ చిక్కూ ఉండదు. దీనికి అసలు interviews అని ఎందుకు పెట్టాలి ? దాంట్లో non-officials ను ఎందుకు వేయాలి ? Non-officials, officials అంత చక్కగా పనిచేయరని కాదు నా అభిప్రాయం. B. Sc., యింటర్ మీడియేట్, Ist class, IInd class లలో పాసయిన యీ కుఱ్ఱవాళ్ళను select చేయ డానికి ఎవరిని నియమిస్తున్నారు ! Interview చేయడానికి గల వారి qualifi-cations ఏమిటి ? ఎట్లాంటి వారిని తీసుకొచ్చి పెట్టారు ? ఈ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించి ముఖ్యమంత్రిగారు ఆ list ను తయారుచేశారని మాత్రం నేను అనుకోవడం లేదు. ఆ పేర్లు ఏమిటో యిక్కడ చెప్పడం బాగుండదు గనుక నేను చెప్పడం లేదు. కాని సంతకం పెట్టిన ముఖ్యమంత్రిగారికి ఆ పేర్లు తెలుసు. Veterinary Science మొదలైనవాటికి students ను select చేయుటకు ఏమి qualification ఆయనకు ఉండాలి? Science లో higher knowledge కొరకు

మనం పిల్లలను పంపుతున్నాం. Science ఏమిటో కూడ తెలియని వారిని తీసుకువెళ్లి 'నువ్వు సెలెక్టు చేయమని' కూచోబెట్టడంలో అర్థమేమిటి ?— 'నీకు ఎవరు చుట్టమో— నీ పార్టీ వాళ్లెవరో,' పక్షపాతం చూపించమని ఉద్దేశమా ? లేక ఏ కారణం చేత ఆ విధంగా చేస్తున్నారు ? తెలంగాణాలో ఉన్న చక్కని పద్ధతిని ఆంధ్ర ప్రాంతానికి కూడ ఎందుకు వర్తింప చేయకూడదు ! మన చట్టాలలోని లోప భూయిష్టాలన్నీ తెలంగాణా వారి నెత్తిమీద వేసి రుద్దుతున్నామే ! కనీసం విద్య విషయంలోనైనా విద్యార్థులకు న్యాయం కలిగే అవకాశమువున్న పద్ధతిని వారు ఎందుకు అవలంబించడం లేదో నాకు అర్థంకావడం లేదు. నిన్న కాకాని వెంకటరత్నంగారు మాట్లాడుతుంటే, ముఖ్యమంత్రిగారు instances యివ్వ మన్నారు. ఒకటి కాదు, రెండు కాదు. వందలు యివ్వవచ్చును. అయితే అవన్నీ యీ వేదిక మీదకు తీసుకువచ్చి 'ఫలానావాడు, ఫలానావాడు' అని గనుక list యిచ్చినట్లయితే— where is the safety for them ? 'మీరు ఫలానా వాడిని వుద్యోగములో వేయడములో అన్యాయము చేశారు' అని చెబితే- వాడి పేరు చెప్పి నాకు యివ్వమంటే- వాడికి ఉద్యోగం తువరం అయిపోతుంది. అదీ వున్న పరిస్థితి. ఆ విధంగాచేయడం మంచిదికాదు. కనుక ఆ రికార్డు అంతా తెప్పించుకుని సరిగా జరిగిందా లేదా, అనేది పరిశీలించ వలసిందిగా నేను కోరుతున్నాను. ఉదాహరణకు ఒకరికి జరిగిన అన్యాయాన్ని యిక్కడ పేర్కొంటాను కృష్ణాజిల్లాలోని ఒక గ్రామములోని ఒకతనికి 457 మార్కులు వచ్చినవి. అతనికి 58% మాత్రమే వచ్చింది ఇంకొకతనికి 565 మార్కులు వచ్చినవి గ్రూపులో 55% వచ్చింది. సైన్సులో మొదటి వానికి 57% రెండ అతనికి 62% వచ్చింది. ఇంత వ్యత్యాసం ఉంది. ఈ 62% వచ్చిన అతనికి యింకొక advantage కూడ ఉంది. అతనికి భారత సేవక సమాజ్ నుండి certificate మీ వాళ్ళే యిస్తున్నారు. మీ వాళ్ళే అంటే— అధికార ములో ఉన్న పార్టీవారు.

మిస్టర్ స్పీకర్ :- వాళ్ళ వాళ్ళే యిస్తున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : మనకు వ్యతిరేక పక్షములో ఉన్నవారు. (నవ్వులు) అది గాకుండా అతనికి స్పోర్ట్సు సర్టిఫికేట్సు కూడ ఉన్నవి. పైగా- భారత్ సేవక్ సమాజ్ అంటే— దేశసేవే గదండీ వారు చెప్పే దాని ప్రకారం ! యివన్నీ వున్న వ్యక్తిని వదిలేసి, యివన్నీ లేని వ్యక్తిని— తక్కువ మార్కులు వచ్చిన వ్యక్తిని ఎందుకు సెలెక్టు చేయవలసి వచ్చింది ? ఇవన్నీ అనుమానమునకు ఆస్కారాన్ని యిస్తున్నావా, లేదా ? అని అడుగుతున్నాను. ఇవన్నీ చూసినప్పుడు ఈరోజున ప్రభుత్వం అవలంబించే పద్ధతి లోప భూయిష్టమైనదిగా అగుపడుతున్నదా లేదా ! దీని వలన ప్రభుత్వానికి వచ్చే లాభ మేమిటి ! పార్టీ పక్షపాతంగా

వారి చుట్టాలకో, స్నేహితులకో, బంధువులకో చదువుకోవడములో కూడ వివక్షత చూపిస్తున్నారనే నిందారోపణ కావాలంటే తెచ్చుకోవచ్చు. అందుకు మా కేమీ అభ్యంతరం లేదు. మా వాళ్లకు ఏదో అవుతుందని కాదు— అంతా చదువుకున్న వాళ్ళే వస్తారు. అది పెద్ద సమస్య కాదు. కాని దీని వలన ఫలితం అనుభవించేవారు విద్యార్థులు. ఈ పద్ధతి అవలంబించడము వలన అనేక మంది brilliant students నష్టపడడం జరుగుతుంది. ఈ విషయాన్ని ఆలోచించ వలసిందిగా నేను కోరుతున్నాను

ఇంకా V L. Ws. selection కావాలి. ఆ selections లో ఎవరు వుంటారు ? మామూలు ఉద్యోగుల సెలెక్షనుకు కూడ ఈ కాంగ్రెసు రూలింగ్ పార్టీవారినే పెట్టుకుంటే, యింకా Public Service Commission కూడ ఎందుకు? దానిని రద్దుచేసి, వారికి కావలసిన వారిని నలుగురిని వేసుకుంటే ఈ బాధ అంతా పోతుంది గదా! అప్పుడు ఈ కాంగ్రెసు పార్టీ పరిపాలన యొక్క సుస్వరూపం ప్రజలు అర్థం చేసుకొనడానికి వీలుకలుగుతుంది Public Service Commission పెట్టారు. V. L. Ws selection విషయం వచ్చేప్పటికి ఎవరిని నియమించారో చెప్పమనండి ! నన్ను చెప్పమంటే నేను చెబుతాను వారికీ తెలుసు, వ్యక్తుల పేర్లు యిక్కడ ఎందుకు లెండి! మనకు తెలిసినవారే వారంతా. ఇలాంటివి తీసుకొచ్చి పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను బైపాస్ చేయడానికి అనేక పద్ధతులు అవలంబిస్తున్నారు. ఈ విధంగా ఎందుకు చేయవలసివచ్చింది? ఇంకో రాష్ట్రంలో—కాంగ్రెసు అధికారంలో లేని రాష్ట్రంలో యిది జరిగి వుంటే ఏ మనిషికో 10 రూపాయలు రోజుకు కూలీ యిచ్చి ప్రభుత్వం మీద గడ్డలు వేయించడం, బస్సులు తగలబెట్టించడం మొదలైన కార్యక్రమమంతా అవలంబించి, కేంద్రం మా చేతిలో వుంది గదా! అని దానిని రద్దు చేయించడానికి ప్రయత్నాలు జరుగుతాయి. ఆదృష్టితో యిక్కడ చూసినట్లయితే యింత దారుణమైన పరిస్థితులు ఎక్కడయినా వున్నవా? ఎవరైనా సృష్టించారా ? అని నేను అడుగుతున్నాను. ఇంత పక్షపాతమా open గా? చివరకు నాకేమి అనిపిస్తున్నదంటే - యింకా కొన్నాళ్ళు యిట్లాగే సాగితే కేంద్రం ఇవన్ని తెలిసే ఊరుకుంటుందనే నా వుద్దేశం, అందులో అనుమానమేమీ లేదు.

ఇప్పుడు M. L. A. గా రావలయునంటే ఏమి qualification వుండాలి? ప్రజల ఆదరణ, అభిమానం వుండాలి. అంతే. అంతేగాని మనం వాళ్లందరినీ select చేయడానికి గలిగిన knowledge గాని, విజ్ఞానం గాని మనలో వున్నదనుకొంటే అది చాల పొరపాటే అవుతుంది. అందుకుకాదు మనను ఎన్నుకొన్నది. మన విద్య మొదలైనవి చూచి కాదు. మనం చేసిన దేశసేవవల్లనో, మరొక కారణం వల్లనో ఎన్నుకున్నారు. కొన్ని పరిమితులు కూడ మనకు వున్నవి. అలాంటి

విషయాలన్నీ ఆలోచించకుండా యీ విధంగా చేయడం సరియైన పద్ధతి కాదని నేను వారి దృష్టికి తీసుక వస్తున్నాను.

అంతేకాదు ఇండస్ట్రీస్ విషయం వుంది ఇండస్ట్రీస్ కొరకు డబ్బులు ఖర్చు పెడుతున్నాం. నేను యిందాకనే అడిగాను దీనివలన ఎంత వరకు unemployment problem ను సాధించ గలిగినాము! ఎట్లాసాధిస్తాం! ప్రస్తుతం ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతులవలన మాత్రం యీ problem solve కాదని నేను చెబుతున్నాను. దానికి కారణాలు కూడ చెబుతాను అధ్యక్షా, మనకందరకూ తెలుసు బెజవాడలో 'Kanakamba Paints' షాపు యజమాని వున్నాడు వారిపేరు చెప్పడం అనవసరం ఆయనను గురించి తెలుసుకు న్నట్లయితే ప్రభుత్వానికి Income Tax ఎగరవేశారని, ఈరోజున ఆయన ఆస్థిఅంతా, యిల్లు కూడ—ప్రభుత్వం జప్తు చేయడం జరిగింది. వేలం వేయడానికి తయారైంది

Asst. Director of Industries, మొత్తం ఇండస్ట్రీను డిపార్టు మెంటు అంతా ఆయనకు అప్పు యివ్వకూడదని, అప్పుయిస్తే ప్రభుత్వానికి నష్టం వస్తుందని అనుకున్నప్పటికి, ఆయన చూపిస్తున్న ఆస్థిఅంతా నిరుప యోగమైనదని రిపోర్టులు వచ్చినప్పటికి ఆయనకు లక్ష రూపాయలో, రెండు లక్షల రూపాయలో అప్పు యివ్వడం ఎందుకు జరిగింది? ఇది దుర్వినియోగం చేయడం కాదా? ఎవడి తాత గాడి సొమ్మని తీసుకపోయి యివ్వడం జరిగింది?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : Officials ఎవరూ recommend చేయకపోయినా యిచ్చినారనా, వారి అభిప్రాయం?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఆం.

*Sri N. Sanjeeva Reddy*: Can you at least give me privately the information?

*Sri Pillalamari Venkateswarlu*: Surely, Sir.

ప్రైవేటుగా దేనికి! వారివద్ద రికార్డులున్నవి. బయట మాకు ఏమి తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్ : Informaion ఇవ్వండి వారికి.

*Sri N. Sanjeeva Reddy*: I am not very sure. The facts have to be verified. That is why I wanted him to give me information. If he gives me information, not only will I be able to verify it, but I will also be able to reply

**to him tomorrow If he gives me the information after he completes his speech, I shall be thankful to him.**

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఆ రికార్డు అంతా వెతికితెచ్చి యిస్తానండి. మెమొరాండం వారికి పంపించారు. నాకు కాపీరావడంవల్ల దాంట్లో చూసి వ్రాసుకొచ్చి నేను యిక్కడ చెబుతున్నాను.

అదేవిధంగా యింకా కొన్ని కొన్ని industries వున్నాయి వీటివలన **employment potentiality** పెరిగేట్లు చూడండి. ఊరికే దానధర్మాలవలె మనం ధనం వినియోగించడం వలన ప్రయోజనంలేదు. ఈ సందర్భంలోనే ఇంకొక విషయం కూడ చెప్పవలసి యున్నది నిన్న ఒక ప్రశ్నకు సమాధానంగా పరిశ్రమల ద్వారా రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలు ఎన్నో ఒక note ను Table మీద పెట్టారు. అయితే యీ విరాళాలు ఎందుకు ఇస్తున్నారాయని అనుమానం కలగడానికి ఆస్కారం ఉంది ప్రజల యొక్క డబ్బును పరిశ్రమ నడిపేవారు ఇస్తూంటే ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారో ప్రభుత్వం ఇచ్చిన సమాధానం వల్లనే స్పష్టంగా తెలుస్తోంది సిరిపూరు పేపర్ మిల్స్ 1956 వ సంవత్సరంలో ఏమీ ఇవ్వలేదు కాని 1957 వ సంవత్సరంలో హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుకు 25 వేల రూపాయలు జమకట్టినది జవహర్‌లాల్ అండు మొరార్జి దేశాయ్ ఎమర్జెన్సీ ఫండ్ అని National Congress కు 39 వేల రూపాయలు జమ కట్టారు. 1958 లో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి 41 వేల రూపాయలు జమ కట్టుకున్నారు, ఏమిటి ఇది? రాష్ట్ర ప్రజలందరకూ సంబంధించిన పెట్టుబడి పెట్టిన పరిశ్రమలలో నుంచి పార్టీ ప్రయోజనాలకోసం ఈ విధంగా డబ్బు తీసుకోవడం ఏమి న్యాయం?

**The amount drawn by the representatives of the Nizam Sugar Factory by way of self-cheques representing the payment made to a political party, is held in suspence pending production of proper vouchers and adjustments.**

vouchers లేకుండా డబ్బు తీసుకుపోతే ఎట్లా? కోమటి ఆరోజు అమ్మకమునంతా జేబులో వేసి పట్టుకుపోయినట్లుగా చేస్తూంటే ఇది ఏ విధంగా న్యాయం అనిపించుకుంటుంది? ఇది సవ్యమని ఎట్లా justify చేస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది సరైన పద్ధతి కాదని నా అభిప్రాయం

ఇక ప్రభుత్వోద్యోగుల విషయం ఉన్నది. మొత్తం ఆదాయం 68 కోట్ల రూపాయలలో 30 కోట్ల రూపాయలు ప్రభుత్వోద్యోగుల జీతాలకు ఖర్చు అవుతున్నదని గవర్నరుగారి ప్రసంగములో ఉన్నది. అయితే యీ 30 కోట్ల రూపా

యలలో మనఅసెంబ్లీ యొక్క మన యొక్క జీతాలు, **I.C.S.,I. A. S.**ఆఫీసరుల జీతాలు, **High Court Judges**జీతాలు,అందరి **T.A.**లు ఇవన్నీ కలిపి ముద్దగా పెట్టినది తప్ప మరేమీ కాదు. ఇందులో అనేక అవకతవకలున్నాయి కాబట్టి ప్రభుత్వం పరిశీలించవలసియున్నది. ఈనాడు జీతాలు పెంచుటలో అవలంబించిన పద్ధతులను శ్రీ చెన్నారెడ్డిగారు చెప్పారు. క్రింది ఉద్యోగులకు. **Peons** కు, **L. D. Cs.** కు 2, 3 లేక 4 రూపాయలు పెరగడం ఏమిటి, 200 రూపాయలపై బడి జీతంగల వారికి 40, 50, 70 రూపాయలు పెరగడమేమిటి ? ఇదేమి న్యాయం? కొంత మినిమమ్ ఏర్పాటుచేసి ఆ మినిమమ్ ఇంక్రిమెంటు ఎవ్వరికీ కూడ తగ్గకుండా **guarantee** ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపైఉన్నది. అటువంటి పద్ధతి ప్రభుత్వం అవలంబించకపోవడం సరైనదికాదు

తెలంగాణా ఉపాధ్యాయులలో తీవ్రమైన అసంతృప్తి ఉన్నది. దీనికి కారణము ఏమిటి? ఈనాడు తెలంగాణాలో ఉన్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం పెంచిన జీతాలవల్ల ఏమీ ఉపయోగం లేకుండా ఉన్నది. సుమారు 18 వేలమందికి నిరుపయోగంగా ఉన్నదని వారు చెబుతున్నారు. ఉపాధ్యాయులు చాల న్యాయమైన తమ కోర్కెను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. అది **adjustment of the D. A.** అంతకంటె పెద్దమార్పేమీ లేదు. 43 రూపాయల మూలవేతనం వరకు—**D. A.** 30 రూపాయలు ఉన్నది. 44 నుంచి 59 రూపాయల వరకు 34 రూపాయలు ఉన్నది. 59 రూపాయల వరకు కూడ 34 రూపాయల **D. A.** చేయమని ఉపాధ్యాయులు కోరినారు. 43 రూపాయలు స్కేలు ఉన్నవారికి 4 రూపాయలు **D. A.** లో ఎక్కువ చేయాలని వారి కోరిక. అవసరమైతే అంతకుపైగా తెచ్చుకొనేవారి **D. A.** తగ్గించినా మాకు అభ్యంతరంలేదు. కనీసం యీ న్యాయమైన కోర్కెనైనా ముఖ్యమంత్రిగారు సానుభూతితో ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. **Typists and Stenographers** విషయం చాల మంది చెప్పినారు. ఇప్పుడు నాకు ఎక్కువ **time** లేదు కనుక వివరంగా చెప్పలేను. కాని, మొత్తం **N. G Os.** విషయమై ముఖ్యమంత్రిగారికి మనవి చేయవలసి యున్నది. **N. G. Os. association** మీద కతుబూని ప్రవర్తించడం సరియైనది కాదు అని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. **Association** వారు తప్పులు చేశారు. ఆ తప్పులను మన్నించి ఊరుకోవడం ప్రభుత్వ ధర్మం కాదని సమాధానం చెబితే చెప్పవచ్చు. వారు చేసినది తప్పే అయితే అది వ్యక్తిగతంగా చేసినటువంటి తప్పుకాదు. సంఘం యొక్క న్యాయమైన కోర్కెను నెరవేర్చుకోడవమే వారి ఆశయం. ఆ కోర్కె న్యాయమైనదేనని **Sub-Committee** వేయడంవల్ల ఋజువు అయినది. ఇట్లాంటి పరిస్థితులలో ఒక వ్యక్తి మీద **Vindictive attitude** తో వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. **N. G. Os.** అంతే **magnanimity** ఉన్నట్లయితే **vindictive attitude** విడమించవలసి ఉంటుంది.

ఇక పంచాయతీల విషయం ఉన్నది. వీటిలో యీనాడు జరుగుతున్న అవకతవకల గురించి చెప్పడానికి వీలులేదు అవి చాల అధ్వాన్నంగా నడుస్తున్నాయి అవనిగడ్డ పంచాయతీకి 10 గంటలకు ఎలక్షన్సు జరగబోతూ ఉండగా అక్కడి wards విభజన సరిగా లేవని ఇక్కడ ఉండే సెక్రటరీగారికో, Inspector General of Local Administration కో తెలిసి elections ఆపివేయమని 9.45 కు ఉత్తరువులు వచ్చాయంటే ఇందులో ఉన్న రాజకీయాలేమిటో నాకు అర్థంకావడం లేదు నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు పంచాయతీ ఉన్నది, ప్రత్యేకంగా కతుబూని వార్డుల విభజనకు పూనుకున్నారు ఆ చుట్టు ప్రక్కలఉండే గ్రామాల వారందరు మేము విడిగా ఉంటాము, అందులో కలుపవద్దు అని 25 సంవత్సరాలనుంచీ ఆందోళన చేయడంవల్ల ప్రభుత్వంవారు వాటిని విడిగానే అట్టే పెట్టారు. అవి ఆత్మకూరుకు దూరంలో ఉన్నాయి. 4 నుంచి 6 మైళ్ళ దూరములో ఉన్న గ్రామాలను తెచ్చి ఒక వ్యక్తిని తృప్తిపరచాలనే ఉద్దేశంతో, కేవలం పార్టీ ప్రయోజనాల కోసం ఆత్మకూరు పంచాయతీలో కలిపారు ఇట్లా ఎందువల్ల కలిపారు? దీనిసిగురించి పరిశీలన చేయాలని కోరుతున్నాను ఈ రోజున సామర్లకోట మున్సిపాలిటీ విషయం పరిశీలిస్తే కేరళపై కేంద్ర ప్రభుత్వము వ్యవహరిస్తున్న మాదిరిగానే మన రాష్ట్రప్రభుత్వం సామర్లకోట మున్సిపాలిటీ విషయంలో వ్యవహరిస్తోందని తెలుస్తుంది. అధ్యక్షా నిరాహార దీక్ష పనికిరాదని మీరు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. కాని అప్పుడు అక్కడ రూలింగ్ పార్టీకి సంబంధించిన వ్యక్తి hunger-strike చేస్తున్నాడనే మిషబూని, ఒక కారణం కల్పించుకొని, కొట్లాటలు జరుగబోతాయనే సాకుతో 1951 వ సంవత్సరము నుంచీ అమలులో ఉన్న బండి పన్నును, అక్కడి Special Officer పన్ను పెంచాలని అంటున్నప్పటికీ కూడ పెంచనీయకుండా 2½ రూపాయలు మాత్రమే ఉండనిస్తే - దానిని తగ్గించారు. ఒక వ్యక్తికోసం యీ విధంగా చేయడం జరిగింది. "పెద్దాపురం మున్సిపాలిటీలో బండిపన్ను తక్కువగా ఉన్నది. దానిని ఎందువల్ల పెంచరు?" ఇదేమి రాజనీతో నాకు అర్థం కావడంలేదు.

ఒక ముఖ్య విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈనాడు మన ఆంధ్రదేశంలో ఆర్థిక పరిస్థితి చాల దిగజారిపోయి ప్రమాదస్థితిలో ఉన్నది. వెంటనే ఆహార సమస్యను పరిష్కరించాలి. ఈ విషయం రిజర్వు బాంకు రిపోర్టులో కూడ ఉన్నది. కాబట్టి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

*డాక్టరు ఆర్. అచ్యుతరామయ్య: అధ్యక్షా, మన గవర్నరుగారి ఉపన్యాసములో "మనం ఎన్ని రంగాలలోనో మంచి పనులు చేస్తున్నాము, ఇంకా ఎన్నో

మంచి పనులు చేయాలి, దీనికి ప్రజలందరి సహకారం కావాలి" అని ఉన్నది. ఈ House లోనివారంతా పక్కపక్క కూర్చున్నప్పటికీ కూడ-అదే దృష్టితో తగు కృషి చేయగలరని నేను భావిస్తున్నాను. సంఘంలోని చదువుకున్న వారిలో ఎక్కువ మంది N. G O లు గానో, మరొక వృత్తి చేసుకొనే వారుగానో ఉంటూ ఉంటారు. వారిని గురించి చెప్పిన సందర్భములో loyalists అనే పదం వాడారు ఆ మాటను బహుశః ఆలోచించకుండా వాడారేమోనని నేను అనుకుంటున్నాను ఏ వ్యక్తి యొక్క loyalty అయినా ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వానికి అనుకూలంగా ఉండాలి. వేరొక అభిప్రాయం ఉంటే చెప్పవచ్చును కాని loyalists అని వాడడం బాగుగా లేదని నా అభిప్రాయం. D. A. ఇవ్వడంలో తక్కువ ఎక్కువ ఉంటున్నది. తక్కువ జీతాల వారి బాధలను గురించి చెప్పారు. ధరలు పెరిగి నపుడు జీతాలు పెంచమని అడగడం, జీతాలు పెంచినందువల్ల పన్ను లెక్కువై ధరలు మరల పెరగడం— ఇది ఒక vicious circle మాదిరి ఉంటున్నది. దీనివల్ల అసలు ఉద్యోగమే లేనివారి పరిస్థితి మరింత క్లిష్టం కాగలదు. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు ఈ విషయమై చక్కని సూచన చేశారు ఆయనను గురించి ఒక మిత్రుడు ఆయన ఫలానా దానికి వ్యతిరేకులు, విరోధులు అంటూ చెప్పడం నాకు కష్టం కలిగించింది, ఆ విధంగా మాట్లాడడం సాంప్రదాయమేమో, నేను మొదటి సారిగా మాట్లాడు తున్నాను కాబట్టి, తెలియదు. అట్టి సాంప్రదాయం మంచిది కాదని నేను మొదటి సారే మాట్లాడుతూ నా అభిప్రాయంగా చెపుతున్నందుకు మన్నించ కోరుతాను. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు చెప్పినట్లుగా, essential commoditiesను ఉద్యోగులకు సరసమైన ధరలకు లభ్యమయేటట్లు చేయడం వలన మాత్రమే ఈ సమస్య పరిష్కారం కాగలదు కాని జీతాలను పెంచుతూ పోయినందు వలన ప్రయోజనం లేదు. జీతాలు పెంచినపుడల్లా తాత్కాలికంగా తృప్తి కలిగినట్లు కనిపించినను తిరిగి త్వరలోనే, ఏడాదికో రెండేండ్లకో, అసంతృప్తి కలుగుతుంది; మరల జీతాలను పెంచవలసి వస్తుంది. పంటలు పండిన మొదటి రోజులలో, అంటే డిసెంబరు ప్రాంతంలో, ధాన్యం ఇతర వ్యవసాయ పంటల ధరలు తక్కువగా ఉంటున్నాయి రైతులు ఆ తక్కువ ధరలకే అమ్ముకోవలసి వస్తున్నది ఎవరో పెద్ద భూస్వాములు తప్ప తక్కిన రైతు అందరు అప్పుడే పంటను అమ్ముకుంటారు తరువాత ధరలు పెరుగుతాయి. కాబట్టి పంట సమయంలోనే ప్రభుత్వం రైతుల నుండి రైతుకు గిట్టుబాటయే ధరలకు కొని ప్రభుత్వోద్యోగులకు అమ్మినట్లయితే రైతులకు సహాయం చేసినట్లవుతుంది; ప్రభుత్వోద్యోగులకు కూడ లాభం ఉంటుంది. విపరీతమైన ధరలవల్ల వివిధ వర్గాలలో అసంతృప్తి ప్రబలే అవకాశం కూడ తక్కువగా ఉంటుంది.

బందరు రేవు పట్టణం ఆంధ్ర రాష్ట్రానికి పేరు తెచ్చింది. బందరు నియోజక వర్గం నుంచే నేను వచ్చాను. సముద్రంలో ఇసుక మేట వేయడంవల్ల రేవు

సౌకర్యములకు ఇబ్బంది కలిగింది. ఈ మధ్యనే ఆ ఇసుక మేట తెగిపోయింది. ఈ అవకాశాన్ని తీసుకుని బందరు రేవును అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. విజయవాడ - బందరు రైలు మార్గం మీటర్ గేజ్‌లో ఉన్నది. దానిని బ్రాడ్ గేజ్‌గా చేసే సందర్భంలో ఆ రైలు మార్గమును mixed gauge గా ఉంచడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది కాబట్టి ఆ విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతున్నాను బస్సు మార్గములను జాతీయాకరణ చేసే సందర్భంలో అందులో పని చేసే కార్మికులకు సరియైన అవకాశాలు కుదరడం లేదు జాతీయాకరణ చేయడంలో ఉద్దేశం ఆ వ్యాపారాన్ని మనం తీసుకోవాలని మాత్రమే కాదు. అందులో పనిచేసే కార్మికులకు, ప్రయాణీకులకు ఇదివరకటి కంటె హెచ్చు సౌకర్యములను కలుగ జేయడం కూడ మన విధియై ఉంది. అప్పుడే ఆ కార్యక్రమం విజయవంతం అవుతుంది. ప్రస్తుతం ఆ వ్యవహారాలు బాగా జరగడంలేదని మనవి చేయవలసి ఉన్నది. కార్మికులను తీసుకొనడంలోను వారికి సదుపాయాలను కలుగచేయడంలోను కొంత ఆందోళన జరుగుతున్నది. వీటన్నింటిని సరి చేయాలని కోరుతున్నాను Aided పాఠశాలలను ప్రభుత్వం తీసుకునే సందర్భంలో ఆ పాఠశాలల్లో ఉండే ఉపాధ్యాయులకు కొన్ని చిక్కులు కలుగుతున్నాయి. వాటిని పరిశీలించాలని కోరుతున్నాను పరిశ్రమల విషయంలో— ఏ ఏ ముడి సరుకు ఎక్కడెక్కడ లభ్యమవుతుంది, ఏ ఏ పరిశ్రమల కుపయోగపడుతుంది, దాని ధరలు మొదలైన భోగట్టాను ప్రజలందరకు అంద చేయవలసి ఉన్నది. చిన్న చిన్న పరిశ్రమలకు కావలసిన నిపుణులను తయారు చేసే కేంద్రాలను పెట్టవలసి ఉన్నది. పరిశ్రమల శాఖా నిర్వహణను కొంత మారిస్తే బాగుంటుందను కుంటాను ప్రజలు అమాయకులు, ఇది కావాలని కూడ సరిగా అడుగలేనివారు, విద్యాజ్ఞానం తక్కువ. అందుచేత ప్రభుత్వం ఏ ఏ సదుపాయాలను చేస్తున్నదీ వారికి అర్థంమయ్యే రీతిలో ప్రచారం చేయవలసి ఉంటుంది ఈ పద్ధతిలోనే పరిశ్రమల డిపార్టుమెంటు పనిచేస్తే బాగుంటుంది

వైద్య సౌకర్యాల విషయం. జబ్బులు పెరుగుతున్నాయి. వాటిని నివారించే సదుపాయాలు తగినంతగా లేవు. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రులు చాల చోట్ల పెంచబడ్డాయి. కాని బందరు ఆసుపత్రికి మాత్రం ఏమీ అభివృద్ధి జరుగలేదు. స్థానిక ప్రజలే ఒకసారి 50 వేలు, మరొకసారి 20 వేలు వసూలు చేసి కొంత అభివృద్ధి జరిపించ గలిగారు. ప్రసూతి సౌకర్యాలకు కూడ ప్రజల నుంచి వసూలుచేసి కొంత పని చేయించగలిగారు కాని ప్రభుత్వం ద్వారా ఎక్కువగా ఏమీ జరుగలేదని మనవి చేస్తున్నాను. వరదల మూలంగా చాల చిక్కులు వస్తున్నాయి. పది సంవత్సరాల నుంచి వరదల నివారణకొరకై తాత్కాలికమైన ప్రయోజనాన్ని ఆశించి పనిచేస్తూ వచ్చారేకాని పెద్ద ఎత్తున శాశ్వతంగా వరదలను నివారించాలనే ఉద్దేశంతో పథకాలను తయారుచేయడం, వాటిని అమలు

చేయడం జరుగలేదు అది చాల అవసరమని నా మనవి బ్లాకులు, వీటికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలలో ప్రజల నుంచి తగినంత సహకారం లేదని ఒక వాడుక ఉన్నది. దీనికి రెండు మూడు కారణాలున్నాయి. కాయ కష్టం చేయగలిగిన వారికి ఆస్థిపాస్థులు లేకపోవడం ఆస్థిపాస్థులు గలవారు కాయకష్టం చేయలేకపోవడం ఒక కారణం అందువలన సహాకారం ఇవ్వడంలో తేడాలు కనిపిస్తున్నాయి. పరస్పరం అర్థం చేసుకుని ప్రవర్తించి నట్లయితే ఇంకా ఎక్కువ సహకారం లభ్యంకాగలదని నా అభిప్రాయం వైద్యా విద్యా సదుపాయాలను ఇంకా హెచ్చు చేస్తామని చెప్పి నందుకు గవర్నరుగారిని నేను అభినందిస్తున్నాను ఈ మధ్య నేను ఒక ఆసుపత్రిలో patient గా ఉన్నాను. నాకు ఇదివరలో తెలిసిన విషయాలబట్టికాక, నా అనుభవాన్నిబట్టి మనకు మంచి clinical material ఉన్నట్లు అర్థమైనది. వైద్య విద్యార్థులకే కాకుండా వైద్య విద్యలో Post graduates కు కూడ వినియోగపడే clinical material మనకు ఉన్నది. దానిని సక్రమంగా మనం వినియోగపరుచుకుంటే ఏ దేశంతోనైనా పోటీచేసే తాహతు గల ఆసుపత్రులను మనం నిర్మించుకొనగలము. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్లకు ప్రైవేటు ప్రాక్టీసు చేసుకోడానికీ అనుమతి నివ్వడంలో కొన్ని చిక్కులు వస్తున్నాయి. సీనియర్ డాక్టరుకే ఎక్కువ ప్రాక్టీసువచ్చే అవకాశం ఉంటుంది. జూనియర్ డాక్టర్లకు అట్టి అవకాశం ఎక్కువగా ఉండదు. జూనియర్ డాక్టరుకు సీనియర్ నుంచి సలహా కూడ ఎక్కువగా పొందే అవకాశం ఉండదు. ఆనరరీ పద్ధతిలో చాల మంది డాక్టర్లు పని చేయడానికి సిద్ధంగానే ఉన్నారని నా మనవి. వారు conveyance ఖర్చులు కూడ పెట్టుకుని రావాలనడం న్యాయంకాదు కాబట్టి కొంత ఆనరోరియం ఇవ్వవచ్చును. ఆ విధంగా ఏర్పాటుచేస్తే సత్ఫలితాలు వస్తాయని నా నమ్మకం. ప్రభుత్వంవారు సాంకేతిక సంస్థలను ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నందుకు అభినందిస్తున్నాను. చదువుకున్న వారిలో నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉందనీ, పని చేయగల నైపుణ్యం ఉన్నవారి సంఖ్యకూడ తక్కువేననీ, అందుచేతనే నిపుణులకోసం పరాయి దేశాలమీద ఆధారపడి ఉంటున్నామనీ పదేపదే వింటున్నాం. ఈ కొరతను తీర్చడానికి రెండు పద్ధతులున్నాయి. ఒకటి సినీమా, రెండవది రేపు రికార్డింగు పద్ధతి. ఒక చోట ఉన్న expert opinion ను వీటి ద్వారా ఎక్కువ మందికి అందజేయవచ్చును. Auditory and visual methods మున్నగు ఆధునిక పద్ధతులను వినియోగిస్తే నైపుణ్యము అలవడుతుంది. ఒక వస్తువును భిన్నమైన దశలలో సమకూర్చడానికి వివిధ grades లో శిక్షణయిచ్చే short-term courses ఏర్పాటు చేయడంవల్ల కూడ ఎక్కువ ప్రయోజనం ఉంటుందని మనవి చేస్తున్నాను. మన మిత్రులు చెప్పిన గొడవలలో చాల మట్టుకు ప్రక్కవారి విషయం ఆలోచించక పోవడం వల్ల వచ్చినవే అని చెప్పక తప్పదు. రైతు విషయం ఆలోచించే టప్పుడు యితర

తరగతులకు సదుపాయాలు కల్పించే విషయం గురించి ఆలోచించడము లేదు. ఆహార కొరత తీర్చాలని ఆలోచించే టప్పుడు ఆహారం పండించే వారికి సదుపాయాలను గురించి ఆలోచించడం లేదు. ప్రక్కవారి విషయం గమనిస్తే ఉభయత్రా బాగుంటుంది లేకపోతే చిక్కులు పడుతూ ఉండడము తప్పదు. ఉదాహరణకు నలుగురు బి. యే. ప్యాసయినారు, ఒకాయనకు ఒక గవర్నమెంటు డిపార్టుమెంటులో ఉద్యోగం వచ్చింది; రెండవ ఆయనకు మరొక గవర్నమెంటు డిపార్టుమెంటులో ఉద్యోగం దొరికింది; మూడవ ఆయనకు ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం దొరికింది. నాలుగవ ఆయనకు ఎక్కడా ఉద్యోగం దొరకలేదు. ఒకే కృషిచేసి, సంఘసేవ చేయడానికి ఒకే విధమైన అర్హతలు కలిగిన వారికి విభిన్నమైన అవకాశాలు లభించినవి. పాపం, ఉద్యోగం దొరకనివాని అవస్థచెప్ప నక్కర లేదు. కాని, ఉద్యోగం దొరికిన మిత్రులు జీతం పెంచాలని అడుగుతున్నారు. పాపం, ఉద్యోగం దొరకనివాడు యేమి అడుగగలడు? నిత్య జీవితావసర వస్తువులను కొనుక్కునే శక్తి ఆయనకు యింకా సన్నగిల్లుతుంది. అందుచేత జీతములు పెంచుటకు బదులు commodities అందరికీ supply అయేటట్లు చేసిన యెడల యీ సమస్య బాగా పరిష్కారమవుతుందని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ రాజావత్సవాయ వెంకట కృష్ణం రాజబహాదూర్ (తుని) : అధ్యక్షా! 27 వ తారీఖున యీ సభావేదిక నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఉభయ సభ్యుల సంయుక్త సమావేశములో మన రాష్ట్రంలో జరిగిన కార్యక్రమములను చెబుతూ యికముందు జరుగబోయే కార్యక్రమములను సాకల్యముగా చెబుతూ చేసిన ప్రసంగమునకు వారిని అభినందిస్తున్నాను. మనకు ప్రధానముగా కావలసినది శాంతిభద్రతలు గత సంవత్సరము శాంతి భద్రతల విషయంలో జరిగిన కార్యక్రమం చక్కగా చెబుతూ వారి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతోను, బెంగాల్, కేరళ రాష్ట్రాలతోనూ పోల్చిచూస్తే శాంతిభద్రతలు చక్కగనే ఉన్నవని చెప్పక తప్పదు కొంత మంది గౌరవ సభ్యులు తాలూకాలలో ఎన్నికల సందర్భములో జరిగిన సంగతులు చెప్పారు. అవి సాధారణముగా ఎక్కడయినా జరిగేవే అంతకంటె విపరీత, విపత్కర పరిస్థితి రాష్ట్రంలో లేదని గర్వకారణంగా చెప్పుకోవాలి. అందుకు నేను సంతోషిస్తున్నాను. మనకు సాంకేతిక విద్య అత్యవసరము, దాని దృష్ట్యా వైద్య కళాశాలలను, ఇంజనీరింగు కళాశాలలను స్థాపించుట ద్వారా కొరత తీర్చుటకు ప్రభుత్వమువారు చేసిన కార్యకలాపాలను ఉదహరించి నందుకు వారిని మరొకసారి అభినందిస్తున్నాను. మనది వ్యవసాయక దేశము. కేవలం వ్యవసాయము ద్వారావే మన ఆర్థిక వృద్ధి కొనసాగించాలంటే కష్టసాధ్యము. ఏ దేశములోనైనా సరే వ్యవసాయ పరిశ్రమలకు సమన్వయము చేసినవాడే సుస్థిరమైన ఆర్థిక స్థోమత చేకూర గలదు. ప్రప్రథమంగా దక్షిణ భారతంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ఏప్రిలు 19 వ తేదీన మన

ముఖ్యమంత్రిగారు జహీరాబాదు పారిశ్రామిక స్థలములో Starch Factory స్థాపించడం మనకు గర్వకారణం అక్కడ సాలుకి 20 వేల టన్నుల మొక్క-జొన్న, రొట్టెల క్రింద వినియోగ పడుతుంది. అందుకు వారిని అభినందిస్తున్నాను మనకు ఉక్కు కర్మాగారాలు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని 1956 వ సంవత్సరంలో కోరి ఉన్నాము. మార్చి 18 వ తేదీన పార్లమెంటులో శ్రీ నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు ఉక్కు పరిశ్రమల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ గారు సమాధానమిస్తూ మన రాష్ట్రంలో కూడ ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికి ఆలోచిస్తున్నామని చెప్పారు. ఇది మన ప్రభుత్వము చేసిన కృషి ఫలితమే. అందుకు మరొకసారి వారిని అభినందిస్తున్నాను. మన దేశంలో నూటికి 80 మందిగల కార్మిక కర్షకుల దీక్ష వలన మన దేశమును ముందుకు తీసుకుపోవచ్చును ప్రభుత్వం చేసిన మంచిని స్వీకరిస్తూ మన కోర్కెలను తెలిపి మనకు కావలసిన కార్యకలాపములను పూర్తి చేసుకొనవడము మంచిదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దేశము సుసంపన్నం కావాలంటే పారిశ్రామిక రంగములోనూ వ్యవసాయిక రంగంలోనూ అచంచలమైన దేశభక్తితో దీక్షగా కృషిచేయాలి. ప్రభుత్వము కృషితో ప్రజల కృషితో సమన్వయము చేయాలి. మన దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోవడానికి ఢిల్లీ ప్రభుత్వమువారు ప్రణాళికా రచనా సంఘము ద్వారా శ్రద్ధతో కృషిచేస్తున్నారు. ప్లానింగు విషయంలో అన్ని రాష్ట్రముల కంటె మన రాష్ట్రము ముందంజ వేసినదని చెప్పుకోవాలి. దీనికి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మన దేశము వైద్య, విద్యారంగములలో వెనుక బడివున్న దేశము. ప్రస్తుతము 72 వేల మంది డాక్టర్లు వున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి చాలమంది డాక్టర్లు తయారవుతారు ప్రస్తుతము వున్న కళాశాలలను బట్టి చూస్తే 2500 మంది డాక్టర్లు తయారవుతున్నారు ప్రతి పల్లెసీమకు డాక్టరు వుండాలంటే 90 వేల మంది డాక్టర్లు అవసరము ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినపుడు మనము అన్ని రంగాలలో ముందంజ వేసినామని చెప్పక తప్పదు ఇప్పుడు వున్న కాలేజీలు చాలవు. 24 లక్షల మంది యింకా చదువుకోవలసిన వారు వున్నారు. వీరికిచదువు చెప్పుటకు 52 వేలమంది పండితులు అవసరము. తూర్పుగోదావరి జిల్లాలో మెట్టతాలూకాలు వున్నవి గోదావరిజిల్లా డెల్టా ప్రాంతమని సాధారణముగా చెపుతూవుంటారు. పిఠాపురం, తుని, పెద్దాపురం, రాజమండ్రి వగైరా తాలూకాలు మెట్ట తాలూకాలు. కేంద్రప్రభుత్వమువారు flood relief క్రింద 9 కోట్లు మన రాష్ట్రమునకు కేటాయించారు. ఇంతవరకు 3 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారంటే చాల విచారకరము. ఈ 9 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి వరదల నుంచి నివారణ చేయగలరని కోరుతున్నాను. తునివద్ద పంప మొదలగు నదులు వున్నవి. 1928, 1948 సం॥లలో వరద దెబ్బ తినుటచేత ఆస్తులకు, భూములకు, ప్రజలకు భరింపరాని నష్టము సంభవించినది. శ్రీకాకుళం, విశాఖ పట్టణము

జిల్లాలలోని మెట్ట తాలూకాలకు కూడ నదుల ప్రమాదము నుంచి రక్షించే ఏర్పాట్లు చేయాలని కోరుచున్నాను తునిలో అప్పటి రాణీగారు 1920 సం లో ఘోషా ఆసుపత్రి ఏర్పాటు చేశారు. ఆ రోజులలో 38 వేల రూపాయలు ఖర్చు పెట్టి 8 ఎకరాలు స్థలము యిచ్చి కట్టిరి. ఈనాటి వరకు అదే స్థితిలో ఆసుపత్రి వుంది. మాకు కాకినాడ 50 మైళ్ళ దూరములోను, విశాఖపట్టణము 60 మైళ్ల దూరములో వున్నవి, పల్లె సీమలలో అనేక వేల మంది ప్రజలు వున్నారు స్త్రీలకు వీలుగా ఈ ఆసుపత్రిని బాగుచేయించి వారికి తగిన సౌకర్యములు ఏర్పాటు చేయగలరని కోరుతున్నాను అక్కడే గవర్నమెంటు ఆసుపత్రి వుంది. దానిని, దీనిని **club** చేసి ఒక పెద్ద ఆసుపత్రి పెట్టాలనే ఒక **proposal** వచ్చింది. గవర్నమెంటు ఆసుపత్రి పురుషులకు **centre** గాను, ఈ ఘోషా ఆసుపత్రి స్త్రీల ఆసుపత్రిగాను వుంచాలని **donors** యొక్క ఉద్దేశ్యము. కావున **separate** గానే వుంచాలనే కోరుతున్నాను తుని తాలూకాలో సముద్ర ప్రాంతములో గొల్లలు అను **Backward Community** ఇసుక కొండల మీద కాపురము చేస్తున్నారు. వారి కొరకు రోడ్లు ఏర్పాటు చేయించి తగిన రహదారి సౌకర్యములను ఏర్పాటు చేయాలని మనవి చేయుచున్నాను ప్రభుత్వ పరిపాలన సక్రమముగా క్రమబద్ధముగా లేదని కొందరు సభ్యులు చెప్పారు. అది సత్యము కాదు. ప్రజలు, శాసన సభ్యులు, ప్రభుత్వము కలిసి పని చేస్తేనే దేశము ముందుకు పోతుంది. అంతేకాని వితండవాదముతో ప్రయోజనములేదు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మనము జాగ్రత్తగా అజమాయిషీ చేసుకొంటూ లోట్లు వున్నప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి ప్రజల సహకారాన్ని పొందాలి. **Plan** లో వున్న కార్యకలాపాలను మనము అర్థము చేసుకొంటూ ప్రజలకు నచ్చచెపుతూ వుండాలి. రెండవ ప్రణాళికలో మనకు 175 కోట్ల రూపాయలు కేటాయించారు. ఆ ధనము సద్వినియోగము అయ్యేటట్లుగా ఖర్చుచేసి ప్రజలకు సహాయ పడాలని ప్రభుత్వమును కోరుతూ శెలవు తీసుకొంటున్నాను.

**Sri J. T. Ferenandez*: Mr. Speaker Sir, I rise to support the motion of thanks on the Governor's Address. Even if I classify as some other speakers have done that it is a glorified administration report, I mean no discourtesy. It is just that I failed to see any policy statement in the address as one is led to expect on such occasions. However, I do see a record of the many—sided activities of Government of welfare projects and nation-building works. Considerable amounts of money have been spent, which in comparison with previous years are enormous. For this, I think millions of people in this

State, particularly those who are benefited by irrigation, education and public health are very grateful. I also feel happy to note that Government have promised to undertake very many further activities such as large hydro-electric projects and irrigation works and intend to spend much on education. This is very gratifying, and particularly noteworthy is the fact that Government has spent and is proposing to spend large amounts of money on food production. But I fail to see what effect this enormous expenditure on food production has had on food prices The rise in prices is hitting everybody hard. If it is due to hoarding or profiteering, I think Covernment should come forward early with legislation to stop this malpractice. In the meanwhile, may I suggest that more fair price shops be opened in the city and elsewhere as early as possible.

There is one particular matter, which though it is not referred to in the address,I am very grateful for and forwhich I wish to express the gratitude of the Anglo-Indian Community. Very recently, Government has graciously sanctioned that all the educational concessions which are allowed in Andhra and elsewhere to Anglo-Indians but which hitherto were not allowed in Telangana, will now be given to all Anglo-Indian children in Telangana. Sir, I am very grateful to the Government for this and I hope that the rules that are being formulated will be expedited so that the benefit may reach the parties as early as possible. I take this occasion Sir, to thank the Government on behalf of the Indian Christian community. Only yesterday, it has come to my notice that Government has been pleased to withdraw all discrimination between Harijans converted to Christianity and Hindu Harijans in the matter of education andso the boon of education will be extended to a large number of deserving Christians. I thank the Government very much for this consideration but only hope that in the implementation of these orders, there shall be no delay, for, already two years have passed and the benefits have not reached this community.

Now, Mr. Speaker Sir, I have to strike a discordant note on a vital matter of fundamental right of minorities. My sick heart rung with pain when I heard the opening remarks of the Governor's speech with the following words. "The year has fortunately continued to be calm and free from disturbances to law and order." Alas! if that was so, it was only with the assistance of Section 144. I will not take up your time and that of the House with generalisations. Sir, I confine myself at this moment to the prohibitory order of the Police Commissioner against the preachings of Sadhu Joseph within the private compound of Wesley Mission Church. I hold no brief, Sir, for Sadhu Joseph's healing powers. The faith of healing is practised by many religions, but I mention this to you because it has raised a dim view in the minds of Christians as to the spirit of the Government in the administration of law and order and in the interpretation of our constitutional rights. Sir, the Christian community is a small community and largely drawn from the poorer and less literate classes.

It is more the reason why they should be benefited from the safeguards and guarantees which were given to us in the Indian Constitution. It is they that are now being subjected by minor officialdom to discrimination and victimisation. The prohibitory order served on Sadhu Joseph preventing him from preaching within and inside the Wesley Mission compound is a discriminate victimisation. The order is unjust, it is unconstitutional, it is discriminatory, it is illegal and it is impolitic. It is unjust because it is contrary to law and it is unconstitutional because it is contrary to fundamental rights. It is illegal because it contravenes Section 24 of the Hyderabad City Police Act, which recognises the legal rights of all of the parties and requires due explanation to be got before orders are passed. It is unconstitutional as it violates Articles 25 and 30 of the Indian Constitution. It is discriminatory because on the false assumption that Sadhu Joseph was carrying on religious propoganda in a manner susceptible

to injure the feelings of people professing other faiths, the prohibitory order has been issued on him. It is impolitic and discreet and clearly indicates the incapacity of the police to take preventive action and prevent rowdysm by anti-social elements. I do not propose to go into this matter further because the prohibitory order which has been reissued has contained an amendment and has withdrawn the incorrect statements made. But still the fact remains that under some pretext or other, the religous rights of the minorities are likely to be violated and intruded upon I however hope that the Government will soon withdraw this prohibitory order. The community is a peace-loving and submissive one and expects from the Government all due consideration. I once again reiterate in support of the motion of thanks that there are many matters in the address which deserve commendation and for which I do not hesitate to extend my support to the Governor's address. Thank you, Sir.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు: అధ్యక్షా! గవర్నరుగారు తమ ఉపన్యాసములో ఈ సంవత్సరం చేయబోయే కార్యకలాపములగురించి తెల్పారు. ముఖ్యంగా పంచాయితీ సమితులను, జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేస్తున్నందుకు, ఎరువుల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయబోతున్నందుకు, వారిని అభినందిస్తున్నాను. టెక్నికల్ విద్యను ప్రోత్సహిస్తూ, పాలిటెక్నికల్ కాలేజీలను, మెడికల్ కాలేజీలను స్థాపిస్తున్నందుకు, పల్లెలలోను, గ్రామాలలోను ప్రజలకు అందుబాటుగా వుండే వైద్యవిధానాన్ని ప్రోత్సహిస్తున్నందుకు వారిని నేను అభినందిస్తున్నాను. తెలంగాణా వెనుకబడిన ప్రాంతం కాబట్టి ప్రతి జిల్లాలోని ప్రైవేటు కాలేజీలను ప్రభుత్వం స్వాధీనపర్చుకొంటుందని ఎసంబ్లీలోను, బైట కూడ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు అనేకసార్లు చెప్పారు అయినా వారింతవరకు ఎందుకు అమలులో పెట్టలేదో, ఎందుకు ఆలస్యమవుతున్నదో, అసలు ప్రభుత్వ విధానమేమిటో అర్థం కాకుండా వుంది. తెలంగాణాలోని ప్రైవేటు కళాశాలల విషయంలో ప్రభుత్వం ఆలస్యం చేయటం సవ్యంగా కనిపించటంలేదు. ఇకనైనా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని ఆశిస్తున్నాను. ఆంధ్ర ప్రాంతములోని కళాశాలల స్థాయికి తెలంగాణాలోని కళాశాలను తీసుకువస్తామని అనేకసార్లు ఎసంబ్లీలోపల బైట కూడ మంత్రులు చెప్పారు. అందుచేత ఏ డిపార్టుమెంటులోనైనా ఆలస్యం జరుగుతున్నదేమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా grants-in aid కు సంబంధించిన రూల్సును మార్చి ఆంధ్ర స్థాయిలోనికి చేర్చినందులకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. లైబ్రరీలకు building grants ఇచ్చే విషయము ఒక పద్ధతిలో జరుగుతున్నట్లు కనబడడము లేదు. ఇక్కడ హైదరాబాదు పట్టణములో కాలేజీలు ఉన్నవి. ముఖ్యమంత్రిగారు ఇతర మంత్రులు సిటీలో ఉన్న ప్రైవేటు కాలేజీలకు మాత్రమే ఇవ్వ జూస్తున్నారు కాని, జిల్లాలలో ఉన్న కాలేజీలకు ఇవ్వ జూస్తున్నట్లు కనబడడము లేదు. దీనికి కారణము ఏమిటో తెలియడము లేదు. ఈ గ్రాంట్లు యిచ్చేది ఒకే పద్ధతిలో జరగడములేదు. కళాశాలలన్నీ ప్రభుత్వము స్వాధీనము చేసుకోబోతున్నది గనుకనే వీటికి grants ఇవ్వనలేదంటారా? అలాగైతే ఆ కళాశాలలు కూడ త్వరలో స్వాధీనముచేసుకోమని చెబుతున్నాను. అన్నీ తీసుకోగా యింకా నాలుగు కళాశాలలు ఉన్నవి. అవి కూడ వెంటనే తీసుకోమని ప్రభుత్వానికి చెబుతున్నాను. అట్లా కాదు అంటారా, వాటికి కూడ building grants ఇవ్వండి. ఆ విధముగ ఇచ్చినవాటికి అయ్యే deficit అంతా పూర్తి చేయడము మంచిది. ఆంధ్ర రూల్సు ప్రకారము వీటికి అయ్యే ఖర్చులో 2/3 వంతులు మాత్రమే ఇస్తున్నారు. వీటికి ఇచ్చే grants ఇస్తే వీటికి అయ్యే deficit అంతా పూర్తి అవుతుంది. ఆ విధముగ చేస్తే ప్రజలకు కూడ enthusiasm ఉంటుంది. వారిని కూడ ప్రోత్సాహించినట్లవుతుంది. ఈ building grants ఇచ్చే పద్ధతి ఒక నిర్ధారణమైనదిగా ఉండాలని మనవి చేస్తున్నాను. క్రిందటిసారి గవర్నరుగారి ఉపన్యాసములో ఆదిలాబాదు కాలేజీ తీసుకుంటామని చెప్పారే. కాని అది జరగకపోగా, ఈ సారి ఉపన్యాసములోనైనా ఏ ఏ కళాశాలలు తీసుకోబోతారో అది కూడ చెప్పలేదు. అంతే కాకుండా వేతనముల విషయములో కూడ University Grants Commission యొక్క అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్‌గారు Salaries హెచ్చింపువల్ల అయ్యే ఖర్చులో 25% రాష్ట్ర ప్రభుత్వము భరిస్తే, తక్కిన 75% కేంద్ర ప్రభుత్వము భరిస్తుందని చెప్పారు. ఆ విషయమును గురించి మన State Government ఏమి నిర్ణయము చేసిందో తెలియడము లేదు. Hostel buildings విషయములో Central sponsor చేసిన Schemes ఉన్నవి గనుక, ఆ స్కీము ప్రకారము అయినా కొన్ని కేసులు Central Government కు recommend చేస్తే వారివద్దనుంచి కొంత సహాయము దొరికే అవకాశములు ఉన్నవి. కాబట్టి ఈ విషయమును గురించి ప్రభుత్వము ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

తరువాత Minor Irrigation Works విషయములో నేను ఒక్క సంగతి మనవి చేయదలచాను. తెలంగాణాలో శిథిలమైపోయిన కుంటలు, చెరువులు ఎన్నో ఉన్నవి. నూరు ఎకరముల ఆయకట్టుకు లోపల ఉండేవాటి యొక్క మరమ్మతు అంతా రెవిన్యూ డిపార్టుమెంటువారికి ప్రభుత్వము అప్పచెప్పింది. ఇది గూడ గా. పత్యుల కోరిక మీదనే జరిగింది. ఆ విధముగ జరగడము మంచిదే

కాని వీటి ఖర్చుకు గాను Budget allotment చేసేటప్పుడు చాలా తక్కువగ allot చేయడము జరిగింది. ఉదాహరణకు ఒక జిల్లా ఈ allotment 60 వేల రూపాయల వరకే ఇవ్వడము జరిగింది. ఆ జిల్లాలో ఎన్నో చెరువులు, కుంటలు, బాగుచేయవలసివచ్చి నప్పుడు. యింత తక్కువ allotment ఏ విధముగ సరిపో గలదో ప్రభుత్వం ఆలోచించినట్లులేదు. మా మెదక్ జిల్లా విషయము తీసుకోండి ఆ జిల్లాలో సుమారు రెండు, మూడు వేల కుంటలు ఉన్నవి. ఇందులో ఒక వెయ్యి అయినా సామాన్యముగా శిథిలావస్థలోనే ఉన్నవి. ప్రభుత్వము ఇచ్చిన 60 వేల రూపాయల allotment తో ఈ కుంటలు అన్నీ ఏ విధముగ బాగు చేయవచ్చునను కున్నదో అర్థముకావడములేదు. నిజముగచూస్తే ఈ కుంటలు అన్నీ Revenue Department ద్వారాబాగు చేయించాలని చిత్తశుద్ధిగనుక ప్రభుత్వానికిఉంటే ఈ విష యములో Budget allotment మరింత ఎక్కువగ చేసి ఉండేవారేనని నా నమ్మకము కాని అట్లు జరగడము లేదు. Electricity విస్తరణ విషయములో తెలంగాణాలో 138 గ్రామాలకు, ఆంధ్రలో 119 గ్రామాలకు విస్తరణ చేయడము జరిగిందని గవర్నరుగారి ఉపన్యాసములో చెప్పబడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, తెలం గాణాలో విద్యుచ్ఛక్తిని విస్తరణ జరిగిన మాట నిజమే అందుకు నేను ప్రభు త్వాన్ని అభినందిస్తున్నాను. కాని ఒక్క విషయము మాత్రము చెప్పవలసి ఉన్నది. గ్రామాలలో విద్యుచ్ఛక్తి ఇచ్చేది Street lighting వరకే జరిగింది. కాని వ్యవసాయాభివృద్ధి కొరకు వ్యవసాయదార్లకు ఇవ్వలేదు ఆహారోత్పత్తి మరింత పెరగాలంటే ముందు అవసరమైనంత విద్యుచ్ఛక్తి వ్యవసాయదార్లకు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఈ విషయమును గురించి గవర్నరుగారి ఉపన్యాసములో చెప్పబడి లేదు. Agricultural purposes కు గూడ విద్యుచ్ఛక్తిని సప్లయిచేసి వ్యవసాయదార్లు మరింత ఉత్పత్తి చేయుటకు దోహదమిస్తారని ఆశిస్తున్నాను— ఈ విషయములో ఏ మాత్రము జాప్యములేకుండా ప్రభుత్వము శ్రద్ధ వహించ వలసిందిగా కోరుతున్నాను— శాసనములు ఆంధ్రలోనివి, తెలంగాణాలోనివి సమన్వయము చేస్తున్నామని చెప్పారు, tariff rates చూస్తే, చాల వ్యత్యాసము లుంటున్నవి. ఆంధ్రలో ఒక మాదిరి, తెలంగాణాలో మరొక మాదిరి ఉన్నవి. తెలంగాణా గ్రామాలలో tariff rates లో హెచ్చు తగ్గులు కన్పిస్తున్నవి. వీటి నన్నింటిని త్వరలో సమాన స్థాయికి తేవటానికి, దీనికి సంబంధించిన శాసన ములు త్వరలో సమన్వయము చేయుట అవసరము. గవర్నరుగారి ఉపన్యాస ములో Corruption నివారణకు ఏఏ చర్యలు తీసుకుంటున్నది చెప్పబడలేదు. ప్రభుత్వోద్యోగస్థులలో corruption ఎక్కువగ ఉన్నదని అందరు శాసనసభ్యులు అంగీకరించి ఈ సభా వేదిక మీద చెబుతూనే వస్తున్నారు. పెద్ద పెద్ద ఉద్యోగస్థు లలో corruption తక్కువగ లేదన్నా కాని చిన్న చిన్న ఉద్యోగస్థులలో ఎక్కువ పెరిగియున్నదని చాల వరకు తమ అభిప్రాయము వెల్లడించారు. ప్రభుత్వము

ఈ విషయములో ఏలాంటి చర్య తీసుకుంటున్నదో చెప్పవలసి యున్నది. **Corruption checkup** చేయటానికి ప్రభుత్వము అవలంభించి **policy** ఏమిటి అని అడిగితే, కోర్టుకు వెళ్ళితే వివిధరకముల తీర్పులు వస్తున్నవి గనుక, మేము ఏమియు చేయలేకపోతున్నామని ప్రభుత్వము చెబుతున్నది. దీనిని ఎదుర్కొనటానికి ప్రభుత్వం శీఘ్రగతిని ఏదైనా ఒక నివారణోపాయము కనిపెట్టి ఈ **corruption** అనేది లేకుండా రూపు మాపటానికి తగుచర్య తీసుకోవాలని అంటున్నాను. **Small Savings Scheme** విషయమును గురించి మాకు **Administration Report** ను మొన్న మొన్ననే అందజేశారు. ఈ విషయములో ప్రజల సహాకారము లభించడము లేదని చెప్పబడింది. నా అభిప్రాయము ప్రజల సహాకారము లేదని కాదు. ఉద్యోగస్థుల యొక్క ధోరణి, ప్రవర్తన సరిగా ఉంటే, ప్రజల సహాకారము దొరకక ఏమవుతుంది? పంచాయతీ ఎన్నికల సందర్భములో, నేను చొడవరం అనే గ్రామమునకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ ఈ **Small Savings Scheme** ను గురించి విచారించాను. ఆ గ్రామము నా నియోజక వర్గములో ఉన్నది గనుకనే, నేను చెప్పగలుగుతున్నాను. ప్రజలవద్ద నుంచి ఈ స్కీము క్రింద ప్రభుత్వపు తరఫున **appoint** చేయబడిన ఏజంటు డబ్బు వసూలు చేసినట్లును, అది జరిగి ఇప్పటికి రెండు సంవత్సరములు కావచ్చినదని, సర్టిఫికెట్లు మాత్రము యింత వరకు రాలేదని నాతో **complaint** చేశారు. ఆ ఏజంటు డబ్బు వసూలుచేసి **misappropriate** చేసినట్లు నా విచారణవల్ల తెలిసింది. అటు మీదట నేను ఆ ఏజంటును కలుసుకుని వత్తిడి చేయగా, ఆ డబ్బు వాళ్ళకు వాపసు చేశాడు. ఈ విధముగ ప్రభుత్వోద్యోగస్థులు అవినీతి పద్ధతులు జరుపుతూంటే, ప్రజలవద్ద నుంచి సహాకారము ఏ విధముగ లభించగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది? కొన్ని కొన్ని గ్రామాలలో దేశముఖ్‌లు డబ్బు వసూలుచేసి, డబ్బు వారి పేరనే జమకట్టుకున్నట్లు తెలిసింది ఈలాంటి పద్ధతుల నవలంబిస్తూంటే సర్టిఫికెట్లు వారి పేరనే వస్తాయికాని, డబ్బు ఇచ్చిన వారికి ఏ విధముగ లభించగలవు? కనుకనే ప్రజలు అనుమానము పడవలసి వస్తున్నది. ఇలాంటి అవినీతి పద్ధతు లుండుటవల్లనే ప్రజల సహాకారము రావడం దుర్లభముగ నుండి యుండవచ్చు. ఈ స్కీము విషయములో ప్రజలుకూడ భాగ స్వాములుగ నుండదలచి ముందుకు వస్తున్నారు. కాని ప్రభుత్వోద్యోగులు అవలంబించే అవినీతి పద్ధతులవల్ల, ప్రజలు వెనుకంజ వేస్తున్నారనటంలో తప్పేమి లేదు. ఈ స్కీము సక్రమముగ అమలు జరగాలంటే ఒక్కొక్క జిల్లాలో, ఒక్కొక్క తాలూకాలో, కమిటీలను ఏర్పాటు చేసి తద్వారా డబ్బు వసూలుచేయ నారంభిస్తే, ప్రజలు ఉత్సాహవంతులై ఎక్కువగ డబ్బు యిచ్చి సర్టిఫికెట్లు కొనుక్కుంటారని నా ధృఢవిశ్వాసము. ఇంతే కాకుండా దీనికి తగిన ప్రచారము కూడ అవసరము. ప్రచారము ద్వారా ప్రజలకు నచ్చచెప్ప వచ్చు. ప్రభుత్వము ఈలాంటి ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

తరువాత మరొక ముఖ్య విషయము. ఆంధ్రా, తెలంగాణాలలోని Central Land Mortgage Banks ను సమన్వయపరచి, ఒకే పద్ధతితో నడిపిస్తామని ప్రభుత్వము ఎసెంబ్లీలో ఉద్ఘాటించింది. ఈ విషయములో తెలంగాణా ప్రజలు ఒక Memorandum కూడ సమర్పించి యున్నారు. ఈ బ్యాంకు విషయములో అదివరకు వారికి ఉంటున్న concession facilities, సమన్వయ పరచిన పిమ్మట త్రోసివేయకుండా continue చేయాలని విజ్ఞప్తి చేసియున్నారు. రెండు బ్యాంకులను amalgamate చేసిన తరువాత నైనా అయిదు, పది సంవత్సరముల దాకా తెలంగాణా వారికి అదివరకు వచ్చే facilities continue చేయమని మనవి చేస్తున్నాను. ఈ విషయములో ప్రజలు ఇచ్చిన memorandum కు ప్రభుత్వము ఏలాంటి సమాధానము చెప్పలేదు. తెలంగాణా ప్రజలను ఈ విషయయములో నిరుత్సాహ పరచి, ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వము త్వరలో ఈ Banks ను ఒకే స్థాయిలో నడపటానికి వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. రామాచార్యులు : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని గురించి నేను వారిని అభినందిస్తున్నాను. గవర్నరుగారు చాలా మంచివారు. దేశములో ఎక్కడికి వెళ్ళినా, వారు ప్రజలకు మంచి ఉపదేశములు చేస్తుంటారు. చాలా చోట్లలో వారు చక్కని ఉపన్యాసాలు చేసినారు ఉపన్యాసాల ద్వారా ప్రజలకు నీతి బోధచేయడం వారికి ఇప్పుడెంతైనా అవసరము. వారితో బాటు మన మంత్రులు కూడ ఎక్కువగ కృషి చేస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికొరకు ప్రయత్నిస్తున్నారు. ఇక తక్కిన విమర్శనలు ఎట్లా ఉన్నప్పటికినీ, కొన్ని శతాబ్దములకుగాని, కొన్ని దశాబ్దములకైనా ఈ ప్రభుత్వము చేస్తున్న మంచి పనులను చరిత్ర ఉద్ఘాటించగలదు.

కొందరు మంత్రులు లుప్తమైపోయినా మిగిలినవారు ఆ భారం మీద వేసుకొని పని చేయుచున్నారు. ప్లానింగ్ అనేది చాలా గొప్ప శాఖ. కావున దానికిగాను ఒక మంత్రి కావలెననుకొంటిమి, ఫైనాన్స్ అనేది కూడా గొప్ప విషయమే. దానికి కూడా ఒక మంత్రి కావలెననుకొంటిమి. అయితే యీ రెండు శాఖలను ఒకరే ఇప్పుడు నిర్వహిస్తున్నారు. ఇవి అంత చులకనివా? లేక నిర్వహిస్తున్నవారు అంత సమర్థులా అనేది అర్థం కావడం లేదు. మంత్రుల సంఖ్యను తగ్గించినందువల్ల ఖర్చు తక్కువ అవుతుందనడము నిజమే. కాని ప్రజలకు యిందువల్ల కొంత యిబ్బంది కలుగక తప్పదు.

మంత్రులు సంచారములు చేస్తున్నారు. ఆ సమయములలో ప్రజలు అనేక పిటీషన్లు యిస్తున్నారు. ఆ పిటీషన్ల సంగతి ఏమైనది వాటిని గురించి చర్య

తీసుకున్నారా లేదా అనేది బోధపడటం లేదు. మేము కూడా యిక్కడ ఉపన్యాసములు చేస్తున్నాము మా ఉపన్యాసములు ఎప్పుడు అచ్చు అవుతవా అని ఎదురు చూస్తున్నాము. అయితే వాటివల్ల ఏదైనా ఫలితము కల్గినదా అంటే, అదే మాత్రము కనిపించదు. ఇది అరణ్య ఘోషగా పరిణమిస్తుందేమోనని నా భయం. మా జిల్లాలో కొన్ని గ్రామాలకూ మంచి నీటి వసతి యేర్పాటు చేయవలెనని ప్రతి సారి చెప్పుతూనే వున్నాను. ఐనప్పటికి నేటికీ నెరవేరలేదు. అంచనాలు వేస్తూనే వున్నారు. మూడు గ్రామాలకు నీరు సప్లయిచేయటానికి యింత కాలమైనా ఫలితము కలుగలేదు.

మా అనంతపురం జిల్లా క్షామ బాధితమైనది. ఫేమిన్ రోడ్సు అనేక చోట్ల వేసినారు. ఇందువల్ల ప్రభుత్వానికి ఎన్ని కోట్లు ఖర్చు అయినదో ఎవరు లెక్కించ గలరు? కాని అనేక కోట్ల రూపాయాలు నష్టమైవుంటుందని అనుకుంటున్నాను. పై నుండి వచ్చే నీటిని అరికట్టేటటువంటి మైసూరు సీమతో మనము ఎలాంటి సమాధానమును కుదుర్చుకోలేకుండా వున్నాము. మన ముఖ్యమంత్రి గారు మద్రాసుకు గోదావరి, కృష్ణా, జలాలను యిస్తామంటున్నారు. ఉదారంగానే ఉన్నది మైసూరు వారు మనకు వచ్చే నీటిని అరికడితే దానిని గురించి మన మేమీ చేయలేకుండా ఉన్నాము. పూర్వులు ఏర్పాటు చేసిన బుక్క పట్టణము చెర్వు, ముష్టికోవెల చెర్వు, కంబదూరు చెర్వు వంటివి యీ నాడు ఎండిపోవుచున్నవి. ఈ నీటి వనరులను బాగు చేయించవలసినదని గవర్నరుగారికే కాదు, పి. డబ్ల్యు. డి. మంత్రిగారికికూడ అనేక పర్యాయములు నేను వారు సంచారము చేసినప్పుడు అర్జీలు యిప్పించినాము. వాసిని గురించి దర్యాప్తు చేస్తామన్నారుకాని యింత వరకు యేమీ చేసినట్లునాకు కనపడదు. ఈ విషయమై ప్రధాన ఇంజనీరుగారు కూడా మైసూరు వారితో సంప్రతించి వచ్చినట్లున్నది. యేమీ ఫలితము కల్గుటలేదు. పాకిస్తాన్‌తోనైనా మనం వ్యవహారంచేసి యేదైనా సమాధానము కుదుర్చుకోవచ్చును కాని, మైసూరు గవర్నమెంటువారి దగ్గరనుండి బదులు తెప్పించుకోవడం కష్టముగా వున్నది. సమాధానపడి తీర్మానము చేసినవి కూడా సంతకంచేసి మైసూరు అధికారులు పంపడంలేదని విన్నాము. ఈ విధముగా వుంటే కేంద్ర ప్రభుత్వమువారికైనా వ్రాసి. "ఇదేమి అన్యాయం, పైనుండి వచ్చే నీటిని వారు అరికట్టి మన చెరువులకు నీరు రాకుండాచేసి ప్రతి సంవత్సరము క్షామం కలుగ జేయడం ధర్మము కాదు." అని పైనుండి అయినా ఒక మందలింపు వచ్చేటట్లు చేయడమో లేక మన ప్రభుత్వమువారు సమర్థముగా వ్యవహరించి, మైసూరు వారితో యేదో ఒక సమాధానమునకు రావడమో చేయ్యకోవాలి. ఇది చాలా గడ్డు సమస్య. అనంతపుం జిల్లాలో రొద్దం దగ్గర పెన్నకు కాలువ తీసినట్లయితే ముష్టికోవెల చెరువు, నాగసముద్రము చెరువు, న్యామద్దెల, కుంటుమిద్ది మొదలైన చెరువులు

నిండుతాయని ఇంజనీర్లు చెబుతున్నారు. మైసూరు సీమలో ఐదు మైళ్ల పొడవు కాలువతీస్తే కంబదూరు చెరువు నిండుతుందని చాలామంది చెప్పుతున్నారు. పేండ్లుగా యీ విషయములను గురించి ప్రస్తావిస్తున్నాము. కాని ఏమి జరిగినది తెలియటంలేదు. ఇందువల్ల మైసూరు వారికి నష్టంలేదు. మనకు లాభం వున్నది. కాని సమాధానము కుదుర్చుకోవడానికి యిన్ని ఏండ్లు పడుతూవుంటే యిది కడకు అవుతుందో లేదో అనుమానముగా నున్నది. వారి వద్దనుండి సమాధానము రావటంలేదు. దీని మీద ప్రభుత్వానికి శ్రద్ధలేదో లేక వారు చాలా కఠినంగా వున్నారో, మనము కోర్టులో దావా వేయవలసివున్నదో లేక మా అనంతపురం మండలంవారు మైసూరు సీమలో సత్యాగ్రహం చేయటానికి మంత్రులు అనుమతి నియ్యగలరేమో తెలుసుకోలేకుండా వున్నాము

ఎలక్ట్రిసిటీ కావాలని ప్రజలు కోరుతున్నారు. కల్యాణదుర్గం తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో రోజుకు కొన్ని గంటలు విద్యుచ్ఛక్తి ప్రసారం చేస్తారు. ఒక డీసెల్ స్టేషన్ యేర్పాటుచేయాలని యోచిస్తున్నారు. దానికి రెండు లక్షల రూపాయలు ఎస్టిమేటు చేశారు. ఐతే రాయదుర్గం ద్వారా తుంగభద్ర ప్రాజెక్టు నుంచి విద్యుచ్ఛక్తి తీసుకొనివస్తే? దానికి దాదాపు రెండు లేక రెండున్నర లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. దీనివల్ల హెచ్చులాభం వుంటుంది త్రోవలో కొన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ యివ్వవచ్చు. డీసెల్ స్టేషను పెట్టినట్లయితే మళ్ళీ అంతా అంధకారంలో పడిపోయే ప్రమాదము వున్నది. కనుక తుంగభద్ర ప్రాజెక్టు వద్ద తయారయ్యే జలవిద్యుత్తు కల్యాణదుర్గం పట్టణానికి సరఫరాచేసే విషయం ఆలోచింపగోరుతాను. గవర్నరుగారు వచ్చినప్పుడు యిదంతా మనవి చేసుకున్నాను. దగ్గరవుండే గ్రామాలకు విద్యుచ్ఛక్తి కావలెనని మహజరులు ఈయడం జరిగింది. ఈ చిన్న పనులు జరుగుటలో కూడా చాలా జాప్యం అగుచున్నది "మా ప్రభుత్వము వచ్చినది మావూరు దగ్గరకు ఎలక్ట్రిసిటీ వచ్చినది. మాకు కూడా యివ్వండి" అని ప్రజలు కోరుచున్నారు. రాకపోవడంవల్ల వారికి చాలా అశాభంగము కలుగుతున్నది. దీనిలో వుండే కష్టం నాకు తెలుసు. చిన్న చిన్న గ్రామాలకు ఎలక్ట్రిసిటీ తీసుకొనిపోవాలంటే చాలా ఖర్చు అవుతుంది. అయితే నీటి వసతులులేని ప్రాంతములలో ఈ సౌకర్యము కలుగజేయుట భావ్యమని నేను మనవి చేస్తున్నాను.

జాతీయవికాస కేంద్రములు, బ్లాక్స్ అనండి లేక యే పేరుతోనైనా పిలవండి, పూర్వం ఒక చోట ప్రారంభించేసి దానికి కంటిన్యూయస్‌గా చేరువగా వుండే ఫిర్కాలలోగాని తాలూకాలలోగాని యిస్తూవుండేవారు. శ్రీ కాశవెంకట్రావు గారు ఉన్నప్పుడు, ఆ విధానమును నమ్ముకొని మంత్రులవెంట తిరగడం, ఆఫీసర్లను చూడడం వంటి వేమి చేయకుండా తమకు కూడా వరుసగా బ్లాకు వస్తుందని అను

కొన్నవారికి కొంత ఆశాభంగం అయినది. యేదో విమానములో ఎగిరిపోయి నట్లుగా యీ బ్లాకులు యింకొక వైపుకు దూరపు తాలూకాలకు ఎగిరిపోయి నవి. ఇందువల్ల ప్రజలకు చాలా ఆశాభంగం కల్గినది. మా మెంబరు సరిగా చెప్పట లేదేమోనని వారికి అనుమానము కలుగుచున్నది. వెనుకటివలె కంటిన్యూటీని పాటించి చేరువనున్న ప్రాంతములలో మొట్టమొదట బ్లాకులు యేర్పాటుచేయ వలెనని ప్రార్థన చేస్తున్నాను.

చాలామంది నీరా గురించి చెప్పారు నీరాను లేక అది కల్లుగా మార్చి త్రాగుచున్నారని చెప్పారు. కాని దీనివల్ల ప్రజలకు ఏమీ బాధలేదు. ప్రభుత్వానికి వచ్చే లాభము పోదు. నీరా అంగళ్లవల్ల నష్టమేమీలేదు. ప్రజలు త్రాగినా కూడా వాళ్ళ ఆరోగ్యానికి నష్టమేమీలేదు. కాబట్టి దీనిని యింతగా నిరసించడం నాకు సబబుగా కనపడడంలేదు. నీరా లేకపోతే తప్పకుండా యిల్లీసిట్ లిక్కర్ (దొంగ సారాయి) త్రాగుతారు. అందువల్ల ఆరోగ్యం చెడిపోతుంది. నీరా అంగళ్లవల్ల యిల్లీసిట్ డిస్టిలేషన్ కొంత తగ్గుతుందేమోనని అనుకొనుచున్నాను.

ఇప్పుడు illicit liquor ఎక్కువగానే పెరుగుతూఉంది. ప్రతి గ్రామంలోను అక్కడ ఉండేటటువంటి పెద్దలను లోబరచుకొని ఈ illicit liquor ఉత్పత్తిని commission వ్యాపారంగా సాగిస్తున్నారు. గ్రామాలలోని యువకులంతా కూడా పగలంతా నిద్రపోయి రాత్రి పూట ఈ వ్యాపారంచేసి సీసా ఒకటికి 4, 5 రూపాయిలు ప్రకారం సంపాదించు కొంటున్నారు. దీనివల్ల వ్యవసాయం లోకి కూడా పోకుండా ఉన్నారు. ఇటువంటి సందర్భంలో కష్టపడి వ్యవసాయం చేసేటటువంటి రైతులకు కూలీలు దొరక్క నష్టపడుతున్నారు. దీనివల్లనే ధాన్యానికి ధరలు పెరిగి పోతున్నాయి. కాబట్టి ఈవిషయాలన్నీ గమనించి తగినటువంటి చర్య తీసుకొంటారని ఆశిస్తూ గవర్నరుగారు మనరాష్ట్రములో జరిగినటువంటి అభివృద్ధి కార్యాలవిషయమై చేసిన ఉపన్యాసానికి వారిని అభినందిస్తున్నాను.

*శ్రీ కె పున్నయ్య: అధ్యక్షా, సోషలిస్టు సమాజ నిర్మాణమే తమ ఆశయ ముగా ఈ ప్రభుత్వము పదే పదే ప్రకటించడం జరుగతూఉంది అయితే, దానికి అనుగుణముగా గవర్నరుగారి ప్రసంగం ఉన్నదా అని చూస్తే ఎక్కడ కూడా లేదనే చెప్పక తప్పదు. సోషలిస్టు సమాజ నిర్మాణానికి ముఖ్యముగా సంఘంలో కొన్ని వర్గాలు ఉంటాయి. ఆ వర్గాలయొక్క సంక్షేమార్థమై ఎటువంటి కృషి ప్రభుత్వము జరపవలెనో స్పష్టంగా చెప్పలేదు. Labour సంక్షేమం గురించి, ఈ ప్రసంగంలో ఎక్కడా కన్పడడంలేదు అటులనే Scheduled castes, Scheduled tribes యొక్క సంక్షేమం విషయమై ఎక్కడ కూడా ఒక వాక్యము కూడా చెప్పలేదు. అలాగే నిరుద్యోగ సమస్య నిర్మూలన విషయమై,

కౌలుదార్ల రక్షణ విషయమై కూడా ఒక వాక్యమైనా కన్పడక పోవడం నిజంగా శోచనీయమైనటువంటి పరిస్థితి. దీనినిబట్టి మన ప్రభుత్వము ఎంత చిత్త శుద్ధితో ఆ ప్రకటన చేస్తున్నదో స్పష్టంగా అర్థం అవుతున్నది. అందుచేత ప్రభుత్వ కార్యక్రమాలు ప్రసంగంలో చాలా వివరంగా ఉన్నాయని చెప్పినా, అది కేవలం ఏ ప్రభుత్వములో కూడాను చేయవలసినటువంటి కార్యక్రమాల యొక్క వివరణగా కన్పడుతున్నదేగాని ఒక ప్రత్యేక లక్ష్యంతో, ఒక ప్రత్యేక ప్రణాళికతో కూడుకొనినటువంటి పద్ధతులలో కృషి చేస్తున్నామని ఈ ప్రభుత్వము చెప్పేందుకు ఈ ప్రసంగంలో అవకాశం లేదు. నిరుద్యోగ సమస్య ఎంత తీవ్ర రూపము దాల్చుతున్నదో అందరికి తెలిసిన విషయమే ప్రభుత్వంవారు ఒకసారి ప్రతిజిల్లాలో ఉన్నటువంటి Employment Exchanges యొక్క statistics తీసుకొంటె ఎంత తీవ్రరూపంగా ఈ నిరుద్యోగ సమస్య ఉన్నదో ప్రభుత్వము తెలుసుకోగలదు. అయితే Employment Exchanges వల్ల ఒక ప్రత్యేక సౌకర్యం ఉన్నది. ఈ statistics బట్టి ఈనాడు ప్రతి జిల్లాలోను వేలకొలది నిరుద్యోగులు ఉన్నారని స్పష్టంగా తెలియగలదు. ఆ నిరుద్యోగులకు ఉద్యోగములు చూచేటటువంటి బాధ్యత ఎవరిది అంటె ప్రభుత్వముదే వారికి ఉద్యోగ సౌకర్యములు కల్పించేందుకు ప్రభుత్వము ఎంత శ్రద్ధ తీసుకుంటున్నదో కూడా మనకు తెలియకుండా ఉన్నది. అందుచేతనే ఏ జిల్లాలో కూడా ఈ రంగములో progress కన్పడడంలేదు. Educated sections ప్రతి ఒకరు ఆఫీసుల్లో ఉద్యోగాలు కావాలని అంటున్నారు ఆఫీసులలో ఖాళీలు లేవు. ఇక ఇతరత్రా చూపేందుకు ప్రభుత్వము దగ్గర సౌకర్యంలేదు. ఈ విధంగా నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతూ ఉండడం, వాళ్ల యొక్క సమస్య పరిష్కారం కాకపోవడం చాలా శోచనీయమైనటువంటి పరిస్థితి కనుక ప్రభుత్వము దీని యొక్క తీవ్రతను గుర్తించి దానికి అనుగుణమైనటువంటి ఏర్పాట్లు చేయాలి. ముఖ్యంగా మన రాష్ట్రములో పరిశ్రమలు ఎంత కాలమైతే నెలకొల్పబడవో, అంత కాలము వరకు ఈ సమస్య పరిష్కారము కాదని నా అభిప్రాయము. అందుకు కొన్ని ఏర్పాట్లు చేస్తున్నాను. ఈ statistics ఇవన్నీ collect చేస్తున్నాము, మూడవ ప్రణాళికలో వీటిని గురించి పరిష్కారం చేయడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వము చెప్పితే, మరి ఈ 2, 3 సంవత్సరాల వరకు వీరి సమస్య ఏ విధంగా పరిష్కారం చేయబడుతుంది? అయితే, చిన్న చిన్న కుటీర పరిశ్రమలు నెలకొల్పబడుతున్నాయి. ఆ విధంగా వారి యొక్క సమస్య పరిష్కారం చేస్తున్నామని చెప్పవచ్చు. కాని educated unemployment విషయములో వారు చేసినటువంటి ప్రయత్నం చాలా తక్కువ అని చెప్పక తప్పదు. చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏ విధంగా అభివృద్ధి అవుతున్నాయో కూడా మనకు స్పష్టంగా తెలుసును. 2, 3 సంవత్సరములుగా ప్రయత్నంచేస్తూ ఉండగా Industrial Estates అనేటటువంటివి కూడా కుటీర పరిశ్రమలుగా ఉన్నవి. వాటి

యొక్క స్వరూపము ఇంతవరకు కూడా ఒక stability కి రాలేకపోతున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అవుతున్నాకూడా, వాటిని ప్రాథమిక స్థితి లోనే ఉంచడం జరిగింది. ఈ అయిదు సంవత్సరాలలోను, ఈ estates నిర్మాణం అనేకటటు వంటిది ప్రాథమిక స్థితిలోనే ఉన్నదిగాని, అందులో ఎటువంటి కార్యక్రమము నిర్వహించవలసి వస్తుందో ఇంకా దాని సమగ్రమైన స్వరూపము తెలియక పోవడం శోచనీయమైనవిషయం. వానిని ఒకసమగ్రమైన రూపములో పెట్టాలంటె, మూడవ పంచవర్ష ప్రణాళికలో సాధ్యమౌతుందన్నమాట. ఇక ఆహార సమస్య విషయంలో ధరలు విపరీతంగా పెరుగుతున్నవి అనేది అందరికి తెలిసినటువంటిదే. కాని దానికి కారణం గవర్నరుగారు తమ ప్రసంగంలో ఒక మాటలో చెప్పారు. ఉత్పత్తి ఎక్కువగా పెరుగుతూ ఉండినా, మిగులు ధాన్యమంతా ముఖ్యంగా కేరళ రాష్ట్రానికి పోతూ ఉండడంవల్ల, ధరలు పెరుగుదల జరుగుతున్నదని, దానిని అరి కట్టడానికి మన రాష్ట్రాన్ని ఒక ఆహార మండలిగా ఏర్పాటు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నామని చెప్పారు. అది ఒక excuse గా చెప్పుతున్నారా అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వము ఆ విధంగా ఎప్పుడు చేస్తారు, అంత వరకు ప్రజలు ఏమి కావాలి, ఈ లోపల మనం చేయవలసిన కార్యక్రమం ఏమిటి, అనేటటువంటిది ప్రభుత్వము తగు విధంగా ఆలోచించకపోవడం శోచనీయమైన విషయం. కనీసం fair price shops అయినా పెట్టండి. ప్రతి జిల్లాలోను marketing societies అని ఉన్నవి, వాటి ద్వారానైనా తక్కువ ధరలకు ధాన్యము, బియ్యము అమ్మించండి అని చెప్పినా, ప్రభుత్వము శ్రద్ధ తీసుకోక పోవడం శోచనీయం. ఒకవేళ ప్రత్యేకమైనటువంటి ఒక ఆహార మండలి ఈ రాష్ట్రానికి ఏర్పాటు చేయకపోయి నప్పుడు, పరిస్థితి ఏమవుతుంది? ప్రజలు ఈ విధంగానే బాధపడ తూ అనేకమైన ఇక్కట్లకు గురి కావలసిందేనా? ఇది ప్రభు త్వము పట్టించు కొన్నట్లుగా లేకపోవడం విచారకరము, Fair price shops పెట్టండని శ్రీకాకుళం జిల్లా కలెక్టరుతో చెప్పితే, పెట్టకుండా ఉండడం జరుగు తూంది అందుచేత ప్రభుత్వం కలెక్టరుకు తగిన instructions ఇవ్వడం లేదేమోనని తెలుస్తున్నది ఈ విషయంలో ప్రభుత్వధోరణి సమంజసంగాలేదని చెప్పక తప్పదు. అట్లాగె N. E. S. schemes విషయమై బాగా పనులు జరుగుతున్నాయని చెప్పు తున్నారు. పనులు ఖర్చుకు తగినట్లుగా ఉన్నవా అని ఆలోచిస్తే లేవనే నా అభి ప్రాయము. అయితే wastage కూడా చాలాకన్పడుతున్నది. ఇప్పుడు Estimates Committee అనేదాన్ని వ నము ఎటు తిరిగి ఏర్పాటుచేసి ఉన్నాము. కనుక ఈ Estimates Committee వారు ఈ N. E. S. కార్యక్రమాలు ఏ విధంగా జరుగు తున్నాయో అక్కడికి వెళ్ళి చూడవచ్చును. అక్కడ ఏ విధంగా ఖర్చులు జరుగు తున్నాయి, ఏ విధంగా పనులు జరుగుతున్నాయి, ఖర్చులకు తగిన పనులు జరుగు తున్నాయా, అనేవి వారు పరిశీలించవచ్చు. ప్రభుత్వోద్యోగుల వేతనాలు విష

యమై మొదట శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి కమిటీ ఒకటి వేయడము, ఆ తరువాత దానికొరకు ఒక Cabinet ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి ఈవిషయం పరిష్కారంచేశారని చెప్పారు అందులో opposition party కి సంబంధించిన శ్రీ సుందరయ్యగారు కూడా ఉండడం, వారు కూడా ఏకీభవించారు కాబట్టి ఇది దోషరహితంగా ఉన్నదనే ఒక విధానాన్ని తెలియపరచడం జరిగినది. ఇది నిజంగా శోచనీయమైన పరిస్థితి. Oppos tion సభ్యులు ఏకీభవించినా, లేక మరొక group వారు ఏకీభవించి నంత మాత్రాన ఒక report అనేటువంటిది దోష రహితంగా ఉంటుందని అనుకోవడం పొరబాటు, ఎంత మంది ఉండినా, అసలు ఈ report దోషాలతో కూడుకొన్నట్లుగా N. G. Os. అసంతృప్తి తెలియపరుస్తూ ఉంటే, వారి అసంతృప్తి నిర్మూలన కోసం వారి సూచనల ప్రకారంగా ఈ సమస్యను పరిష్కారం చేసేందుకు కృషి చేసిఉంటే బాగుండేది. ఆ విధంగా కృషి చేయవలెనని కోరుతున్నాను. అయితే యిది strategic గా ప్రభుత్వమువారు పరిష్కారము చేశారేమో, తాశీల్దార్సును గజెటెడ్ ఆఫీసర్సుగా చేస్తే యీ సమస్య పరిష్కారం అవుతుందని భావించి చేశారేమో. కాని తాసిల్దార్లు మాత్రం కోరలేదు. గజెటెడ్ చేసినందున ఈ సమస్య పరిష్కారమయినదని భావించుటలేదు. "మా సూచనలు తీసుకుంటే మూడు కోట్ల రూపాయలతో మేము పరిష్కారము చేసుకోగలము; ప్రభుత్వంవారు నాలుగుకోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధపడినా, సమస్య తృప్తికరంగా పరిష్కారం కాలేదు" అని వారు అంటున్నారు. కాబట్టి వారి సూచనలు తీసుకొని పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

హరిజన సమస్య పట్ల ప్రభుత్వము ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. శ్రీ పట్టాభిరామారావుగారు యీ శాఖను నిర్వహిస్తున్నప్పటినుంచి హరిజన సమస్య చక్కగా పరిష్కారం కావడంలేదనే భావం హరిజనులలో ఉన్నది. హరిజన సమస్యపట్ల ప్రభుత్వము సానుభూతి చూపుచు ఈ శాఖను చక్కగా నిర్వహించుటకు తిరిగి శ్రీ సంజీవయ్యగారికి యీ పోర్టుఫోలియోను వప్పగించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ యమ్. మాచరాజు: అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు తెలియజేసుకొంటున్నాను విశాఖపట్టణం జిల్లా గూడెం ఏజన్సీ 180 చదరపు మైళ్లు కలిగి యున్నది. అయితే బ్లాక్సుగా డివైడ్ చేశారు. అవి మల్టి-పర్పస్ బ్లాక్సుగా చేయాలని సూచిస్తున్నాను. అది జమిందారీ ఏరియా, కొత్తగా రిజర్వు తెన్ను ఏర్పాటు చేశారు. దీని ప్రజానీకానికి యిబ్బందిగా యున్నది. వారి యిష్టానుసారము కాకుండ, రైతులతో సంప్రదించి కొంత భాగమును ఆదిమ వాసులకు ఇవ్వాలని కోరుతున్నాను, అక్కడ ఉండే రైతులు పేద

ప్రజలు. వారికి ఏ దినమున కాదినము కూలి యిచ్చే ఏర్పాటు చేయాలి. ప్రస్తుతము ఒక మైలు దూరము లైను వేయడానికి రూ. 25 లు యిస్తారని, వేయిస్తున్నారు. కూలి, రేంజరు యిస్తారని చెబుతున్నారు అది అనర్ధదాయకముగా ఉన్నది ఎప్పటి కూలి అప్పుడు యిచ్చేందుకు ఏర్పాటు చెయాలని మనవి చేస్తున్నాము.

అయిదారు గిరిజన హాస్టల్సు తెరిచారు 20, 30 మంది బోర్డర్సు కూడ ఉన్నారు. వారికి సరైన పద్ధతిలో భోజన వసతులు కల్పించబడుట లేదు వార్డెన్ సంతకము పెట్టితే డబ్బురాదు. స్పెషల్ ఏజన్సీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుంచి ప్యాస్ అయివస్తేగాని డబ్బు దొరకుటలేదు. ముందుగా అడ్వాన్సులు యిచ్చి హాస్టల్సులో వర్కింగ్ డేస్‌లో సరిగా బోర్డర్సుకు భోజన వసతులు కల్పించాలని మనవి చేయుచున్నాను.

ముఠాదారీ విధానము ఉన్నది. అది రద్దయినట్లు కాదు, ఉన్నట్లు కాదు. దానిని మార్పించి మునసబు పరీక్షకు పంపి వారి తాలూకు కుటుంబాలలో పిల్లలకు విద్యగరిపించి ఉద్యోగాలు యిస్తే, టూరింగు ఆఫీసర్సుకు లేబరు వగైరా దొరుకుతుంది. ఇప్పుడు ప్రతివారు వచ్చి కష్టపడుతున్నారు.

చిన్న చిన్న వాటర్ సోర్సెస్ ఆ ఏరియాలో ఉన్నవి. కొంచెము డబ్బుతో (వరద) కట్టలుకట్టి, నీటి సదుపాయము కలుగ జేసి, వ్యవసాయమునకు ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

తాడంగి కాలనైజేషన్ స్కీము కొత్తగా పెట్టారు. షుమారు 200కుటుంబాలను తీసుకువచ్చారు. దానిని సరిగా నడపుట లేదు. మొదట ఇన్‌వెస్టిగేషన్‌లో 3 లక్షలు అని చెప్పారు మళ్లీ ఇన్‌వెస్టిగేట్ చేసి 12 లక్షలు అయితే డామ్ సరిగా అవుతుందన్నారు. ఆ 200 కుటుంబాలు చాల బాధపడుతున్నాయి. త్వరలో అది పూర్తిచేయించి బీద ప్రజల పరిస్థితి బాగుపరచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గూడెం ఏజన్సీలో చిన్న లోయలు ఉన్నవి. కాఫీ బోర్డుకు వ్రాసి కాఫీ ప్లాంటేషన్ ఎక్కువగా చేయించాలని కోరుతున్నాను. రైతులకు అయిదారు ఎకరాల భూమి యిచ్చి, కాఫీ ప్లాంటేషన్ చేయిస్తే మంచి అభివృద్ధికి వస్తుంది

ఏజన్సీ ప్రాంతం విద్యలో వెనకపడి యున్నది. ఉన్న స్కూలు భవనాలకు రిపేర్సు లేవు. పడిపోతున్నాయి. స్కూలు బిల్డింగ్సు ప్రతి సంవత్సరం మూడు నాలుగు చొప్పున శాంక్షన్ చేయించి త్వరలో పూర్తి చేయించాలి. టీచర్సుకు ఇండ్లు కట్టించి ప్రభుత్వము యిప్పించాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ జి. గంగారెడ్డి: అధ్యక్షా మహాశయా ! ఈ గవర్నరుగారి ప్రసంగము అచ్చువేసిన పుస్తకముమీద ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి-అని ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు అని వ్రాయబడి యున్నది. ఈ గవర్నరుగారు తెలుగులో ప్రసంగిస్తారేమోనని ఆశించాను-ఒక పెద్ద భాషావారీ ప్రాంతముగా ఏర్పడిన-యీ రాష్ట్రమునకు గొప్ప పదవిలో ఉన్న వ్యక్తికి ఆంధ్రము వచ్చి తీరాలని-నా ఆశ. పెద్దపెద్ద అధికారులకు తెలుగు రాకపోవడంవల్ల ప్రజల యిబ్బందులు చెప్పుకొనుటకు వీలులేకుండా ఉన్నది. ఉదాహరణకు-ఎద్దిపాడు, చూచేవాడు గుడ్డివాడు అనేవిధముగా యీ లోటు తీరుటలేదు-ఆంధ్రప్రదేశ్ అయిన తరువాత మేము చూస్తున్నాము. నా నియోజక వర్గము పూర్వము మరాట్వాడాలో ఉన్నది. తెలుగు మాట్లాడే వారు ఎక్కువ ఉన్నారని ఆ ప్రాంతమును ఆంధ్రలో కలిపినారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఇప్పటికి మూడు సంవత్సరములు అయినా, అక్కడి రికార్డులు మరాటీలోనే యున్నవి ఇక్కడ ఉన్న రెవిన్యూ అధికారులకు మరాటీరాదు. అక్కడ ఉన్న గ్రామ మునసబులకు తెలుగు రాకుండా ఉన్నది. ఇన్ని దినాలలో తెలుగు నేర్చుకోవాలని, తెలుగులో రికార్డు వ్రాయించాలని ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొనకుండా యథాప్రకారముగా విడిచిపెట్టుటవల్ల భాషావారీ ప్రాంతము యొక్క అర్థము వ్యర్థము అవుతున్నది. అక్కడి పాఠశాలలలో తెలుగు టీచర్సు కొరత ఉన్నది. నేను జిల్లా విద్యాశాఖాధికారి వద్దకు వెళ్లి విచారిస్తే "మాకు తెలుగు కావాలి" అని తెలుగులో ఒక మెమోరాండము పంపమని చెప్పారు. అక్కడ తెలుగు మాట్లాడేవారు ఎక్కువ మంది యున్నారని ఆ ప్రాంతమును ఆంధ్రప్రదేశ్‌లో చేర్చినపుడు, 'మాకు తెలుగు కావాలి' అని-యింకా అర్జీలు పంపడానికి కారణము ఏమిటి? మరాటీ కావాలని దరఖాస్తు పెట్టుకొనడానికి బదులు ఈ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు కావాలి-అని కోరే పరిస్థితి ఉంటే, భాషావారీ ప్రాంతము అయిన ఫలితము లేకుండా ఉన్నది. ఆ ప్రాంతములో నూటికి 75 మంది అయినా తెలుగు టీచర్లు ఉండి తీరాలని నేను ప్రభుత్వానికి సలహా యిస్తున్నాను. శాంతిభద్రతలను రక్షించటానికి పోలీసు గట్టిగా పని చేయటంలేదు. బందిపోటు దొంగతనాలు, ఖూనీలు, ఖతల్‌లు యీ నాడు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఇది వరకు నిజామ్ నవాబ్ జమానాలో బందిపోటు దొంగతనములు, ఖూనీలు జరిగితే, వాటిని విచారించి పరిష్కారం చేసేంతవరకు పోలీసులకు వేతనాలు ఇచ్చేవారు కాదు. అందుచేత పోలీసులు చాలా శ్రద్ధగా పనిచేసేవారు. కాని ఈ రోజున ఎట్లాగైనా తమ జీతం తమకు దొరుకుతుందనే భావంతో, దొంగతనాలను అరికట్టటానికి, ఖూనీలను నివారించటానికి పోలీసులు ఏమాత్రం శ్రద్ధగా పని చేయటంలేదు. ఖూనీలు, ఖతల్‌లు జరిగితే, వాటిని గురించి శ్రద్ధతీసుకోకుండా, సాక్ష్యం లేదని చెప్పి, అశ్రద్ధ చేస్తున్నారు. ఈ నాడు పోలీసులలో లంచగొండితనం ఎక్కువై పోయింది. మన రాష్ట్రంనుండి ఇతరరాష్ట్రాలకు-

బొంబాయి రాష్ట్రానికి బియ్యం దొంగతనంగా పోకూడదని ఒక నిబంధన ఉంది. కాని దొంగతనంగా బొంబాయి రాష్ట్రానికి బియ్యం పోతూనే ఉన్నది. బోర్డర్ ప్రాంతంతలో గాడిదలపైన కూడ బియ్యం బస్తాలు వేసి బొంబాయి రాష్ట్రానికి పంపుతున్నారు. అక్కడి పోలీసులు కూడ చూసి ఊరుకొంటున్నారు. బస్తాకు రెండు రూపాయలు లంచంగా తీసుకొని ఊరుకొంటున్నారు. ఈ విధంగా పోలీసు శాఖలో అవినీతి ఎక్కువై పోయింది. శాంతి భద్రతలను పోలీసు శాఖ సరిగా కాపాడటం లేదు.

ప్రజలనుండి స్మాల్ సేవింగ్స్ రూపంలో డబ్బు వసూలు చేస్తున్నారు. సంవత్సరం క్రిందట డబ్బు వసూలు చేసినదానికి, యీ సంవత్సరం సర్టిఫికేట్ ఇస్తున్నారు. ఈ సంవత్సరంకు వడ్డీ ఎవరు ఇవ్వాలి? దానికి బాధ్యులు ఎవరు? అన్నది ఆలోచించాలి.

ఈ రోజున తహశీల్ ఆఫీసులో సరిగా లెక్కలు వ్రాయబడటం లేదు. ఏ ఆసామి ఎంత పన్ను చెల్లించాడో, ఏ ఆసామి ఎంత పన్ను చెల్లించాలో, ఎవరెవరు ఎంత బకాయిలు ఉన్నారో — ఈ లెక్కలేమీ తహశీల్ ఆఫీసులో లేవు. పాతకాలంలో ఉండే పద్ధతికి, ఇప్పటి పద్ధతికి చాలా తేడా ఉన్నది. ఇదివరకు ఖర్డీఖాతా వ్రాసే పద్ధతి ఉండేది. అది సరైన పద్ధతి. ఇప్పుడు ఆ ఖర్డీలేదు, ఆ ఖాతా లేదు. ఇప్పుడు ఇరసాల్ కూడ వ్రాయటం లేదు. ఆ శాఖకు సంబంధించిన మంత్రిగారు పర్యటన జరిపినపుడు అవన్నీ పరిశీలించాలి మంత్రులు పర్యటన చేసేటప్పుడు అక్కడ తెయిఖాద్ చేసినట్లయితే బాగుంటుంది. ఇదివరకు, పాతకాలంలో పావుటీబుక్స్ ఉండేవి. పావుటీపైన ఖర్డీపాణీ వేసే పద్ధతి ఉండేది. ఖర్డిపైనపావు టీపాణీవేసే పద్ధతి ఉండేది. తహశీల్దార్ గాని, డిప్యూటీ కలెక్టర్ గాని ఏ పల్లెకైనా వెడితే, దానిపైన జాంచ్ అవుతూ ఉండేది. ఇప్పుడు పాణీ ఉన్నది. కాని దానికి కాపీ లేదు. ఇప్పుడు ఇరసాల్ ఉన్నది. కాని దానికి కాపీ లేదు ఈ రోజున తహశీల్ ఆఫీసులో లెక్కలనేవి లేవు. చిన్న కూరగాయలమ్మే షావుకారి దగ్గరకూడ లెక్కలుంటాయి వంకాయలు అమ్మితే ఎంత డబ్బు వస్తుంది? ఆకుకూరలమ్మితే ఎంత డబ్బువస్తుంది?-మొదలైన లెక్కలన్నీ ఉంటాయి. కాని తహశీల్ ఆఫీసులో లెక్కలుండవు. తహశీల్ ఆఫీసులో ఉద్యోగులసంఖ్యా పెరిగిపోతున్నది. ఇంతజామ్ ఎంతో నీచంగా ఉంది. వాళ్లల్లో క్రమశిక్షణ లేకుండా ఉంది. ఈ రోజున డెవలప్‌మెంట్ బ్లాకులలో ఏమి పని జరుగుతోందో కనబడటంలేదు. ఏవో టార్గెట్స్ నిర్ణయించినామని, ఆ పనులు చేసినామని డెవలప్‌మెంట్ కమిటీలలో చెబుతారు. ఫలానా పని చేశామని స్పష్టంగా చెబితే బాగుంటుంది. "రైతులకు ఎరువు లివ్వటానికి ఇంత డబ్బు ఇచ్చారు; ఇన్ని ఎరువు లిచ్చారు; ఇన్ని కూరగాయల చెట్లు వేశాము; ఇంత డబ్బు యీ విధంగా ఖర్చుచేయబడుతోంది" అని, వివరంగా

స్పష్టంగా చెబితే బాగుంటుంది. "ఏ ఆసామికి ఎంత డబ్బు ఇవ్వబడింది? ఏ సర్వే నెంబరు భూమిలో ఎంత పని జరిగింది?" మొదలైన వివరాలు బి. డి. ఒ. గారు సభ్యులకు చెప్పే పద్ధతి ఇప్పుడు కనుపించటంలేదు. "మేము చేసిన పనులన్నీ మీకు తెలియటానికి మా దగ్గర కాగితము లేవు; మాకు కాగితం సప్లయిలేదు; కావాలంటే మీరేపోయి, వి. యల్. డబ్ల్యు. లను అడగండి; వారు చెబుతారు" అని అంటున్నారు. వి. యల్. డబ్ల్యు. లను అడిగితే "మా ముస్తఖీల్ మీదనే రిజిష్టర్స్ పెట్టినారు; అవన్నీ మా దగ్గర పెట్టుకొని తిరుగుతామా? మీరు వస్తారని మేము కల గన్నామా?, మాదగ్గర అట్టే పెట్టుకొంటే ఎవరైనా వాటిని కాల్చి వేస్తే, మా దగ్గర రికార్డు ఎక్కడ ఉంటుంది? అందుచేత వాటిని భద్రపరచాము." అని చెబుతున్నారు. తిరుపతి వెంకటేశ్వర మూర్తిని దర్శించుకొని, శుభకళ్యాణం చేయించుకొని వచ్చినట్లుగా మేము బ్లాక్ మీటింగ్‌లకుపోయి బ్లాక్‌లలో ఏమి జరుగుతోందో తెలుసుకోలేకుండా ఇంటికి తిరిగి వస్తున్నాము. ఈ పద్ధతిగా మీటింగ్‌లు జరుగుతున్నాయి. కావాలంటే మా సిట్టింగ్ ఫీజు అయినా ఇస్తాము; కాగితాలు కొని మాకు ఆ వివరాలన్నీ ఇవ్వండని కోరాము. గవర్నమెంట్ నుండి దొరికే డబ్బు యీ బ్లాకులలో సక్రమైన పద్ధతిలో ఖర్చు పెట్టడము లేదు.

ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోయాయని అందరూ చెబున్నారు. ఈ ధరలకు ఎవరు దొర అని అడుగుతున్నాను. ఈనాడు రైతులు ఎంతో కష్టపడి, రాత్రింబగళ్ళు పనిచేసి పంటపండిస్తే, ఆ పంటకు ఎంత ధర ఉండాలనేది మనం నిర్ణయిస్తే ఎట్లా? రైతులకు తెలివితేటలులేవు. తాము పండించే ధాన్యానికి ఎంత ఖర్చులు అయ్యాయో, రైతులకు తెలియదు. రైతు బిడ్డలు చదువు కోటానికి శక్తి ఉండదు. ఈనాడు వారు పండించిన ధాన్యమునకు ఉన్న ధర చాలదు. ఇంకా ఎక్కువ ధర ఉండాలనేది నా అభిప్రాయము. ధాన్యం ధరలు పెరగాలి; అని నేను అనుకొంటున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి ధరలు పదింతలు పెరిగినా రైతుకు లాభం ఉండదని నేను చెబుతున్నాను. తమ నూలుకు ఎంతధర ఉండాలో పద్మశాలీలు చెబుతున్నారు. తమ చెప్పులకు ఎంత ధర ఉండాలో మాదిగవాళ్లు చెబుతున్నారు. గొల్లవాడు తన గొర్రెపిల్ల ధర చెబుతున్నాడు. కాని తాను పండించిన ధాన్యం ధరను రైతు చెప్పలేకుండా ఉన్నాడు. రైతు తన ధాన్యం బజారుకు తీసుకువస్తే, వ్యాపారస్తుడు (కోమటి) ఇంత ధర ఇస్తానని చెబుతాడు. వరి అంటే ఎట్లా ఉంటుందో, వ్యవసాయం అంటే ఏమిటో, తెలియనివారు ధాన్యంధర నిర్ణయిస్తున్నారు. తన ధాన్యం ధర రైతే నిర్ణయించుకోవాలి. ఈ రోజున తమ జీతాలు పెంచమని యన్. జి. ఒ. లు కోరుతున్నారు. వారికి ఎక్కువ జీతాలు ఇవ్వమంటున్నాము. వారికి అలవెన్సులు ఎక్కువ ఇవ్వమంటున్నాము. ఒకవైపున యన్. జి. ఒ. ల జీతాలు పెంచమని చెబుతూ, మరొకవైపున రైతులు పండించే ధాన్యం ధరలు

తగ్గాలని చెప్పటం సరైనదికాదు. ఈనాడు అందరికి సౌఖ్యంగా ఉన్నదిగాని, కాయకష్టంచేసి ధాన్యం పండించే రైతుకు సౌఖ్యంలేదు. అందుచేత రైతువం డించే ధాన్యంధరలు ఏమాత్రం ఎక్కువగా కూడ లేవని నేను గట్టిగా చెబు తున్నాను. విద్యకు సంబంధించి క్రొత్తగా High Schools ను, Primary Schools ఏర్పాటు చేసినారు. కొన్ని స్కూళ్ళకు డబ్బు చెల్లించి ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకున్నారు. నర్సాపురంలో హైస్కూలును గవర్నమెంటు స్వాధీనం చేసు కున్నది. కాని యింత వరకు అక్కడ టీచర్లు లేరు. అక్కడ Matric పరీక్షకు వెళ్ళవలసినవారు ఉన్నారు. ఏనాడు అయితే School start అయిందో ఆనాటి నుంచి ఉపాధ్యాయులు ఉండి తీరవలసింది లేక పోయినట్లయితే పిల్లల భవిష్యత్తుకు నష్టం వస్తుంది. కనుక ఎక్కడెక్కడ టీచర్లు అవసరం ఉన్నారో అక్కడల్లా అతి శీఘ్రంగా రెండు మూడు రోజులలోనే నియమించాలని చెబుతూ యింతటితో విరమిస్తున్నాను.

**श्री रंगनाथ बोलनवार (आदिलाबाद)** :—अध्यक्ष जी। मैं ने इस अड्रेस को सुना और इसको देखा भी है। साथ ही साथ मैं ने इसपर काफ़ी Interest से सोचा भी है। इस अड्रेस में गवरनर साहब ने कुछ Problems के बारे में बतलाया है। और साथ ही साथ यह भी बताया है कि गवरनमेंट के Achievement और Successes क्या-क्या हैं। जहाँ तक मेरा खयाल है और इस अड्रेस को देखने के बाद मैं जिस नतीजे पर पहुंचा हूं वह यह है कि आंध्रा प्रदेश गवर्नमेंट ने ऐसा कोई खास एचीवमेंट तो नहीं किया है। Food Problem को लीजिये। Industries को लीजिये। Planning को लीजिये। देखिये कि इनमें कहां तक सकसेस हुआ है। यह बतलाया जाता है कि आज गवर्नमेंट ने Food और Agriculture के संबंध में बहुत तरक्की की है। मैं भी इसको मानता हूं। यह वाकेआ है कि फ़स्ट फ़ाइव इयर प्लेन और सेकन्ड फ़ाइव इयर प्लेन की वजह से १९५७ और १९५८ में Food grains की पैदावार में काफी इजाफ़ा हुआ है। और इस लेहाज से यह भी सही है कि आंध्रा प्रदेश अनाज की पैदावार के ताल्लुक से एक Surplus state है। लेकिन यह बात मेरी समझ में नहीं आती कि इसके बावजूद अनाज की कीमतें क्यों बढ़ती जा रही हैं। इस बयान में कहां तक सचाई है कि केरला को अनाज भिजवाने की वजह से यहां कीमतें बढ़गई हैं। मैं कह

सकता हूं कि अनाज की कीमतें में इजाफा की वजह केरला को अनाज भिजवाना है यह कहना बिलकुल बेबुनयाद है और यह बिलकुल गलत है। अच्छा होता अगर यहां साथ ही साथ एक स्टेटमेंट भी रखा जाता कि हमारे पास से केरला स्टेट को कितना अनाज भिजवाया गया है और हमारे पास कितना है। अनाज की कीमतों में इजाफे की वजह केरला स्टेट को अनाज भिजवाना नहीं है। बल्कि इसके पीछे बहुत सी वजूहात हैं। हम देखते हैं कि पैदावार काफ़ी अच्छी होती है। लेकिन सीजन या हंगाम के मौके पर जो पैसे वाले मालदार और लेंड लार्ड हैं और जिनको गवर्नमेंट से लोन मिलता है वह पीजेंट्स से अनाज खरीद लेते हैं क्योंकि वह Financially कमजोर होते हैं। यह मालदार लोग इस तरह से माल खरीदलेकर उसको अपने पास स्टाक करलेते हैं। और जिस वक्त बजार में अनाज की कीमतें चढ जाती हैं और जब कि मारकेट में माल नहीं रहता वह अपना माल मनमानी कीमतों पर फ़रोख्त करते हैं। और लोगों को मजबूरन उन कीमतों पर माल खरीदना पडता है। इसको रोकने के लिये गवर्नमेंट के पास एक किलयर पालिसी और उसूल रहना चाहिये कि एक मुकररा फ़िक्स रेट से बढकर कोओ साहूकार या व्यापारी माल न बेचे। अगर इस तरह की पाबन्दी रहे तो जनता की मुशकेलात बहुत हद तक कम होसकती हैं।

यहां यह भी कहा जासकता है कि सदरन जोन में एग्रिमेंट होने की वजह से जहां deficit है वहां अनाज भिजवाना लाजिमी है इस नुक्ते नजर से हम केरला में माल भिजवाते रहे। लेकिन मैं साथ ही साथ यह आप से पूछता हूं कि आपकी स्टेट से कितना अनाज बम्बओ स्टेट को गया है। मैं आदिलाबाद जैसे बारडर एरिया में रहने की वजह से जानता हूं कि यहां से रोजाना कओ टन कओ लारी भरकर अनाज बम्बओ स्टेट को चला जाता है। हमारे मेमोरेंडम की बिना पर आफीसर्स ने कुछ लोगों को पकडा भी। लेकिन उनपर कोओ केस नहीं चलाया गया। और जो थोड़े बहुत केसेस चलाये गये उनके फाइल्स भी गिरदावर और तहसील

वगेरा से गायेब होजाते हैं। असल वजूहात तो यह हैं। मैं इस सिलसिले में कलेक्टर साहब से मिला भी था लेकिन वह भी इसपर ध्यान नहीं देतें। नतीजा यह होरहा है कि प्राइसेस बढ रही हैं। और महेज लेंड लार्ड्स और बड़े बड़े लोगों की वजह से यह हालत पैदा हो रही है।

इसके बाद जब हम Industries और Development को देखते हैं तो मालूम होता है कि Economic condition बेहतर हो रहा है और हमारे National Incom में इजाफ़ा हो रहा है। बताया जाता है कि हमारे नेशनल इनकम में १९% इजाफा हुआ है। लेकिन हम देखते हैं कि इसके बावजूद यहां अनइंप्लाइमेंट का मसला बहुत जोरों पर है। और कई लोग बेरोजगार है। इंप्लाइ-मेंट एक्सचेंज में ५० हजार लोगों के नाम रेजिस्टर होते हैं तो उनमें से केवल ५ हजार लोगों को नौकरी मिलसकी है। नाम रेजिस्टर कराने वालों के अलावा भी और कई लोग बेरोजगार पड़े हुए हैं। इस सिलसिले में आप दूसरे स्टेट्स को उनके एनुवल लेबर के लेहाज से देखिये। एक तरफ तो बताया जाता है कि हमारे नेशनल इनकममें १९ फीसद इजाफा हुआ है। लेकिन अगर हम दूसरे स्टेट्स बेहार देहली बंबई वेस्ट बेंगाल के मुकाबेले में भी देखें तो मालूम होता है कि हमारा एनुवल इनकम कम है। हमें इसपर भी गौर करना है। क्योंकि इंकम और प्राइसेस एक दूसरे से जुते हुए हैं। इसी लिये हमारे लेबरर्स और एन. जी. ओज. में प्राइसेस बढने की वजह से एक बेचैनी की फिजा पैदा होगई है। और जैसा कि मैंने कहा है यह ज्यादातर मफाद-परस्ट लोगों की पैदा की हुई है। इस लिये मैं आपके द्वारा मंत्रीवर्ग से यह अपील करता हूं कि वह प्राइसेस फिक्स करने के सिलसिल में कोई मजबूत पालिसी बनाये। गवर्नमेंट के सामने जो चीप ग्रेन शाप्स का Proposal है, उसके बारे में मैं यह कहूंगा कि यह शाप्स केवल यहीं नहीं बल्कि तमाम अधिक पापुलेशन के टाउंस सिटीज और गिरदावर-हलकों में भी जगह जगह खोलना चाहिये।

इसके बाद मैं Forests के बारे में कुछ कहूंगा जो हमारे नेशनल वेल्थ में बहुत महत्व रखता है। खासकर हमारा आदिलाबाद जिला फारेस्ट्स के सिलसिले में बहुत Rich है। इस जिले में ३०% एरिया पर फारेस्ट्स है। लेकिन वहां फारेस्ट कंट्रक्टर्स, पार्टी इन पावर से संबंधित है और उनकी हालत देखकर अचंभा होता है। वहां कुनटाला एक जागीरी इलाका है जो पोलिस एक्शन से पहले एक जागीर था। उसका कामपेनजेशन भी दिये है। मगर कुछ लोग उस बारेमें गलत सलत बावर करवाकर वहां जो ४ हजार एकर फारेस्ट है कानून निकलने से पहले ही उसको एक प्राइवेट फारेस्ट बतलाकर उसके संबंध में गवर्नमेंट से परमीशन लेलिये है। इसी इलाके के नजदीक उटनूर का फारेस्ट एरिया भी बहुत रिच है। सिरसिल्ला गरजम बोथ बुगारम बोरगांव यह सब कुनटाला के नजदीक हैं। लेकिन कुनटाला जागीरी इलाका होने की वजह से कुछ बडे बडे लोगों ने अपने असर से गवर्नमेंट से परमीशन लेलिये है। उटनूर और बोथ का फारेस्ट जो कुनटाला से मिला हुआ है उन दोनों को देखने से मालूम होता है कि वह दोनों इलाके वैसे ही हैं। इस फारेस्ट में से कनट्रेक्टर्स गलत तरीके पर लकडी काट लिये हैं। जिसका अन्दाजा गवर्नमेंट के हिसाब से दो लाख रुपये लगाया गया है। उसकी असल कीमत तो १० लाख रुपये होती है। उटनूर में भी काफ़ी फारेस्ट एरिया है। जिसके सिलसिले में मैं टाइम न होने की वजह से डिटेल नहीं दे सकता। लेकिन यह कहूंगा कि वहां नेशनल वेल्थ को इस तरह बरबाद किया जारहा है। इसपर तवज्जोह कीजानी चाहिये।

इसके बाद मैं Linguistic minorities के संबंध में कुछ कहूंगा। आदिलाबाद जिले में उर्दू और मराठी बोलने वाले काफी लोग हैं। मुझे अफसोस है कि इस एड्रस में लिंगविस्टिक माइनारिटीज के बारे में हुकूमत की पालिसी पर कोई रोशनी नहीं डाली गयी है। आप जानते हैं कि उस जिले में मराठी बोलने वालों की तादाद १० लाख है और उर्दू बोलने वालों की तादाद भी बहुत ज्यादा है। लेकिन यह नहीं बतलाया गया है कि उनके

एजुकेशन के बारे में हुकूमत की क्या पालिसी है। आदिलाबाद जिले में ७५० या ८०० टीचर्स हैं। उनमें से तेलगु टीचर्स ५४३ हैं और मराठी और उर्दू टीचर्स केवल २५० ही हैं। जैसा कि मैंने बताया है वहां का ज्यादा पापुलेशन उर्दू और मराठी जानने वाला है। लेकिन इसके बावजूद वहां यह अमल हो रहा है। वहां डिस्ट्रिक्ट लेवल पर ट्रेनिंग सेन्टर कायम हुआ है लेकिन उसमें तेलगु-सेकशन ही है। जहां आप तेलगु सेक्शन कायम किये हैं क्या आप वहां उर्दू और मराठी सेकशन कायम नहीं करसकते? वहां मराठी और उर्दू बोलने वाले लोग इस मसले पर प्रेस करने के बावजूद आप उनको क्यों नजर-अन्दाज कर रहे हैं। मैं गवर्नमेंट को यह बतलादेना चाहता हूं कि जैसा कि अब मैसूर और बंबई का बार्डर डिसप्यूट होरहा है कहीं यहां भी वैसी बात न पैदा हो। इस नुकते-नजर से इसपर सोचा जाये तो ठीक होगा।

इसके बाद मेडीकल और हेल्थ का मसला है। मुझे इस बात पर बहुत अफसोस होता है खास तौर पर जब कि हमारे चीफ मिनिस्टर साहब ही इस Port folio के ज़िम्मेदार हैं। आदिलाबाद में एक नहीं बल्कि ६-७ मिनिस्टर एक ही दिन में तशरीफ़ लाते हैं। मिनिस्टर्स ही नहीं बल्कि गवर्नर साहब भी वहां आये थे। और उन्हों ने खुद वहां के दवाखाने की हालत को देखा था। वहां एलेक्ट्रीसिटी, कलब को दीजाती है, डाक बंगले को दी जाती है लेकिन दवाखाने को नहीं दी जाती। हालांकि उसके लिये पब्लिक ने ४० हजार रुपया ३ साल पहले दिया है जिस से यह प्लेंट लाया गया। इस से डाक बंगले और कलब को लाइट देते हैं दूसरे सिटीज को देते हैं। लेकिन इस दवाखाने को नहीं देते। यह बात मानी हुई है कि आदिलाबाद एक बेकवर्ड जिला है जहां टी. बी. के मरीज बहुत ज्यादा है। वहां बीमारों में से २५-३० फ़ीसद टी. बी. ही के मरीज हैं। वह बहुत बेकवर्ड होने की वजह से हैदराबाद आकर अपना इलाज भी नहीं करवा सकते। उनके लिये तो मामूली तरीके से शादी करलेना आसान है लेकिन इलाज करवाना मुश्किल है। लोगों में यह विचार पैदा हो रहा है कि जो प्लेंट

उनही के पैसे से खरीदा गया है वह उन ही के फ़ायदे के लिये दवाखाने को न देना बहुत बुरी बात है जब कि दवाखाने में एक्सरे वग़ैरा के लिये लाइट की बहुत जरूरत है। मैं हुकूमत से कहूंगा कि इन बातों पर जल्द ध्यान दे।

శ్రీ వి. శ్రీరామమూర్తి : అధ్యక్షా ! గవర్నరుగారి ప్రసంగములలో ప్రశంసించ వలసింది, అభినందించ వలసినది ఏమియు లేదు. ఈనాడు దేశంలోని పరిస్థితి చూస్తేనే నీవిధంగా ఎందుకు చెబుతున్నానో తెలుస్తుంది. ఒక ప్రక్కన ధరలు పెరిగిపోతున్నవి. అవినీతి పెరిగింది. లంచగొండి తనం పెరిగింది. నిరుద్యోగం ప్రబలింది. అదేవిధముగా ఉద్యోగులలో అసంతృప్తి పెరిగింది. ఈ పరిస్థితిని దేశంలోని ప్రతి ప్రాంతములోను చూస్తూ మనం— యీ విషయాలేవీ కనీసం పేర్కొనని గవర్నరుగారి ప్రసంగాన్ని ప్రశంసించడానికి ఏ విధంగానూ ఆస్కారముండదని వేరుగా చెప్పవలసిన అవసరము లేదు. ఈ విషయములలో దేనినీ గవర్నరుగారు తమ వుపన్యాసములో పేర్కొనలేదు. అందుకు ఒక వుదాహరణను పేర్కొంటాను. Local bodies లోని వుద్యోగుల జీతభత్యాలకు సంబంధించి Pay Committee లోని అంశాలను గురించిన వివరాలు సూచన ప్రాయంగానైనా మాకు అందజేయలేదు. ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనిని గురించి హెచ్చు మాటలు చెప్పవలసిన అవసరం లేదు. దీనిని గురించి ప్రభుత్వం తొందరలో తగు చర్యలు తీసుకొన వలయునని నేను కోరుతున్నాను.

ఇంకొక ముఖ్యమైన సమస్యను గురించి ప్రస్తావిస్తాను. అది నిరుద్యోగ సమస్య. నిరుద్యోగం ఒక మహామ్మారి వంటిది. దాని పరిష్కారమునకు కేంద్రమునుండి, అన్నిరాష్ట్ర ప్రభుత్వాలూ, తీవ్రంగా కృషి చేస్తున్న విషయం అందరికి తెలిసినదే. కాని యిందులో ఎంత వరకు సఫలీకృత మయ్యాయి? ఎంత వరకు ఈ సమస్యను పరిష్కరించ గలిగామనే విషయాన్ని ప్రభుత్వం శాసన సభకు తెలియజేసినట్లయితే బాగుండేది. ఆ విధానాన్ని ఏర్పరచుకోవడం మంచిదని తెలుపుతున్నాను. ఒక వేళ దీనికి సంబంధించిన అంకెలు చెప్పలేక పోవచ్చును. ఎందుకంటే కేంద్రకార్మికశాఖ ఒక కరపత్రమును ప్రకటిస్తూ "దీనికిసంబంధించిన సమాచారం మాకు అందుబాటులో లేదు" అన్నారు. స్థూలంగా చూసినట్లయితే ఈ పరిస్థితి దేశంలో చాలా తీవ్ర రూపం దాల్చినదని తమకు మనవి జేయుచున్నాను.

తరువాత మనకు Economy Committee వుంది. ఈ Economy Committee తన కార్యక్రమాన్ని ఎంత వరకు నిర్వర్తించింది? ఎంత వరకు సాధించింది! అనే విషయాన్ని గవర్నరుగారు తమ ప్రసంగములో పేర్కొన లేదు.

దీనిని గురించి పత్రికలలో అనేక దఫాలు విడివిడిగా రిపోర్టులు వస్తున్నవి. కాని దీనిని గురించిన ప్రసక్తే లేదు. ఇది సరియైన విధానం కాదని మనవి చేస్తున్నాను.

ఎంత మంద సుమాస్తాలను తగ్గిస్తే ఎంత డబ్బు మిగిలిందనేది మాత్రమే ప్రధానం కాదు. ముఖ్యమైన ప్రాజెక్టులు **Major irrigation and power projects, building works** మున్నగు వాటిలో నూటికి 10 వంతుల వరకు saving ఉండేందుకు ప్రభుత్వము తప్పకుండా ప్రయత్నించాలని యీ మధ్యన శ్రీ నెహ్రూగారు సూచించినట్లుగా పత్రికలలో వార్తలు వచ్చినవి. దీనిని బట్టి యిటువంటి పనులలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటో మనప్రభుత్వం తెలియ జేస్తే బాగుంటుంది **Major projects** లో జరుగుతున్న దుబారావ్యయము నరికట్టడానికి సక్రమమైన వినియోగం ఉండడానికి తగు కృషి చేసేందుకు ప్రభుత్వంవారు ఒక కమిటీని ఏర్పాటు చేయడం మంచిదని నేను సూచిస్తున్నాను.

ఇక ఆహార సమస్య ఉంది. దీనిని గురించి మన ప్రభుత్వం సరైన విధానాన్ననుసరించలేదని మాత్రం మనవిచేస్తున్నాను. ఈ సమస్యను జాగ్రత్తగా deal చేయకపోతే ఎటువంటి పరిస్థితు లేర్పడతాయోనని serious గా తీసుకోకపోయి అయినా ఉండాలి లేకపోతే ప్రభుత్వానికి సరైన విధానమైనా లేకపోయి ఉండాలి. "ఆంధ్రరాష్ట్రమునకు ఒక ప్రత్యేక ఆహారమండలం ఏర్పడుతుంద"ని తమకు గాఢముగా నమ్మకమున్నట్లు 22-6-59 వ శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకటించారు. ఈ ప్రయత్నములో ఏ మాత్రం కూడ సఫలీకృతం కాలేకపోతున్నామని మొన్న గవర్నరుగారి ఉపన్యాసంలో ఉన్నది అయితే శ్రీసంజీవరెడ్డిగారు ఏ ఆధారాన్ని పురస్కరించుకొని యిటువంటి ఆశను ప్రజలకు కల్పించారో మాకు తెలియదు. కాని గవర్నరుగారి ప్రసంగంలో తద్భిన్నమైన పరిస్థితి కనబడుతోంది. దీనిని గురించి ఒక corporation ఏర్పాటు చేయడం అవసరమని, ఏర్పాటుచేసి ధాన్యా సేకరణ వగైరా కార్యక్రమము తీసుకుంటామని శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకటించారు. మరి దీనిని గురించి గవర్నరుగారి ఉపన్యాసంలో ఏమీ లేకపోవ డానికి కారణం ఏమిటి ? అసలు ఇటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా ? ఉంటే ఎంత వరకు ముందుకు వెళ్ళినామో చెప్పగలరా ? దీనికి సంబంధించిన వివరాలన్నీ శాసనసభ ముందు పెడితే మంచిదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి సరైన విధానం లేదని మనవి చేస్తూ, నేను యీ క్రింది వివరాలను అంద జేస్తున్నాను. జూన్ నెల 29 ప్రాంతంలో వ్యవసాయశాఖ మంత్రిగారు" ఒక వారం రోజులలో ధరవరలు పెరగడానికి అవకాశాలు లేకుండా సరైన నిర్ణయాలు తీసుకోబోతున్నాము, యీ విధంగా జరుగుతుందని నమ్మకమున్నది" అని బెజవాడలో ప్రకటించారు. కాని, చాల కాలం గడచిపోయింది. కాని, ఇంతవరకు ఏ విధమైన నిర్ణయం జరిగినట్లు కనబడదు. ఆ మంత్రిగారే ఒక సంద

ర్భంలో మాట్లాడుతూ "జులై, ఆగస్టు మాసాలలో ధరల సమస్య చాల తీవ్ర రూపం ధరిస్తుందని భయపడుతున్నట్లు ప్రకటన చేశారు. ఈ సమస్య నిజంగానే, దేశంలో అతిక్లిష్టమైన పరిస్థితిని కలుగచేసింది. దీనిని గురించి ప్రభుత్వం తీసుకున్న సమర్థనీయమైన చర్య లేమిటో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని కోరు తున్నాను. ఈ పరిస్థితిని ప్రభుత్వం ఎంతవరకు గమనించిందో నాకు తెలియదు. కరువురాకుండా ఉండాలని శ్రీ సంజీవరెడ్డిగారి కోరిక. నాకు కూడా అదే ఆశ, కోరిక ఉన్నది కాని, సరైన చర్యలు ముందుగా తీసుకోవడం మంచిది కాబట్టి అసలు ఉన్న పరిస్థితిని తెలియచేస్తున్నాను. మా ప్రాంతమైన విశాఖపట్టణం జిల్లాలలో విజయనగరం, శృంగవరపుకోట తాలూకాలలో (3 శేర్లు) కుంచెడు జొన్నల ధర 1 రూపాయి వరకు ఉన్నది. గంటెలుకూడ అదే రేటులో ఉన్నాయి. బియ్యం బస్తా 60 రూపాయల వరకు పెరిగింది. అయినా, సరిగా అందుబాటులో లేవు. అనేక గ్రామాలలో బియ్యం, జొన్న, గంటెలు, చోళ్లు వగైరాలు లేవు. ప్రజలు చాల బాధ పడుతున్నారు. కాబట్టి ఆ ప్రాంతంలో ప్రతి చోట కూడ fair price shops ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదని నేను మనవి చేస్తున్నాను. ఒక పత్రిక కేంద్రం 1½ లక్షల టన్నులు procure చేసిందని, ఇతర రాష్ట్రాలకు వెడుతున్నాయని చెబుతూ రెండో పత్రిక 'మేము కూడ ఉపతా భక్తితో సంపాదిస్తున్నామని చెబితే ప్రయోజనం లేదు ఈ పెరుగుతున్న ధరలను అరికట్టడానికి ప్రభుత్వానికి తగు విధానం లేక ఊరుకుంటే, ఏమీ లాభం లేదని తిరిగి మనవి చేస్తున్నాను. మంత్రులు అనేక దఫాలు చేస్తున్న ప్రకటనలను బట్టి corruptionకు సంబంధించి కొన్ని వివరాలు తెలియజేస్తాను. ఇప్పుడు ప్రభుత్వంపై నిందారోపణ చేసే ఉద్దేశం నాకులేదు. ఈ మధ్య ఒరిస్సా రాష్ట్రంలోని Suppl es Minister గారు అధికారులను తీసుకొని iron and steel dealers దగ్గరకు పోయి కొంత stock ను seize చేసి, దొంగ వ్యాపారాన్నరికట్టడానికి ప్రయత్నం చేసినట్లు ఒక ప్రకటన వచ్చింది. అయితే, మన రాష్ట్రంలోని మంత్రులు కూడ ఎందుకు ప్రయత్నించ కూడదని నేను అడుగుతున్నాను. ఇందాక ప్రశ్నల సందర్భంలో మన ప్రభుత్వానికే లేదు, ఇంక పై వారికి ఎట్లా వస్తుంది అని iron and steel ను గురించి చెప్పారు. ప్రభుత్వానికి ఉన్నా, పైవారికి ఉన్నదా, లేదా అనేది ఇప్పటి ప్రశ్న కాదు. ఉన్నటువంటి సరుకులు దుర్వినియోగమవుతూంటే తీసుకున్న చర్యలేమిటి అనే ప్రశ్నకు సరైన సమాధానం లేదు. ప్రభుత్వం, ఇకనైనా సరైన చర్యలు తీసుకోవలసిఉంటుంది. అన్నిరూపాలలోను corruption ను అరికట్టడానికి ప్రయత్నించాలని నేను కోరుతున్నాను. ఈ విషయంలో యీ మధ్యనుంచే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలియజేస్తున్నాను. వారు Technical Examinor's Unit నొక దానిని ఏర్పాటుచేశారు Major and Minor Irrigation Projetcs Construction లో ఉన్నప్పుడు ఎవరైనా

complaint చేసినట్లయితే Tecnical Examinor's unit మరుక్షణమే అక్కడకు పోయి priscription ప్రకారంగా పని జరుగుతోందా లేదా అనేది పరీక్షచేసి సలహా ఇవ్వడం జరుగుతూ ఉంటుంది. ఇట్లా చేసినందువల్ల కొన్ని ప్రయోజనాలు కలిగిన సందర్భాలు ఉన్నాయి. బొంబాయిలోను, మధ్య ప్రదేశ్ లోను Anti Corruption Bureaus ఉన్నాయి. మన రాష్ట్రంలో కూడ అటువంటి Anti-Corruption Bureaus పెట్టడానికి ప్రభుత్వం ఎందువల్ల ప్రయత్నం చేయకూడదు? మన రాష్ట్రంలో corruption ఎక్కువగా ఉన్నదని ముఖ్య మంత్రిగారే ఒప్పుకున్నారు. దానిని తొలగించడానికి High Court judge మాదిరిగా అధికారం కలిగిన ఒక అధికారితో ఒక commission ను constitute చేయాలని కోరుతున్నాను. Report అందిన మరుక్షణమే, ప్రభుత్వ interference లేకుండా, వారు ఆ ప్రాంతాలకు వెళ్ళి corruption case లను check చేసే అధికారాలు సమకూర్చాలని కోరుతున్నాను. ఈ మధ్యన ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. Law courts లో జరిగే corruption తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారు High Court judges, ముగ్గురు M. L. A. లు, మరి కొంతమంది officials తో కలిపి ఒక కమిటీగా ఏర్పాటు చేసింది. U P లోని న్యాయశాఖ మంత్రిగారు Law Courts లోని corruption ను check చేయ చేయడానికి, న్యాయమును చేకూర్చుటలో ఉన్న defectsను delaysతో పాటు తొలగించుటకు కొన్ని sugestions ఇవ్వడానికి యీ కమిటి వేయబడిందని స్పష్టంగా ప్రకటించారు. ఇక్కడ కూడ Law Courts లో ఉన్న delays ను, corruption ను రూపు మాపడానికి ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు concrete examples కావాలంటారు కనుక ఒకఉదాహరణ చెబుతున్నాను. Industrial Tribunal Judge గారు ఒక case విచారణ జేసే సందర్భంలో mal-practice ఏ రకంగా జరిగిందో తెలియజేస్తున్నాను నేను వారి judgement ను Question చేయడం లేదు; ఖండించడం లేదు. Public copy (judgment) లో, వాయిదా ఎప్పటికి వేస్తున్నారనే దానికి సంబంధించి orders ఉన్నాయి లేబరు తరఫున ఉన్న ప్రతినిధులు వాయిదా కోరితే వాయిదా ఇవ్వడానికి వీలు లేదని యీ రకంగా వ్రాశారు "I made it clear to the parties that the Parliament by amending Rule No. so and so of the Central Industrial Disputes Rules, intends that Industrial disputes shall be decided expeditiously and behoves us to act accordingly." అందువల్ల time ఇవ్వడానికి అవకాశం లేదని రెండు రోజుల time ఇచ్చారు. దానిని నేను question చేయడం లేదు. కాని 4 రోజులు పోయిన తరువాత వాయిదా కావాలని management తరఫున కోరగానే యీ రకంగా తెలియజేశారు, "Adjourned to 15th July as Mr. Murthy stated that he was proceeding to Delhi

for some time. Mr. Murthy is the Advocate for management." ఆయనకు 1½ నెలల time ఇచ్చారు ఇది బాగుగా లేదని చూపించడానికి యీ పబ్లికు నకలు తీసుకువెళ్ళి Industrial Tribunal judge గారికి దాఖలు చేశారు. "నేను ఎక్కడ ఇచ్చాను చూపించుము" అన్నారట. ఆ కాపీలు పుచ్చుకొని correction చేసి, original లో కూడ correction చేయించి public copy return చేయకుండా రెండు రోజులు పోయిన తరువాత ఒక సాయంకాలం ఇచ్చారు: అందులో రెండు వాక్యాలు తీసివేయడం జరిగింది. అందువల్ల ఇది ఋచ్చితమైన mal-practice అని, Industrial Tribunal judge చేసిన పని అనీ, తతంగం ప్రభుత్వం విచారణ చేయాలని నేనుకోరుతున్నాను.

N. G. Os ల గురించి ప్రభుత్వం ఇంత వరకు తీసుకొన్న కార్యక్రమాలు అందరికి తెల్సినవే అందువల్ల చర్విత చర్వణంగా నేను ఎక్కువ చెప్పదలచుకోలేదు కాని ఒక్క విషయం ముఖ్య మంత్రిగారు ఆలోచించాలని నేను కోరుతున్నాను. కొంత మందిని "loyal employees" అని ప్రభుత్వం గుర్తించినప్పుడు మిగతావారు ఏమి అవుతారో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. మిగతా వారు disloyal employees అయితే వారి మీద మీరు ఏమి చర్యతీసుకున్నారు? స్వామిభక్తి పరాయణులను సృష్టించుకుంటున్నామనుకుంటే ప్రయోజనంలేదని సరియైన విధానాన్ని అనుసరిస్తే మొత్తం అంత మందీ loyal employees అవుతారని ప్రభుత్వానికి జ్ఞాపకం చేస్తున్నాను. కొంత మందిని loyal employees గా భావించిన మరుక్షణమే, మరికొందరు disloyal employees అవుతారని ఇది discrimination కాదా అనే విషయం ప్రభుత్వం ఆలోచించవలసి యున్నదని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో ఈ మధ్య ప్రభుత్వం ఇచ్చిన instructions గురించి చెప్పవలసియున్నది. ప్రభుత్వ ఆసుపత్రులలో చేరితే నే కాని ఎవరికి ఏ ప్రభుత్వ డాక్టరు సెలవు రెకమెండు చేయడానికి వీలులేదని ప్రభుత్వం ఉత్తరువు లిచ్చినట్లు తెలుస్తున్నది. సర్వీసు రూల్సు విషయంలోను కాండక్టు రూల్సు విషయంలోను-వీరికి సంబంధించిన ప్రతి విషయంలోను అనేక వివాదాలు ఏర్పడుతున్నాయి అందుచేత సర్వీసు రూల్సుకు సంబంధించి increments, scales of pay మొదలైన అన్ని విషయాలకు సంబంధించి ఒక comprehensive legislation ఉండాలని ఇదివరలో నేను సూచించి ఉన్నాను. అదే సూచనను తిరిగి ఇపుడు మరొక పర్యాయం ప్రభుత్వం వారికి చేస్తున్నాను. ఒక విషయం మాత్రం ప్రభుత్వం గమనించవలసి యున్నది ఉద్యోగులకు ప్రభుత్వం మీద అసంతృప్తి మాత్రమే ఉండి ఉండవచ్చును. కాని, ప్రభుత్వానికి ఎన్. జీ. వో.ల పైననే అవిశ్వాసం ఉన్నదని స్పష్టంగా తెలుస్తున్నది. అరకమైన అవిశ్వాసం మంచిది కాదు. నిజానికి 1946 వ సంవత్సరంలో Central Pay Commission ఏర్పాటు చేసినప్పుడే అటువంటి అవిశ్వాసం ఉన్నట్లు వారు వ్రాసి

వారు. వారి రిపోర్టులో చెప్పిన అంశాలలో ఈవిధంగా ఉన్నది "Distrust ఉన్నది; despair ఉన్నది, ప్రభుత్వం మీద ఏ మాత్రం ఉద్యోగులకు నమ్మకం లేని పరిస్థితులు ఈనాడు ఉన్నాయి "అటువంటి పరిస్థితులను సరిదిద్దడానికి ప్రయత్నించవలసిందే కాని వారిపై కక్ష, కావేషము పూని ప్రయోజనంలేదు. దానికి పరిష్కార మార్గాలను కమిషన్ సూచించింది Discussion కావాలి; Constant association of representatives కావాలని చెప్పారు అందుకై యు కె లో ఉన్నట్లుగా విట్లే కౌన్సిల్సును ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Services, recruitment, hours of work, promotion, వగైరా ప్రతి అంశముమీద అటువంటి కౌన్సిల్స్ నిర్ణయాలు చేస్తాయి. వాటి ద్వారా staff, employees మధ్య intimate association రావడానికి వీలుంటుంది. ఈ విషయాలన్నీ గమనించి కేంద్ర ప్రభుత్వం Staff councils ను ఏర్పాటు చేసారు. కాని అవి వట్టి advisory bodies గా మాత్రమే ఉన్నాయి. అట్లా కాకుండా అవి సరియైన పద్ధతిలో పనిచేయడానికి అవకాశం కల్పిస్తే ప్రయోజనం ఉంటుంది. అరకమైన staff councils ను ఏర్పాటుచేసి ఉద్యోగులకష్ట సుఖాలను తెలుసుకుని వాటిని నివారించడానికి ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంలో ప్రతి ministry లోను Welfare Officers ను ఏర్పాటు చేసారు. ఆ రకంగా ఏర్పాటుచేసి ఉద్యోగుల welfare activities వృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతున్నాను. Administrative reforms గురించి ఎక్కువగా చెప్పడానికి సమయంలేదు, కాని delays ను తగ్గించడానికి ప్రభుత్వం చేయవలసినది చాలా ఉన్నదని చెప్పవలసి ఉన్నది. ఈ సందర్భంలో బొంబాయి ప్రభుత్వం చేసిన ఒక సూచనను ఈ ప్రభుత్వానికి అందిస్తున్నాను. Financial power is given to subordinate officers మన ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిలో ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. దీనివల్ల delays తగ్గి పని చురుకుగా జరగడానికి వీలుంటుంది. ఈ విషయమై ప్రభుత్వం త్వరగా నిర్ణయం చేయాలని కోరుతున్నాను. డిపార్టుమెంటులలో జరుగుతున్న ఆలస్యాలను నివారించడానికి vigilance committees ను వేసి తొందరగా చర్యతీసుకోడానికి కూడా వారు ఏర్పాటు చేశారు. అదే విధముగా మన ప్రభుత్వం కూడా vigilance committees ను పెట్టికొని Special officer ను వేసికొని delays తగ్గించే ప్రయత్నం చేస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. మరొక ముఖ్య విషయం ఉన్నది. ఈమధ్య హైదరాబాదు పత్రికలలో పడింది. ఇక్కడ ఒక evacuee ఉన్నారు; ఆయన తాలూకు సామానులు సుమారు 80 lorry loads of articles and materials దొంగతనంచేసి తీసుకొని వెళ్ళి పోయినట్లు తెలుస్తున్నది. దానిని గురించి పోలీసు అధికారులకు రిపోర్టుచేసినారు. దానిని బైటపెట్టకుండా రహ

స్యంగా దాచిపెట్టి దొంగతనం జరిగిందేకాని misappropriate కాలేదనిపోలీసులు కూడా లాలూచీ అయి బైటపడకుండా ప్రయత్నం చేస్తున్నారని పత్రికలలోపడింది. ఈ విషయంలో దర్యాప్తు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మరొక విషయంకూడా చెప్పి నాఉపన్యాసాన్ని ముగిస్తాను. అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీ మొదటనుంచి కేవలం తమ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నదని పదే పదే శాసనసభ్యులు ముఖ్యంగా ప్రతిపక్షానికి చెందినవారు చెబుతూవచ్చారు అదేవిమర్శ నను తిరిగి ఇప్పుడు చెయడం పూర్తిగా నా ఉద్దేశం కాదు కాని, ఆ విషయమై కొంత చెప్పదలచినాను. ఈ మధ్య రాజకీయ బాధితులకు కొన్ని concessions ఇచ్చారు. వాటిని చూస్తే చాలా ఆశ్చర్యంగా కనిపిస్తాయి. రాజకీయ బాధితులెవరైనా, 40 సంవత్సరాల వయస్సు దాటినా, 50 సంవత్సరాల వయస్సు దాటినా, వారికి శాశ్వతంగా ఉద్యోగాలిస్తామని అన్నారు. Age restriction అనేది వారికేమీ లేదు Qualifications ను కూడా అవసరమైతే సడలిస్తామని అన్నారు. అది పత్రికలలో వచ్చిన విషయం; 24-6-59 వ తేదీ ఆంధ్ర పత్రికలో వచ్చింది. రూ. 300 లు ఆదాయం లోపుగా ఉన్నవారందరికి ఇటువంటి సదుపాయం కలిగిస్తామని అన్నారు కేవలం కాంగ్రెసు పార్టీలో ఉన్న వారినే రాజకీయ బాధితులుగా ప్రభుత్వం భావిస్తోందన్న విషయం అందరికి తెలిసినదే. ప్రభుత్వ యంత్రాగాన్ని పార్టీ ప్రయోజనాలకై ఉపయోగపడునట్లు తీసుకొను చర్యలలో ఇది ప్రముఖమైన చర్య అని, ప్రజాద్రవ్యాన్ని ఈ విధంగా ఖర్చు చేయడం దుర్వినియోగం చేయడమే కాగలదని, ఇది ప్రజాస్వామిక సాంప్రదాయానికి పూర్తిగా వ్యతిరేకమని, మనవి చేస్తున్నాను. ప్రతి విషయంలోను వివరాలివ్వండి, ఉదాహరణలు చూపండి అంటే సాధ్యంకాదు. Corruption ప్రతిచోట ఉన్నదని ముఖ్యమంత్రి వెనుక చెప్పి ఉన్నారు. వెంటనే నేను లేచి ఎక్కడ ఉన్నదో concrete instances ఇవ్వండి అని అడిగితే వారు ఇవ్వగలరా అని అడుగుతున్నాను. ప్రతి వారికి తెలుసును corruption ఉన్నదని, ప్రతి ఆఫీసులోను ఉన్నదని, కాంగ్రెసు పార్టీని పెంచి పోషించడానికే ప్రభుత్వం పనిచేస్తున్నదని, ఇతర పార్టీలను పడగొట్టి నాశనం చేయడానికే చూస్తున్నదని, చెప్పడానికి ఒకటే ఉదాహరణ ఇస్తాను. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువగా ఉన్న విశాఖపట్నం జిల్లాలో, ఒక development activity అయినా తీసుకున్నారా అని అడుగుతున్నాను. మా జిల్లానుంచి తీసుకు వెళ్ళిన డబ్బును ప్రభుత్వం ఏమి చేస్తోంది అని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ రకంగా చూచినట్లయితే దేశంలో ఉన్న అన్ని ప్రాంతాలనుంచి ప్రభుత్వం డబ్బు తీసుకొని కేవలం తమ పార్టీ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగిస్తున్నదని రూపించడానికి అనేక సందర్భాలున్నాయి. ఇటువంటి పాక్షికదృష్టి ప్రభుత్వం విడనాడాలని విజ్ఞప్తి చేస్తూ, నా సూచనలను సమగ్రంగా పరిశీలించాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. మహేంద్రనాథ్ (నాగర్ కర్నూల్-రిజర్వుడ్) : అధ్యక్షా! గవర్నరు గారు తమ ప్రసంగంలో ఇదివరలో జరిపిన కార్యక్రమాలను ఇకముందు జరుప బోయే కార్యక్రమాలను వివరించినందుకు నా అభివందనాలను తెలియజేస్తున్నాను. హరిజనులు సామాజికంగాను విద్యా విషయకంగాను ఆర్థికంగాను అభివృద్ధి చెందడానికిగాను రాజ్యాంగంలో కల్పించబడిన రక్షణలకు కాలగడువు ముగిసే ఈ సమయంలో ఆ విషయమై ఒక సమీక్ష రూపంలోనైనా గవర్నరుగారు తమ ప్రసంగంలో వివరించనందుకు నేను మిక్కిలి విచారపడుతున్నాను. ఈ సమయాన్ని పురస్కరించుకుని తెలంగాణాలో హరిజనులను ఎదుర్కొంటున్న రెండు ముఖ్య సమస్యలను గురించి చెబుతాను. మొదటిది. land assigments ప్రభుత్వ భూముల పంపిణీకి సంబంధించినది. ఈ విషయమై హైదరాబాదు ప్రభుత్వం వివరంగా ఆలోచించి కొన్ని సౌకర్యాలను కలిగించి ఉన్నది. కాని విశాలాంధ్ర ఏర్పడిన తరువాత అనేక G. O. ల మూలంగా ఒక అనిశ్చిత పరిస్థితి ఏర్పడి గ్రామాలలోని హరిజనులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రభుత్వం ఒక ఖండితమగు పాలసీని ప్రకటించవలసి ఉన్నది. ఆవిధంగా ప్రకటించనందున అనేక గ్రామాలలో బేదఖల్లు చేయడం జప్తులు చేయడం, పెనాల్టీలు విధించడం జరుగుతున్నవి. ఒక ప్రక్క హరిజనుల ఆర్థికాభివృద్ధికి ప్రయత్నిస్తూ, మరొక ప్రక్క ఈ విధంగా బేదఖల్లు, జరిమానాలు విధించి వారి ఆర్థికస్థితిని మరింత క్రింగ తీయడం శోచనీయం. అయితే పోయిన సమావేశంలో శ్రీ కళా వెంకటరావుగారు ఒక విషయం చెప్పారు గత జూలై 25 వ తేదీన జారీ చేయబడిన G. O. నెం. 1406 తెలంగాణా పరిస్థితులకు విరుద్ధముగా ఉన్నదనీ, బహు తొందరగా Cabinet తుది నిర్ణయం చేయబోతున్నదని, వేచి ఉండమని చెప్పినారు. ఒక సంవత్సరము గడచినప్పటికీ, ప్రభుత్వము ఒక ఖచ్చితమైన policy ని G. O. రూపములో జారీచేయలేదు. అందుచేత ప్రభుత్వం వెంటనే ఒక G. O. జారీచేసి కనీసం హైదరాబాదు ప్రభుత్వం తన కాలములో కలిగించిన సౌకర్యములనైనా యీనాడు హరిజనులకు కలుగజేయాలని కోరుతున్నాను. హరిజనులకు విద్యా సౌకర్యము కలుగజేయు సందర్భములో గ్రామీణ దశలో ఉన్న ప్రతి హరిజనుడు income certificates తేవలసి ఉన్నది. నెలసరి ఆదాయము 300 రూపాయలకు పైబడిన వారు హరిజనులలో 20 లేక 30 మంది కంటే ఉండరు. దాని నిమిత్తము ఎక్కువ సంఖ్యగల బీద హరిజన విద్యార్థులను Income Certificates కొరకు బాధించడము బాగులేదు. పట్వారి సర్టిఫికెటు, గిర్దావరీ సర్టిఫికెటు సంపాదించి, ఉచిత వేతన ఫారము దాఖలు చేసుకొనుటకు బీదహరిజన విద్యార్థులు వారికి వచ్చు ఉచిత వేతనముకంటె ఎక్కువ ఖర్చు చేయవలసివస్తున్నది. ఈ బాధల వలన వారు నిజాం ప్రభుత్వం కాలంలోనే మాకు యింతకంటె ఎక్కువ సౌకర్యములున్నవి, విశాలాంధ్ర వచ్చిన తరువాత అవి వరుసగ తొలగించ బడుతున్నవి అనే అభిప్రాయంతో ఉన్నారు. ఇది దేశానికిగాని,

ప్రభుత్వానికిగాని మంచిది కాదని నేను భావిస్తున్నాను. అయితే యీ సందర్భంలో ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ప్లానింగు కార్యక్రమాలలో పెద్ద ఆదాయము కలవారికి subsidies, loans తక్కావీ అప్పులు, ఏ నిబంధనలు లేకుండా ఎందుకు యిస్తున్నారు? పెద్దఆదాయము గలవారిపై లేని restrictions బీద హరిజన విద్యార్థులపైన ఉండకూడదు. అందుచేత వారిపై గల restrictions వెంటనే తొలంగించాలని మనవి చేస్తూ ముగిస్తున్నాను

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం). అధ్యక్షా ! గవర్నరుగారు చాలా దీర్ఘముగా ప్రసంగించినారు. వారి దీర్ఘప్రసంగములో రాష్ట్రంలో ఏర్పడిన ప్రమాద పరిస్థితులను గురించి ఎత్తుకోకపోవడంవల్ల రాష్ట్ర ప్రజల పరిస్థితులను గురించి వారు యేమీ ఆలోచించినట్లుగా లేదని చెప్పాల్సిన అవసరం ఉంది. వర్షాకాలం రాగానే ప్రతి సంవత్సరం ఆంధ్ర రాష్ట్రంలో వరదలు వచ్చి అనేక గ్రామాలు, పట్టణాలు కొట్టుకు పోవడం జరుగుతోంది. అనేక సంవత్సరాలుగా ప్లానింగు కమిషను flood schemes ను అనేక కోట్ల రూపాయల ఖర్చుతో తయారు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరము వచ్చే వరదను నివారించడానికి ప్రణాళికలు వేయడం జరిగింది. తమ్మిలేరు స్కీము investigation పూర్తి అయినప్పటికీ యింకా పని పూర్తి చేయలేదు. అందువల్లనే ఈసంవత్సరం ఏలూరు పట్టణానికి దుర్గతి పట్టిందను కుంటాను చాలా అవసరమైన స్కీములను గురించి ప్రభుత్వము ఎందుకు ఉదాశీనము వహిస్తున్నదో నాకు బోధపడడములేదు. బుడమేరు స్కీము పని ప్రారంభించి 4 సంవత్సరములైనను, త్వరగా పూర్తిచేయక పోవడం విచారకరమైన విషయము. ప్రతి సంవత్సరం వరదలవల్ల లక్షలకొలది రూపాయలు నష్టం సంభవిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలిసినదే. నాలుగు సంవత్సరాల క్రితం బుడమేరు స్కీముకి పునాది రాయి వేస్తూ అధ్యక్షత వహించిన మన ముఖ్యమంత్రిగారు సంవత్సరమున్నర లోపల కృష్ణాజిల్లాకి వరదనుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. వారు చెప్పిన కాలమునకు రెట్టింపు కాలము గడచినప్పటికీ యింకా పని పూర్తికాలేదు. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో వరదల వల్ల మూడు కోట్ల రూపాయలు నష్టమైనప్పటికీ గవర్నరుగారు ఆర్థికంగా రాష్ట్రం stable గా ఉందని చెప్పారు. ఈ stability యేమిటో అర్థం కావడంలేదు. ఆహార పదార్థాల ధరలు విపరీతముగా పెరిగిపోతున్నాయి. వాటిని గురించి ప్రభుత్వము ఆలోచించలేదు. 10 వేల టన్నులు ధాన్యము సేకరించి, పట్టణాలలో, ప్రత్యేకించి హైదరాబాదు, సికిందరాబాదు నగరములలో చౌకడిపోలు తెరచి ప్రజలకు సహాయం చేస్తామని చెబుతున్నారు. గ్రామసీమలలో నున్న కార్మిక ప్రజానీకం యొక్క యిబ్బందులను ప్రభుత్వము గుర్తించినదా అని అడక్క తప్పడములేదు. గ్రామసీమలలో చేనేత పని చేసేవారు, యితర వృత్తులు చేసేవారు, లక్షల మంది ప్రజానీకం ఉన్నారు. వారిస్థితి బాగుపడనిదే దేశం ఆర్థికంగా stable గా ఉందని

ఎట్లు భావిస్తున్నారని అడుగక తప్పడములేదు. ఇవన్నీ ఆలోచించకుండా Socialist Pattern of Society తీసుకు వస్తామని చెప్పడం ప్రజలను మోసము చేయడం తప్ప వేరేమీకాదని చెప్పాల్సిన అవసరం ఉంది. గవర్నరుగారి ప్రసంగము విన్న తరువాత ప్రభుత్వానికి ప్రజల జీవిత సమస్యలపై శ్రద్ధలేదని అర్థమవుతుంది అదేవిధముగా తుంగభద్ర ఎగువకాలువ గురించి చెబుతూ "completed and brought to beneficial use" అన్నారు. ప్రభుత్వం రిపోర్టులో 1 లక్ష 22 వేల ఎకరాల భూమి తుంగభద్రా ప్రాజెక్టు క్రింద సాగవుతుందని ఉన్నది. ఇంత మాత్రానికే "completed and brought to beneficial use" అని చెప్పడం ఆత్మ సంతృప్తి అవుతుంది తప్ప వేరేమీ కాదు. కర్నూలు, యితర జిల్లాలవారు 8 లక్షల ఎకరాల భూమి తుంగభద్రా ప్రాజెక్టు క్రింద సాగవుతుందని ఆశించారు. ఆ విధముగానే నిర్ణయించబడినది. ఇప్పటికి 7-8 సంవత్సరాలు గడచి పోయినా 8 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చే ప్రయత్నం తక్కువ. ఈమధ్య Reserve Bank of India సాగు కాకపోవుటకున్న కారణాలు survey చేయాలనీ, అక్కడ ఉన్న రైతాంగానికి సదుపాయాలు కలుగ చేయాలనీ, ఒక Commission ను ఏర్పాటు చేయాలనీ ఆలోచన జరిపింది. ఈ పరిస్థితులలో completed and brought for beneficial use అని చెప్పడం సరికాదు. ఆలంపూర్-గద్వాల ప్రాంతాలలో 70 వేల ఎకరాలకు నీరు పారించాలనే సమస్య ఉన్నది. మైసూరు ప్రభుత్వముతో మన ప్రభుత్వం అనేక conferences జరిపినప్పటికీ ఒక ఒడంబడికకు రాలేకపోయింది. కేంద్రంలో ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వము, మైసూరు రాష్ట్రములో ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వము, ఇక్కడ ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వము, అయినప్పటికీ యీ సమస్యపై ఒక నిర్ణయానికి రాలేకపోయివారు. దీనినిబట్టి ప్రజలకు వారిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుని వారికి సదుపాయాలు చేయాలనే ఉద్దేశం మాత్రం ప్రభుత్వానికి ఉన్నట్లు కనపడడములేదు నిత్య పరిపాలనలో కాంగ్రెసు ప్రభుత్వం తన పార్టీని పెంచుకుని పోషించడములోనే నిమగ్నమై ఉంది తప్ప, మరేమీకాదని మిత్రులు చెప్పారు. సామర్లకోట మునిసిపాలిటీని ఏ విధముగా supersede చేశారో చెప్పారు. ఒక్క సామర్లకోట విషయమే కాదు చెప్పవలసినది. బెజవాడ మునిసిపాలిటీకి supersession notice యిచ్చారు. వారి పార్టీ వారిచేత Writ వేయించి "మీరు Writ వేశారు కాబట్టి మొత్తం మునిసిపాలిటీని రద్దు చేస్తాము" అని చెబుతున్నారు. అది ఎంత విచిత్రమైనవాదమో నాకు అర్థమవడములేదు. బెజవాడ మునిసిపాలిటీని supersede చేయడము కాదు. నేను కోరేది dissolve చేయండి. మరల ఎలక్షనులు పెట్టండి, ప్రజలు తీర్పు చెపుతారు. ఆ తీర్పును మీరు అంగీకరించండని కోరుతున్నాను. మీరు కోర్టుకు వెళ్ళించారు: "మీరు court కి వెళ్ళినారుగాన ఎందుకు supersede చేయకూడదని నోటీసు ఇస్తున్నారు అంటే

అర్థములేని వ్యవహారముగా వుంది. బందరు మునిసిపాలిటీకి appellate powers తీసి పారేశారు. అన్ని మునిసిపాలిటీలు పన్నులు హెచ్చు చేస్తూవుంటే, వారు తగ్గించారని చెప్పవచ్చు. కాని మరల ఈ appellate powers బందరు ఉప ఎన్నికల సమయములో ఇచ్చారు. అప్పుడు బందరు పౌరులంతా ప్రభుత్వము చేసినది న్యాయము కాదని తమ అసంతృప్తిని తెలియపరిస్తే, 3 నెలల వరకు ఈ Powers ఇస్తున్నామని యిచ్చారు. కాంగ్రెసుకే వోట్లు యివ్వవలసినదిగా plat forms మీద మంత్రులు ఉపన్యాసాలు చేశారు, మేమే మీకు ఈ Powers ఇస్తున్నాము కనుక మాకు ఓట్లు వేయండి అని చెప్పడానికి తప్ప మరేమీ కాదు. ఇంతకన్న చవుకబారు ఉదాహరణ ఏమి కావాలి? ఈ విధముగా తమ అధికారాన్ని దుర్వినియోగము చేస్తున్నారు. కొత్తపేట ఎన్నికలలో శ్రీ పట్టాభి రామారావుగారు మాట్లాడుతూ "మీకు ఏ దయినా పనులు కావాలంటే మా పార్టీకే వోటు వేయండి. మేము మంత్రి వర్గములో వున్నాము మీకు ఏ దయినా పనులు కావాలంటే కాంగ్రెసు పార్టీకే వోటు చేయండి." అని ఉపన్యాసము చెసినట్లుగా ఆంధ్రపత్రికలో వచ్చింది. కావాలంటే ఆ quotation ఇస్తాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : పత్రికలో పడినంత మాత్రాన అది నా ఉపన్యాసముగా వారు ఎంచుకొనకూడదు ఏ విధముగా ఎన్నికలలో ప్రజలకు నచ్చ చెప్పుకోవాలో, ఈ మంత్రికి తెలుసునని మనవి చేయుచున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : నేను పత్రికలోని ఉపన్యాసాన్ని వారికి quote చేసి చూపిస్తాను. ఆ పత్రిక కాంగ్రెసుదే.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఆంధ్ర పత్రిక కానివ్వండి. విశాలాంధ్ర కానివ్వండి. ఎందులో పడినప్పటికి అది "కాదు, కాదు" అని చెపుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అది కాంగ్రెసు పత్రికలోని ఉపన్యాసము. కాని వీరు contradict చేయలేదు. కాబట్టి వారి ఉపన్యాసము అదే విధముగా వుందని భావిస్తున్నాను.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : పత్రికలలో పడే వార్తలన్నీ రోజూ ప్రభుత్వము contradict చేస్తూ ఉండదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఇక బెజవాడ ఆసుపత్రి విషయము. ఈ విషయములో బెజవాడ పౌరులు చాలా దురదృష్టవంతులు. ఆంధ్ర దేశానికి బెజవాడ మధ్యనున్న పట్టణము. 2 లక్షలపైన జనాభా గల పట్టణము. సికింద్రాబాద్ - హైదరాబాద్ పట్టణాల తరువాత పెద్ద జనాభా గలిగిన పెద్ద పట్టణం అటువంటి

పట్టణములో పెద్ద హాస్పిటల్ ఒక్కటి లేదు. ఈ విషయములో ప్రభుత్వము ఎందుకు ఉదాసీనత వహిస్తున్నదో అర్థము కావడము లేదు. బెజవాడ అంటే మంత్రి వర్గానికి క్రోధమా లేక కారణ మేమిటి ? అక్కడ హాస్పిటల్ నిర్మిస్తామని foundation stone కూడవేసి, శ్రీ కళా వెంకటరావుగారు చనిపోయిన తరువాత foundation stone తీసి పారవేశారు. ఇది చాల దురదృష్టకరమైన విషయము.

శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావు : వెంకటరావుగారు చనిపోయిన తరువాత వచ్చింది ఆయన మీద ప్రేమ.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : నాకు ఎప్పుడూ వెంకటరావుగారి మీద ప్రేమ ఎక్కువ ఉంది, మీ మీద తక్కువ వుందని మీరు అనుకోవద్దు. బెజవాడ పౌరుల దురదృష్టమో లేక కాంగ్రెసు పార్టీలోని రాజకీయాల ప్రభావమో నాకు అర్థము కావడములేదు. ఏదో ఒక వాదముచేస్తూ ఉంటారు. బెజవాడకు 40 మైళ్ళ దూరము బందరు, ఏలూరు పట్టణాలలో హాస్పిటల్సు, 20 మైళ్ళ దూరములో గుంటూరులో ఒక పెద్ద హాస్పిటల్ ఉందని వాదము చేస్తూ ఉంటారు. బెజవాడలో హాస్పిటల్‌కు నడిచి వెళ్లే బీద ప్రజలు అనేక వేలమంది ఉన్నారు. వారు యిన్ని మైళ్ళ దూరము ఎలా వెళ్ళ గలుగుతారు, ఎలా సాధ్యమవుతుందో నాకు అర్థమవడము లేదు. ఇప్పుడైనా మంత్రి మండలిలోని వారెవరైనా ఒకరు వెళ్ళి అక్కడ foundation stone వేసి, అక్కడ హాస్పిటల్‌ను నిలబెట్టగలరని కోరుచున్నాను. జూలై 30వ తేదీన కృష్ణాజిల్లా శాసన సభ్యులు కలుసుకొని ఈ విషయము మాట్లాడుతారని పేపర్లలో చదివాను. కాని ఎవరిని సమావేశ పరిచినారో, ఏమి చర్చించారో నాకు తెలియదు నేను కూడ కృష్ణాజిల్లా నుంచి ఎన్నుకోబడ్డాను. నన్ను పిలువలేదు. వారి పార్టీ రాజకీయాలను పెంచుకొనుటకు చేస్తున్నట్లు ఉన్నది. ఈ విధముగా పక్షపాత వైఖరి అనిపిస్తున్నదని. చెపుతూ, సెలవు తీసు కొంటున్నాను.

**Sri P. Anthony Reddy*: Mr. Chairman, I thank the Governor for the real picture of the progress that has been made in the State for the last one year and for the various schemes that the Government has planned in order to improve the welfare of the State; and especially I have to thank the Government for launching the democratic method for planned development. In this session itself the Government will be introducing the "Zilla Parishads and Panchayat Samithis Bill" and make the Planning work democratic. I am sure with this new set up, the Planning work will be greatly increased and benefits to the

people will be much more quicker. However, here I wish to warn the Government that as the Planning will be under the Local Administration Department as well as the Planning Department, probably things may be unduly delayed. Therefore I suggest to the Government that the the Local Administration and Planning Departments to a great extent be merged together so that quicker implementation of the results of the Panchayat Samithis and Zilla Parishads may be effected.

Progress in the matter of education of the State is really tremendous. As every one knows our medical colleges have been greatly increased. Engineering colleges too have been increased. Polytechnic and Industrial Training Institutes have been greatly increased and I am sure in course of time most of the problems of unemployment for academically educated people will be solved In Medical education, Sir, the Government no doubt are solving the problem of the dearth of doctors, but I fear they have given little attention to solve the problem of dearth of Distict Health Officers. At present M. B. B. S. education is no doubt very useful for doctors, but after getting M. B. B. S. degree these doctors will not like to go to the Health Department lest they should forget the little knowledge of medicine and surgery they have picked up. Therefore the M. B. B. S. course, I fear will not help to solve the problem of dearth of Health Officers. Therefore I suggest that, as the Health Officers do not require any knowledge of surgery but only require a little knowledge of medicine, a little of hygiene and a little of engineering, the courses for Health Officers may be slightly separated from those of doctors. For the first 3 or 3½ years, the M.B.B.S. students study only medicine and only in the last 1½ years or 2 years, they begin to study surgery. As the Health Officers do not require the knowledge of surgery, after 3½ years, if those people who would opt to go to the Health Department are given separate training in higher principles of Hygiene, a little about town planning and house construction etc., I am sure this will greatly solve the problem of dearth of Health Officers. I wish

that the Government studies these aspects and see in due course that the problem of the dearth of Health Officers is solved along with the problem of the dearth of Doctors.

Coming to the Education in Engineering and Technical type, I am sure the present colleges will greatly solve the problem of engineers. Sir, we have no doubt a few Polytechnic and a few Industrial Training Institutes, but I fear that it is not enough. Every year thousands of students pass out of the S. S. L. C Examination and very few of these get seats in the colleges. What about those who are not able to go to colleges? They would like to eke out their living in some form or other. For such people unless you give them some sort of technical knowledge or skill, they will be a drag on the State and probably they will only be running after offices for seeking a clerical job or even an attendar's job or even a peon's job in some cases. I request the Government that they at least start one Industrial Training Institute in every district and increase also the number of polytechnics in the State.

Coming to academic education, I have to really thank the Education Minister and the Government for doing something for the teachers. Before the Pay Committee was constituted there were innumerable scales of pay for teachers working in private schools under District Boards and Government schools. Now they have unified all these scales. Now a Secondary Grade Teacher wherever he works, gets his Rs. 45. So also a Collegiate trained teacher who was hitherto getting Rs. 75- in the District Board and Rs. 85-in a Government school, is started on Rs. 90- wherever he works. But still I feel sir, this has not given satisfaction to teachers. Sir, a boy who passes S. S. L. C., if he seeks a job in a Government office gets Rs. 50- as a clerk. If this very same boy opts to become a teacher, after undergoing training for 2 years, he is started only on Rs. 45. It is here, I feel, that he is penalised for undergoing teacher's training. This ought to be rectified. I request the Minister for Education and the Cabinet to see that every Secondary Grade Teacher is

started with the minimum pay as is given to a L. D. C. If this is done, probably a few really brilliant people will be attracted to the teaching profession At present Sir, only those who are driven out of all departments for a job and unfit for a job, are entering the teaching department. But the work that a teacher does is really something highly important. Ours is a democracy and in a democracy, education is most important. There you have to train the future citizens, there you have to train the future leaders of the State. Do you mean to say that these people who are rejected by all, will be fit to train our future citizens and also to train our future leaders? I fear. I fear they are not able to do it. Therefore I suggest, that the scales of pay for the teaching profession should be made so attractive that the really brilliant and the really intelligent and those people who are out to serve the country, are attracted to the teaching profession and then only the future of democracy in our country will be safe. Otherwise, our country, probably, may also be a victim like some of the Asiatic States which have succumbed to dictatorial type of Government. Therefore, Sir, I am sure, our Education Minister who has always the good of the education of the State at heart, will reconsider this and do something for the State. If brilliant people are attracted, the educational standards also will be greatly improved. That our Education Minister knows very well. Of course, we know that because of the present enhanced scales of pay for teachers, the education budget has increased by over a crore of rupees. This is no doubt a tremendous amount. It may cost something more. But I say, it is worth spendig something more when the future of the State, the future of democacy in India, as well as in Asia is at stake.

Sir, I would like to talk a little about Co-operative movement. The co-operative movement is no doubt doing tremendous work. Everywhere they have started large-sized societies, Rural Banks and so on. In a number of places they have started Co-operative Marketing societies and so on. But Sir, however bye-laws

have been good and if every bye-law is being put into effect, I am sure the rural problems will be greatly solved. Unfortunately there is some sort of vicious circle in the operation of the departmental rules. Usually, a co-operative society has to borrow money from the Central Bank and the Central Bank has to borrow its money from the Reserve Bank. The Reserve Bank has certain rules and the Co-operative Societies have certain rules and bye-laws, and there is a clash between the two. Therefore the Central Banks are not in a position to supply enough of rural credit to these various large-sized Societies as well as to the Rural Banks. According to one of the bye-laws of the large-sized societies as well as the Rural Banks, every shareholder is eligible for receiving Rs. 500- on purely personal security. Central Banks are not able to accept personal security of the members and as a matter of fact, in some cases where Central Banks have relied on personal security, they have suffered heavy loss. Therefore Sir, here the Government have come into the field. Unless Gevernment gives guarantee for all the loans given on personal security, the Central Banks will not be able to grant any loan purely on personal security. To apply for loans on mortgage basis takes months. There should be an enquiry, then one should get an encumbrance certificate and later on the bond should be registered. It takes 2 months before the loan is sanctioned and paid to the shareholder and the loan is paid probably a month or so after the need is over. Meanwhile the poor share-holder has to borrow at an exhorbitant rate of interest from a money lender and the benefits of the Co-operative Society are thus lost to him.

Lastly Sir, about electricity. I have nothing but praise for the Electricity Department. They have been very enthusiastic in supplying current wherever it is possible. Unfortunately they are handicapped for want of power on one side and for want of money on the other side. In the Governor's address it is said that we are short of electric power. Unfortunately the generators

at the Tungabhadra dam have not been fully installed. I think only 4 or 5 generators are installed out of 8 generators that have been sanctioned. It appears that the Government of India have told the Andhra Government that there is no foreign exchange. But the very same Governmet of India have given foreign exchange to some of the neighbouring States in the south. Similarly also the Machkund generators also could be greatly increased. If these two generating power stations hard been developed to their full capacity, I am sure the problem of supply of electriciy would have been greatly solved. Here the Government have to take the initiative and if need be fight with the Government of India and see that the necessary foreign exchange is given in order to develop the Tungabhadra dam generators and Machkund generators to their full capacity. Here too Sir, progress of supply of electricity to rural areas has been very slow. Towns, taluk headquarters and district headquarters have been supplied electricity for which I praise the Government. But that is not enough. There are a number of rural areas where cultivation is carried on by well irrigation. And to carry on cultivation by hauling out water with the help of bulls is extremely costly and it does not even pay them Rs. 2 per a pair of bulls and a man. Some people have no doubt taken to diesel engines but I learn that the price of diesel oil has been doubled. A drum selling at Rs. 48-once is now selling at Rs. 102-. Therefore the use of diesel oil engines has also made it extremely expensive and the poor ryot is not able to gain much. Therefore, Sir, if the Government has some more schemes and schemes to be executed immediately for supply of electricity for rural areas, I am sure the country will solve the problem of food-supply and also rural prosperity will geatly increase. I thank you, Sir.

శ్రీ ఎమ్. రంగయ్య: అధ్యక్షా, మహాశయా; మన గవర్నరుగారుచేసిన ప్రసంగము సందర్భములో శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ప్రతిపాదించిన అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయములు నేను మీ దృష్టికి తేదలచు

కున్నాను. రాష్ట్రములో Planning and Development ను గురించి ప్రజలలో రాను రాను ఎక్కువగ ఉత్సాహము పెరుగుతున్నదన్నమాట వాస్తవము కాని, వీటి క్రింద ఖర్చుచేయ బడేసొమ్ము అంతయు నిజముగ ఖర్చు అగుచున్నదని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నదే కాని, ఆ విధముగ జరగడము లేదనిచెప్పుకుంటున్నారు. ఈ సొమ్ము ప్రజలకు సక్రమముగ వినియోగపడుతున్నదా లేదా అనేది ప్రభుత్వము గమనించడము లేదేమోనన్న సంశయము మాత్రము ప్రజలలో కలుగుచున్నది. డబ్బు ఖర్చు చేయదలచినప్పుడు అది ప్రజలకు సక్రమముగ వినియోగపడాలని ప్రజల యొక్క ఆశయము కాబట్టి, ఖర్చు చేసే సొమ్ము మాత్రము ప్రజలకు ఉపయోగ పడేటట్లుగా చూడమని, ప్రభుత్వము ఇది గుర్తిస్తుందని నేను ఆశిస్తున్నాను.

**Medical Department** కు సంబంధించిన **Technical Education** విషయములో చాలా మట్టుకు మనము ముందుకు వెళ్ళుతున్నాము. క్రొత్తగా కాకినాడలో ఒక Medical కళాశాలను స్థాపించారు. అదేవిధముగ మరొకటి రాబోవు పంచవర్ష ప్రణాళికక్రింద వరంగల్లులో స్థాపించుతున్నారు. ఇప్పటికి మనరాష్ట్రములో మూడు కళాశాలలు ఏర్పాటు అయినట్లే. ఇది చాలా సంతోషించతగ్గ విషయము. ప్రభుత్వమువారు హాస్పిటల్సు ఏర్పాటు చేశారే కాని, అక్కడ డాక్టర్ల కొరత ఉన్నది. వీనివల్ల ప్రజలకు Medical help అందడములేదు. డాక్టర్ల కొరత రాష్ట్రములో ప్రబలముగనున్నది. గనుక ఈ కొరతను తీర్చుటానికే Medical కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసినది. Medical కళాశాలలలో డాక్టర్లను తయారుచేసి Hospitals కు అందజేయబోతున్నారు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యకు నేను ప్రభుత్వాన్ని సగర్వముగ అభినందిస్తున్నాను. తరువాత Engineering కళాశాలలు కూడ రెండింటిని ప్రభుత్వము ఏర్పాటు చేసింది. ఇవి గాక మూడు Polytechnics ను కూడ ఏర్పాటు చేయబోతున్నారు. ఇది కూడ సంతోషించ దగ్గ విషయమే. ఇంతకు ముందు ఎక్కడను లేనటువంటి, ఆఖరుకు Composite Madras State లో కూడ లేనటువంటి, Nursing Degree course ను మనరాష్ట్రములో స్థాపించబోతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దీనికి తోడు కొత్తగా ఒక General Wing ను Osmania Medical College లో ఏర్పాటు చేశారు. దంత రోగ చికిత్స కొరకు కూడా వారు సహాయముచేయ దలచుకున్నారు. వీటి అన్నింటికి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ మధ్య అమెరికా నుంచి ఒక Team of Experts వచ్చారు. వారు మన రాష్ట్రముతో ఆహార సమస్యనుగురించి పరిశీలించి తగిన సలహాలు ఇచ్చారు. ప్రస్తుతము మన రాష్ట్రములో 67 మిలియను టన్నుల ఆహారధాన్యములు పండుతున్నవని, ఇవి చాలవని, ఇంకను 110 మిలియను టన్నుల food stuff ను ఉత్పత్తికి పెంచితేగాని, మన దేశము

self-sufficient అనిపించుకోదని సలహాయిచ్చారు. అంటే నూటికి 50 వంతుల వరకైనా ఆహార ధాన్యముల ఉత్పత్తిని పెంచాలని అన్నారు. ఈ సూచనను ఆచరణలోనికి తేవటానికి ప్రభుత్వము సిద్ధముగానేఉన్నది, కాని Food Production increase చేసే సందర్భములో, నేను ఒకటి రెండు విషయములు చెప్పదలచాను. ఇది ప్రత్యేకంగా రైతులకు సంబంధించిన విషయము గనుక మాట్లాడు తున్నాను ఆహారోత్పత్తి చాలినంత జరగాలంటే ముందు రైతుకు కావలసిన facilities అన్నీ కలుగజేయాలి. మంచి విత్తనములు, ఎరువులు, Loans వగైరాలు రైతుకు సకాలములో అందజేయాలి. దీనికి తోడు వర్షాలు సకాలములో పడడము కూడ మంచిదే ఎరువుల సప్లయిని గురించి ఒక్క విషయము ప్రభుత్వపు దృష్టికి తెస్తున్నాను. ఎమోనియా ఎరువులకు బస్తా ఒకటింటికి ప్రభుత్వం fix చేసిన rate వేరు. బజారులో అమ్మేధర వేరు రైతు హెచ్చుధర పెట్టి ప్రతివస్తువు కూడ కొనుక్కోవలసి వస్తున్నది ఎరువులబస్తా ఒకటికి, ప్రభుత్వం 30-40- రూపాయలు fix చేస్తే, దానిని బజారులో 60-రూపాయల రేటున అమ్ముతున్నారు. ఇంత హెచ్చు ధర పెట్టికొనాలంటే రైతు చాలా కష్టపడుతున్నాడు అదికూడ సకాలములో దొరకటము ఒక్కొక్కప్పుడు అతి దుర్లభముగా ఉంటున్నది ఇది ఇట్లుండగా ప్రకృతికూడ కొంచెము సీతకన్ను వేసినట్లైతే, ఇక అతని పంట ఏ విధముగ ఉంటుందో చెప్ప నక్కరలేదు. మొన్న మొన్ననే మనకు అధికముగ వర్షాలు పడినవి. వరదలుకూడ వచ్చినవి. ఈ వరదలవల్ల ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో వరదముంపు మూలంగా పైర్లు దెబ్బతిన్నవి, విపరీతమైన నష్టము కలిగించింది. పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు ఒక లక్ష ఎకరములు దెబ్బతిన్నవి. ముఖ్యముగా ఒక్క ఏలూరు తాలూకాలోనే 15 వేల ఎకరాలు నీటిలో మునిగి పోయినవి అదే విధముగ భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం తాలూకాలలో చాలా భాగము దెబ్బతిన్నది. ఇళ్లు చాలా పడిపోయినవి. ఈ అధిక వర్షాల వల్ల, వరదలవల్ల తీవ్రమైన నష్టము సంభవించింది గనుక, ఇళ్ళు పడిపోయిన వారికి, పైర్లుమునిగి పాడై పోయిన వారికి, కొంత ధనరూపంలో relief యివ్వడం మంచిది. పైర్లు నష్టపడిన వారిని, ఇండ్లు పడిపోయిన వారిని, విచారించి, వారికి తగిన సహాయము చేయటానికే మన రెవెన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డిగారు స్వయముగ అక్కడికి వెళ్ళడము తటస్థించింది. అందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. పేదవాళ్ళ యొక్క కష్ట నిష్ఠూరములను వారు స్వయముగ విచారించినప్పుడు, వరద బాధితులకు తగిన relief ఇస్తారని ఆశిస్తున్నాను. పైర్లు పోయిన వారికి మరల విత్తనాలు, తక్కవి లోన్సు, ఎరువులు మరల సప్లయిచేయడము, ఇళ్ళు పడిపోయిన వారికి కలప, ఆకు సప్లయిచేయడము, న్యాయము అని నా అభిప్రాయము. ఇంతే కాకుండా ఆహారోత్పత్తి పెరగటానికి ప్రభుత్వమువారు Cooperative Farming Societies ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. ఈ విషయములో

అంధ్రాలో 15 సొసైటీలు, తెలంగాణాలో 30 సొసైటీలు పెట్టించదలచుకున్నారని తెలుస్తున్నది. సిద్ధాంతరీత్యా, ఈసొసైటీల ఏర్పాటుకు ఎవరికినీ భిన్నాభిప్రాయము లేదు కాని, ఈ విధానము ఎంత వరకు ఆచరణ సాధ్యము అనేది ఆలోచిస్తే, ఇది చాలా సంశయాస్పదము, వివాదాస్పదమనే చెప్పవచ్చు. ఈ విధానమువల్ల రైతులకు ఏ విధముగాను లాభము ఉండదు. ఇది దండుగ వ్యవహారమనే కొందరు మిత్రులు అభిప్రాయ పడుతున్నారు. ఈ విధానము అమలులోనికి ప్రభుత్వము తేదలచుకుంటే, దీనిని జాగ్రత్తగాను, మెలకువతోను పరిశీలించడము మంచిది. తొందరపడి చేయడము మంచిది కాదు. ఒక వేళ ఈ విధానమును ప్రభుత్వము ఆచరణలో పెట్టదలచుకుంటే, రైతులలో గలిగిన అనుమానములు తీర్చటానికి ముందు ప్రభుత్వము యొక్క భూములలో ఆరంభించండి. కోల్లేరు ప్రాంతములో సుమారు 48 వేల ఎకరముల భూమి సుక్షేత్రమైనది ఉన్నది. అందులో ముందు experiment చేయండి. అది లాభకరమని ప్రజలకు, రైతులకు రుజువు చేయండి అటు పిమ్మట రైతాంగమును ఈ సొసైటీలలో చేరమనడము సమంజసము. అటు తరువాత ఇతర చోట్లకు extend చేయవచ్చు. అంతే కాని, ఏమీ తెలియని అమాయకపు రైతాంగమును ఈ సొసైటీలలో చేరమని, విలు అయినంత హెచ్చు పంటను పండించే వారి భూములు ఇవ్వమనడము ఎంత వరకు న్యాయము అనేది గుర్తించాలి. ప్రభుత్వము వారు ఈ సూచన అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత Pay Committee Report ను గురించి కొన్ని విషయములు చెప్పవలసి ఉన్నది. ఏదో N. G. Os. కు సహాయము ప్రభుత్వము చేసిందని, గవర్నరుగారి ఉపన్యాసములో పేర్కొనబడింది. అందుకు సంతోషించదగినదే, ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. కాని N. G. Os. అయినను ఒక్క విషయము గుర్తించాలి, మన రాష్ట్ర ఆదాయము 68 కోట్లని, అందులో N G.Os క్రింద 30 కోట్లు ఖర్చుఅవుతున్నదని ముఖ్యమంత్రిగారుచెప్పారు. అంటే సగము ఆదాయము N.G.Os యొక్క జీతాలక్రింద ఖర్చు చేయవలసి వస్తే, ఇక రాష్ట్రములో ఉన్న మిగతా కార్యక్రమములు చేయవలసినవి, చేయదగినవి ఎన్నో ఉన్నప్పుడు వాటిక్రింద మిగతా 38కోట్లు సరిపోతుందా అనేది ఆలోచించాలి. దరిదాపు యాభై వంతులు ప్రభుత్వోద్యోగస్థుల క్రింద ఖర్చు చేస్తున్నారు. ప్రజలవద్ద నుంచి డబ్బుసేకరించి, ప్రజలకు చేయవలసిన కార్యక్రమములకు డబ్బు చాలకపోతే, ఇక ప్రభుత్వము మరల పన్నులు వేయజూస్తారు. లేకపోతే వేరేమార్గములేదు. పన్నులు వేయాలంటే, అది Tax-Payer మీదనే పడుతుంది. Tax-Payer అంటే ముఖ్యమైన వ్యక్తి రైతాంగమే కష్టపడి ఆహార ధాన్యములు పండించి ప్రజలకు అందిస్తున్నది. అలాంటివాళ్ల మీద పన్నుల పైన పన్నులు వేయడము సమంజసముగ లేదు. ఈ నాడు రైతులు అప్పులతో బాధ పడుతున్నారన్న సంగతి అందరికీ తెలుసును. Low Income Group కు చెందిన వారికంటే రైతాంగము యొక్క

ఆర్థిక పరిస్థితే మరింత హీనముగ నున్నది. Low Income Group వారు జీతాలు పెంచమని కోరవచ్చు, వద్దని నాఅభిప్రాయము కాదు. వారి యొక్క జీవనోపాధికి తగినట్లు పెంచడము న్యాయమేకాని, పెద పెద్ద జీతాల వారికి పెంచవలసిన అవసరము ఏమి వచ్చింది? పెద్ద జీతాల వారికి జీతాలు పెంచే బదులు చిన్న జీతాల వారికి జీతాలు పెంచితే పెంచవచ్చు. Pay Committee వారైనా ముందు చిన్న చిన్న జీతాల వారికి జీతాలు పెంచినట్లయితే బాగా ఉండేది. ప్రభుత్వాదాయములో జీతాల క్రింద సగము ఖర్చు అవుతున్నదని ఇతర ఖర్చులకు చాలదని రైతుల మీద పన్నులు వేయడము సమంజసము కాదు. ఇక ముందు అయినా ఇంతకంటే పెద్ద జీతాల వారికి జీతాలు పెంచడము న్యాయము కాదు. కాని రైతుల మీద మాత్రము పన్నులు వేయవద్దని మనవి చేస్తున్నాను. గవర్నరు గారి అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ విరమిస్తున్నాను.

*The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 1st August, 1959.*